30-9Pg1exHMNWJQEBPRCKLT - Copy.qxd:30-9Pg1exHMNWJQEBPRCKLT - Copy.qxd 1/1/02 6:41 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
30-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 243 పేజీలు: 16 వెల: 6.50

మాయెస్ట్ నవ సాహిత్య వీక్షణం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

హెజ్బుల్లా కొత్త చీఫ్ హాషీం సైపుద్దీన్

ప్రశాంత్ కిషోర్ కొత్త పార్టీ 'జన్ సురాజ్'

4లో



ఆదివారం తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ దంపతులు

## తిరుమలేశుని దర్శించిన సిజెఐ చంద్రచూడ్


**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, స్వామివారిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం >>2

# రోడ్ల మరమ్మతుకు రూ. 186 కోట్లు

## గుంతల పూడికకు మరో రూ.290 కోట్లు

### వరదసాయం ఇప్పటిదాకా రూ. 569 కోట్లు జమ

### త్వరితగతిన సాగుతున్న మరమ్మతులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అదేవిధంగా రహదారుల్లో ప్రధాన సమస్యగా ఉన్న పాత్ హోల్స్ పూడ్చేందుకు మరో రూ.290 కోట్లు కూడా మంజూరు చేస్తున్నట్లు సిఎం తెలిపారు. టెండర్లు ప్రక్రియ పూర్తిచేసి వర్షాలు తగ్గిన వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సిఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42 కోట్ల నిధుల విడుదలకు కూడా అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో రూ.65వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయంచేసుకుంటూ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తిచేయగలం అనేది మదింపు చేసుకునిటార్గెట్ పెట్టుకుని పనులు పూర్తి చేయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర రోడ్ల భవనాల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షి చేశారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై రివ్యూ చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో పాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు వరదలతో రోడ్ నెట్ వర్క్‌కు తీవ్ర నష్టం జరిగిందని సిఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారు అయ్యిందని సిఎం అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4565 కి.మీ రోడ్లలో మరమ్మత్తు పనులు చేసేందుకు రూ186 కోట్లు, వివిధ జిల్లాల్లో గుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసి పనులు చేయాలని ఆదేశించారు. సేతు బంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్‌ఓబి ల భూ సేకరణ కోసం పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు వెంటనే పూర్తి చేయ్యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్ గతిశక్తివంటి పథకాలద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్‌ఓబిలను త్వరగా చేపట్టి పూర్తి చేయ్యాలని అన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లు కొందరు సక్రమంగా పని >>2

## కల్తీనెయ్యి ఘటనపై "సిట్" లోతుగా విచారణ!



### మూలాలు కదిలిస్తున్న దర్యాప్తు బృందం

### నోటీసులు జారీ దిశగా కార్యాచరణ

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులకు ఎంతో విశ్వాసమున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లోతుగా విచారణ ప్రారంభించింది. ఈ బృందంలోని 9మంది సభ్యులు మూడు బృందాలుగా ఏర్పాటయ్యారు. ఇందులో ఐజి అధికారి చీఫ్‌గా వ్యవహరిస్తుండగా డిఐజి,ఎస్పీ నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు బృందాలుగా దర్యాప్తు మొదలుపెట్టారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలు కమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. రెండవరోజు ఆదివారం ఉదయంనుండి సాయంత్రం వరకు తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనం, పోలీసు అతిధిగృహంలో రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు పలు కోణాల్లో టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను పిలిపించుకుని కొన్ని వివరాలు సేకరించారు.

తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరా చేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ,ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరాచేశారు అనేవివరాలు రాబట్టారు. ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరాచేసిన సంస్థలు ఉన్నవారి సమాచారంతో సిట్ విచారణకు కార్యాచరణ రూపొందించుకుంటుంది. ఈ మేరకు టిటిడి నుంచి సేకరించిన వివరాలతో సంబంధిత నెయ్యిసరఫరా చేసిన సంస్థల ప్రతినిధులతో బాటు గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీచేసేందుకు సిద్ధమవుతున్నారు.ఇందులో ముఖ్యంగా నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు.

వేంకటేశ్వరస్వామి పవిత్ర దర్శనం తరువాత అంతేపవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు? అసలు >>2

## దేశ వ్యాప్తంగా 80కోట్ల మొక్కలు నాటాం




### లక్ష్యాలు మించి నాటిన తెలంగాణ

### పదేళ్లు పూర్తిచేసుకున్న 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మన్‌కీబాత్ పేరిట ఆకాశవాణి కార్యక్రమాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ ఉద్వేగభరితం అయ్యారు. 'మాకే నామ్‌సే ఏక్‌పేడ్' అన్న నినాదంతో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని చెపుతూ దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటామన్నారు. 114వ మన్‌కీబాత్ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను ప్రశంసించారు. అనుకున్న లక్ష్యంకంటే ఎక్కువగా మొక్కలను నాటి తెలంగాణ ప్రజలు కొత్తరికార్డు సాధించారని అన్నారు. తెలంగాణతో పాటు యుపి, గుజరాత్; మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కూడా రికార్డు అధిగమించాయని అన్నారు. గుజరాత్‌లో 15 కోట్లు, యుపిలో 26 కోట్లకుపైగా మొక్కలు నాటారన్నారు. తల్లిపేరుతో మొక్కలు నాటడం అనేది ఒక సెంటిమెంట్ అని అందుకే దేశ ప్రజలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారన్నారు. మొక్కల్లో అమ్మను చూసుకుంటున్నారని, ఈ కారణంగానే దేశంలో కొత్త మొక్కలు పుట్టాయన్నారు. తగ్గిపోతున్న వన సంపద మళ్లీపెరుగుతుండటం ఎంతో సంతోషకరమని అన్నారు. అదేవిధంగా మేకిన్ ఇండియా కార్యాచరణను ప్రారంభించి కూడా పదేళ్లు పూర్తిచేసు కున్నామని దీనివల్ల మనకు ఉపాధిపెరిగిందని, ఉత్పత్తిరంగం వృద్ధిలోకి వచ్చిందని, తద్వారా పెట్టుబడులు పెరిగాయని మోడీ అన్నారు. క్రియేట్ ఇన్ ఇండియాలో భాగస్వాములు కావాలన్న పిలుపుమేరకు ఉత్పత్తిదారులు ఎక్కువ ముందుకు వస్తున్నారన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం ప్రగతిని సాధించిందన్నారు. రానున్న పండుగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులను ఎక్కువ కొనుగోలు చేయాలని మోడీ పిలుపునిచ్చారు. పదేళ్లక్రితం అక్టోబరు 3న మనసులో మాట పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈ సుదీర్ఘప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు అధిగమించామని ఆయన ఉద్వేగ భరితం అయ్యారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి

### పారదర్శకంగా జరిగిన పంచాయతీరాజ్ బదలీలు: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు దాటింది. ప్రజాప్రయోజనం అభివృద్దే లక్ష్యాలుగా నేను చేపట్టిన శాఖల్లో పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రితపక్షపాతం లేకుండా ప్రజలకు మేలు చేసేలా పని చేస్తుందని చెప్పారు. అందుకు అనుగుణంగానే పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు పారదర్శకంగా లంచాలకు తావులేని విధంగా పూర్తిచేశామ అని అటవీ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు.బదిలీల్లో అధికారుల ప్రతిభ, సమర్ధత నిబంధనలు కొలమానాలుగా తీసుకోవాలనిచెప్పాను. ప్రజా ప్రతినిధులు, సహచర మంత్రులనుంచి వచ్చిన సిఫార్సులు కూడా నిర్దేశించుకున్న కొలమానాలకు అనుగుణంగా ఉంటేనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ బదిలీల సిఫార్సుల్లో ఆర్థిక లావాదేవీలు లేకుండా చూసుకున్నాం. పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి అధికారులకు మాత్రమే డ్వామా పిడి, ఎపిడి, జడ్పీ సిఇఒ పోస్టులు ఇవ్వా లని నిర్ణయం తీసుకున్నాం. రాయలసీమ లోని ఓ జిల్లాలో ఒక అధికారి చేరి, రెండు దశాబ్దాలు దాటినా జిల్లాస్థాయి పోస్టు చేయలేదని మా దృష్టికి వచ్చింది. ఆయనకు తగిన పోస్టింగు ఇచ్చాం అని వివరించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన నిధులు ఇచ్చేందుకు సిద్ధంగాఉంది. సిఎం చంద్రబాబు గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి మొదలుకావాలని స్పష్టమైన లక్ష్యాలు ఇచ్చారు. ఈ వంద రోజుల్లోనే కేంద్రం నుంచి రూ.4500 కోట్ల ఉపాధి హామీ నిధులను ఎపి పొందింది. 2027 నాటికి జల్‌జీవన్ మిషన్ ద్వారా 95.44 లక్షల ఇళ్లను కుళాయిల ద్వారా రక్షితనీరు సరఫరా చేయాలనేది లక్ష్యం రూ.215.9 కోట్లతో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక ప్రణాళికను కేంద్రం ఆమోదించింది. ఈ పనులన్నీ పకడ్బందీగా చేసేందుకు సమర్థ అధికారులను నియమించాం. సీఎం చంద్రబాబు మా శాఖల సమీక్షలో, జిల్లా కలెక్టర్ల సదస్సులో చేసిన సూచనలు విలువైనవి, వాటి ఆధారంగా పంచాయతీలకు పునరుజ్జీవం కల్పిస్తున్నాం అని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.



ఆదివారం 'మన ఇల్లు మన గౌరవం' కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారధి

## పేదలు పక్కా ఇళ్లలో గౌరవంగా బతకాలి

### అదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పార్థసారధి

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదవాడు పక్కా ఇల్లు నిర్మించుకుని గౌరవంగా జీవించాలని ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. కృష్ణాజిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మొవ్వలో నిర్వహించిన "మన ఇల్లు మన గౌరవం "హౌసింగ్ లబ్ధిదారుల అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణము ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గృహాలన్నీ పూర్తిచేసేలా కృషి చేస్తుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గృహానికి రెండున్నర లక్షల వరకు ఇచ్చారని బిసి, ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఇచ్చేవారిని, గత ప్రభుత్వంలో దీనిని తగ్గించి కేవలం 1.80 మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఇల్లు లేకుండా ఉండరాదని ముఖ్యమంత్రి స్పష్టంలో చేశారన్నారు. ఒకసారి మంజూరైన గృహం పూర్తి చేసుకోకపోతే మరల మంజూరు కాదని, లబ్దిదారులకు అవగాహన కల్పించి అందరు ఇళ్లు నిర్మించుకునేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మేస్త్రీలు ఎక్కువగా పిల్లర్లు వేసి పేదలపై ఖర్చు భారం మోపుతున్నట్లు తెలిసి అధికారులను పంపి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పామర్రు శాసన సభ్యులు కుమార్ రాజా మాట్లాడుతూ వ్యక్తికి గౌరవం విద్య, >>2





ఆదివారం జమ్ము కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే

# మరమ్మతుకు రూ. 186 కోట్లు

>> చేయడం లేదని , పనితీరు మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని తెలిపారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, వైజాగ్ నుండి మూలపేట, విజయవాడ తూర్పు బై పాస్, విజయవాడ హైదరాబాద్, హైదరాబాద్-బెంగుళూరు ప్రైవేటు విస్తరణ, హైదరాబాద్‌నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ పీల్డ్ కారిడార్‌కు సంబంధించి ప్రణాళికలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం అన్నారు.

**ఆస్తి, పంట నష్టం కింద రూ.602 కోట్లు విడుదల**

విజయవాడ సహా ఎపిలో భారీ వర్షాలు వరదలతో నష్టపోయిన ప్రజలకు ఇటీవల పరిహారం విడుదలైంది. ఆస్తి, పంట నష్టం కింద సుమారు 4 లక్షల మందికి రూ.602 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు ప్రజల ఖాతాల్లో రూ.569 కోట్ల సాయం జమ అయింది.

క్రియాశీలంగాలేని ఖాతాదారులకు పరిహారం సోమవారం చెల్లించనున్నారు. మరోవైపు వరద సాయంలో భాగస్వాములైన వారితో సిఎం చంద్రబాబు సోమవారం విజయవాడ కలెక్టరేట్‌లో భేటీ కానున్నారు. వారికి ధన్యవాదాలు తెలప నున్నారు.



ఆదివారం బారాముల్లాలో ఒమర్ అబ్దుల్లా ఎన్నికల ర్యాలీకి హాజరైన జనసందోహం

# కల్తీనెయ్యి ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు

## వివరాలను రోజువారీగా వెల్లడిస్తామన్న సిట్ చీఫ్ త్రిపాఠి

**తిరుపతి,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే కేసుపై దర్యాప్తును అన్ని కోణాల్లో మొదలుపెట్టామని ప్రత్యేక బృందంలోని సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి తెలిపారు. ఈ కేసును వేగవంతం చేస్తామని, నిర్ధిష్ట పరిమితి లేదని, వీలైనంత వరకు త్వరగానే విచారణ చేసి రోజువారీగా దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని ఐజి తెలిపారు. టిటిడి తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు నూనె, చేపనూనె, ఇతర పదార్థాల నూనెలతో కలసిన కల్తీనెయ్యి వాడారనే దుమారంపై సిట్ దర్యాప్తు ఆదివారం రెండవరోజు కొనసాగింది. తిరుపతిలోని పోలీసు విశ్రాంతి గృహంలో ఉన్న సిట్ బృందాన్ని మీడియాప్రతినిధులు కలిశారు. అయితే ఈ కేసు విచారణ ప్రస్తుతం ప్రాథమిక దశలోనే ఉందని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామన్నారు. ముఖ్యంగా కల్తీనెయ్యి సరఫరాలో తమిళనాడు ఏఆర్ డైరీ కీలకమని, అక్కడకు బృందం వెళ్లి పరిశీలించనుందన్నారు. దీనిపై తిరుపతి ఈస్టు పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను, కేసు డైరీని స్వాధీనం చేసుకున్నామన్నారు.

అందులో ఎంతకాలం నెయ్యి సరఫరా చేశారు, డైరీనుండి ఏఏ ట్యాంకర్లలో నెయ్యి పంపారు. తిరుమలకు ఏ నంబర్లతో ట్యాంకర్లు చేరాయి అనే కోణంలో విచారణ చేస్తామన్నారు. ఈ మధ్యలో ఏదేని తేడాలున్నా వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల విశ్వాసాలపై దెబ్బతీసిన కల్తీనెయ్యి ఘటనపై కేసును వేగవంతం చేస్తున్నామన్నారు. త్వరలోనే ఏఆర్ డైరీ కేసులో విచారణకు దర్యాప్తు అధికారిని నియమిస్తామన్నారు. ఇంకా టిటిడి పోటులో వైష్ణవ బ్రాహ్మణుల అభిప్రాయాలు, మార్కెటింగ్, కొనుగోళ్లు విభాగం అధికారులను విచారణ చేయాల్సి ఉందన్నారు. లడ్డూతయారీలో వినియోగించే అన్ని ముడిపదార్థాలపై, నెయ్యి సరఫరాపై పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు చేసి, సోమవారం నుండి రోజువారీ వివరాలను మీడియాకు వెల్లడిస్తామని త్రిపాఠి తెలిపారు.

# 'సిట్' లోతుగా విచారణ!

>> నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది సిట్ కీలకంగా సేకరించిన సమాచారం. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఎఆర్ డైరీ నుండి సరఫరా కావాల్సిన నెయ్యి ట్యాంకర్ నెల్లూరులోని వైష్ణవి డైరీనుండి ఎందుకు సరఫరా చేశారనే కోణంలో ఆదివారం సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, సభ్యులు డిఐజి గోపీనాథజెట్టీ బృందంతో వివరాలు రాబట్టారు. దీనిపై టిటిడి ఇఒ శ్యామలరావును కలసిన సిట్ అధికారులు కల్తీనెయ్యి ఎప్పుడు వెలుగులోకి వచ్చింది, ఎంతకాలంగా వాడారనే ప్రాథమిక సమాచారం సేకరించారు.

టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును సిట్ పరిశీలించింది. ఈ కేసును సిట్ తన పరిధిలోకి తీసుకుని విచారణ చేపట్టనుంది.

గత జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం విదితమే. ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు ఎఆర్ డైరీ నెయ్యిట్యాంకర్లను తిప్పిపంపారు. జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబరు 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనేది ఇప్పుడు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది. ఎందుకు అంతకాలం మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించారనేది ఇప్పుడు సిట్ కీలక దర్యాప్తులో వెలుగుచూడనుంది. ఆదివారం రాత్రికి తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీ టి.సూర్యనారాయణ , సిఐలు సత్యనారాయణ, ఎం.సూర్యనారాయణలు తమిళనాడులోని దిండిగల్ ఎఆర్ డైరీలో ఉత్పత్తులు, నెయ్యితయారీ ప్లాంట్‌ను,నాణ్యతను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు.

**నోటీసులు జారీకి రంగంసిద్ధం:**

తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణలపై గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్ పరీక్షల నివేదికల ఆధారంగా జంతువుల కొవ్వునూనె కల్తీజరిగిందనే నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే అంశంలో ,లడ్డూతయారీలో నెయ్యి,ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష ఎక్కడ నుండి దిగుమతిచేసుకున్నారేది సిట్ అధికారులు పరిశీలించారు.

నెయ్యినాణ్యతలేదని దీనివల్లే లడ్డూలు నాణ్యతలేదని కీలకంగా సమాచారం ఇచ్చిన పోటు వైష్ణవబ్రాహ్మణులు కొందరిని సిట్ బృందం నేడు టిటిడి పరిపాలన భవనంలో విచారణచేపట్టేందుకు సిద్ధమైంది.

అయితే నెయ్యిసరఫరాపైనే గతంలో ఉన్న పరిస్థితి, వెసలుబాటు గత ఐదేళ్లలో తీసుకున్న నిర్ణయాలు, నాణ్యతలేని నెయ్యి సరఫరా జరగడంపై కీలకంగా ముగ్గురు పెద్దలకు నోటీసులు ఇవ్వనున్నారనేది సమాచారం.

అంతకుముందే మార్కెటింగ్, కొనుగోళ్ళు కమిటీ అధికారులును విచారణ చేసి సమగ్ర ఆధారాలు సేకరించిన తరువాత ఆ ముగ్గురిని విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది. మరీ కీలకమైన ఆ మగ్గురినీ విచారణ చేసి వదిలేస్తారా?లేక కేసు నమోదు చేస్తారా అనేది ఈ వారంరోజుల్లో తేలిపోనుంది.

# పేదలు పక్కా ఇళ్లలో గౌరవంగా బతకాలి

>> కుటుంబానికి గౌరవం ఇల్లు, అది మనకు గౌరవం అన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు వినియోగించుకుని యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇళ్లు నిర్మించుకునే బాధ్యత లబ్దిదారులు తీసుకుంటే మౌలిక వసతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రస్తుత గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్దిదారులకు ఇచ్చే రూ. 1.80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని మార్చి నాటికి ఈ పథకం ముగింపు కానున్నదని, తదుపరి బిల్లులు రావని, అందుకే ముందుగానే ఇల్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇల్లు కట్టుకుంటే రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల ప్రభుత్వం కల్పింస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వివిధ నిర్మాణ దశలలో ఉన్న గృహాలు సత్వరమే పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి మాసంలోగా ఇల్లు పూర్తి చేసుకుంటే మార్చిలోగా బిల్లులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాములు నాయక్, గృహ నిర్మాణశాఖ ఇఇ వెంకట్రావు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో మోగిన ఎన్నికల నగారా

## తొమ్మిదేళ్ల తరువాత సాగునీటి సంఘాల ఎన్నికలు

**ఒంగోలు, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వరుస కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుంది. ఇక ఈ మేరకు సాగునీటి సంఘాల ఎన్నికల కోసం ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. భారీ,మధ్య, చిన్ననీటిపారుదల శాఖలకు సంబంధించిన ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు ఓటర్ల జాబితా రూపకల్పనపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. మరో వైపు నవంబర్‌లోగా ఈ ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. సాగునీటి సంఘాల ఎన్నికల కోసం ఇటీవల జరిగిన ఎపి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత 2017లో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత 2019లో వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోలేదు. 2020లో సాగునీటి సంఘాల వ్యవస్థను వైఎస్సార్సీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో సిఎం చంద్రబాబు సాగునీటి ఎన్నికల సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దాదాపు తొమ్మిది సంవత్సరాల తరువాత ఎన్నికల నిర్వహణకోసం ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ సాగునీటి సంఘాల ఎన్నికలు మూడు దశల్లో జరపనున్నారు. మొదటి దశలో నీటి సంఘాల ఎన్నికలు ఈ ఎన్నికల ద్వారా ఆరుగురు డైరక్టర్లను ఎన్నుకుంటారు. ఆరుగురు డైరక్టర్ల నుంచి ఓ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రెండో విడతలో నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి డిస్ట్రిబ్యూటర్ కమిటీలను ఎన్నుకుంటారు. మూడో విడతలో డిస్ట్రిబ్యూటరి కమిటీ అధ్యక్షులు కలిసి జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉపాధ్యక్షుడు డైరక్టర్లను ఎన్నుకుంటారు.

# చేనేత కార్మికులకు ఎపి ప్రభుత్వం అండ

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పండుగలకు చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదరిద్దామని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి పిలుపు మేరకు తెలుగు ప్రజలు చేనేతలకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒంట్లో నరాలను దారాలుగా పోగు చేసి కష్టపడి రక్తంతో రంగులు అద్దుతూ చెమటోడ్చి చేనేతల బతుకు చిత్రం మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాబోయే రోజుల్లో వరుస పండుగల నేపథ్యంలో

## హోంమంత్రి అనిత

మన సంస్కృతి సంప్రదాయాలను చాటే వస్త్రాను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట వేయాలన్నారు.

మన కుటుంబంతో పాటు మన ఇంట్లో ఆనందంగా పండుగ చేసుకోవడంతో పాటు చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలని హోంమంత్రి అనిత ఆకాంక్షించారు. చేనేత కార్మికులకు ఎపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# సిజెఐ చంద్రచూడ్

>> వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన జస్టిస్ చంద్రచూడ్ దంపతులు అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావంతోనే జస్టిస్ దంపతులు కనిపించారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

# అచ్యుతాపురంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన

# ఎమ్మెల్యే విజయ్‌కుమార్



ఆదివారం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వరస్వామి వారి నైవేద్యం లడ్డు ప్రసాదం తయారీ నందు అపచారం జరిగిన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ 11రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సనాతన ధర్మం ఈ ప్రపంచానికే ఓ దిక్సూచి ఈ దేశాన్ని దోచుకోవాలని సనాతన ధర్మాన్ని పాదు చేయాలని అనేక దేశస్తులు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ వారంతా ఓడిపోయారు. అదే మాదిరిగా గత పాలకులు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి నైవేద్యం తయారీలో అపచారాన్ని తలపట్టి అతిపెద్ద తప్పు చేశారు.

ఈ తప్పుకు ప్రాయశ్చిత్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 11రోజులపాటు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మూడు రోజులు పాటు దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేమాదిరిగా ఎలమంచిలి నియోజకవర్గం ప్రజలంతా ఈ మూడు రోజులు పాటు వైష్ణవ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. ఆయనతో పాటుగా నియోజకవర్గంలోని వివిధ నాయకులు దీక్ష చేపట్టడం జరిగింది.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పెట్టుబడిదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం,సిఐఐ ఉమ్మడి భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తూ పరి శ్రమల శాఖ జీవో నె.58ని విడుదల చేసింది.

ఇటీవల విజయవాడలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సదస్సులో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.సిఐఐ మధ్య కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తూ జీవో విడుదల చేసి ఇచ్చిన మాటను మంత్రి నిలబెట్టుకున్నారు. ప్రాథమికంగా రెండేళ్ల కాలపరిమితితో ఈ ఫోరం పనిచేయనుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం, పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించనుంది. ఆర్టీజీఎస్ సమన్వయం చేయనుంది.రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూలవాతావరణం, పారిశ్రామికవేత్తలకు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కోసం ఇప్పటికే ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును ప్రభుత్వం పునరుద్దరించింది.వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 30-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.7.07
మఖ ఉ.6.18
వర్జ్యం : మ.3.17-5.05
దు.మ.12.30-1.18,
(2) మ.2.54-3.42
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం:** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. భూ వివాదాలు కొంతవరకు చికాకు కలిగిస్తాయి.

**మిథునం:**కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరిశోధనాత్మక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. రుణబాధలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి ఊరటచెందుతారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:**దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 743852
2nd Prize Rs.7000/- 50094
3rd Prize Rs.3500/-
39781 39803 42336 72150 78839
81745 82104 86420 91724 98881
4th Prize Rs.200/-
0530 1531 1914 2402 5670
7591 7919 8156 8832 9951
5th Prize Rs.100/-
0397 1198 3995 4408 4714
4843 5322 8360 9059 9907
6th Prize Rs.50/-
0007 1795 3574 5010 6434 7891
0025 1839 3642 5098 6465 7912
0103 2106 3725 5161 6482 8072
0110 2240 3772 5271 6575 8160
0485 2266 3780 5317 6680 8161
0490 2293 3844 5352 6696 8372
0495 2364 3887 5394 6744 8413
0715 2785 3989 5610 7161 8637
0728 2838 4122 5622 7257 9389
0839 2867 4363 5776 7320 9456
0918 2940 4386 5839 7521 9690
0978 3104 4423 5876 7546 9753
1026 3231 4468 5896 7576 9843
1287 3401 4725 6014 7670 9858
1408 3483 4861 6083 7699 9987
1453 3511 4882 6295 7737
1512 3570 5009 6383 7819

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 891327
2nd Prize Rs.7000/- 14278
3rd Prize Rs.3500/-
23198 27048 38688 40142 40218
53820 59447 65804 76965 91094
4th Prize Rs.200/-
0331 0581 0798 0984 3362
4495 5487 5731 5994 8042
5th Prize Rs.100/-
1637 2647 3346 3914 4979
5643 7122 7239 7416 7891
6th Prize Rs.50/-
0059 1597 2566 4807 7114 9132
0117 1657 2624 4893 7536 9150
0159 1758 2700 5132 7653 9173
0194 1771 2792 5310 7799 9175
0474 1776 3095 5328 7897 9178
0524 1862 3633 5580 8142 9306
0685 1884 3679 5638 8179 9325
0710 1962 3723 5640 8250 9646
0775 2117 3860 6110 8360 9665
1036 2225 3879 6128 8391 9672
1038 2297 4003 6175 8447 9744
1080 2326 4122 6280 8502 9752
1092 2378 4230 6356 8789 9799
1188 2389 4410 6551 8950 9909
1333 2443 4586 6618 8981 9966
1471 2508 4680 6739 8992
1497 2565 4710 6748 9013

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 319422
2nd Prize Rs.7000/- 98772
3rd Prize Rs.3500/-
08249 15346 21641 34337 34421
39763 54800 92184 92450 94997
4th Prize Rs.200/-
0957 2078 3326 4263 5284
5875 6185 6550 8120 9318
5th Prize Rs.100/-
0857 1091 2093 3264 5145
5177 5602 5977 7030 8077
6th Prize Rs.50/-
0001 1825 3530 4737 6177 8442
0020 2187 3535 4811 6334 8612
0150 2342 3552 4868 6388 8658
0162 2400 3729 4897 6463 8674
0320 2616 3827 4907 6537 8796
0558 2631 3895 4937 6734 8836
0869 2708 3938 5021 6807 8920
0887 2738 3944 5053 6858 8935
0972 2790 4034 5272 6941 8944
1083 2873 4131 5376 7038 9105
1088 2968 4174 5408 7075 9107
1153 3041 4297 5694 7155 9391
1225 3208 4332 5784 7361 9438
1263 3356 4379 5913 7371 9735
1525 3424 4533 6009 7480 9744
1566 3452 4572 6034 7759
1688 3509 4654 6055 8100

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 365285
2nd Prize Rs.7000/- 61542
3rd Prize Rs.3500/-
24387 25213 29109 34066 39390
51245 51579 73326 77971 98750
4th Prize Rs.200/-
0992 1314 2903 4292 4901
5707 6066 6301 6769 7822
5th Prize Rs.100/-
0358 0585 2140 3539 4201
5180 5415 8945 9678 9904
6th Prize Rs.50/-
0008 1964 3768 5118 6250 8268
0304 1980 3781 5142 6613 8426
0589 2070 3806 5328 6723 8432
0599 2280 3812 5364 6726 8453
0924 2317 4058 5374 6750 8471
1020 2458 4067 5403 6992 8699
1106 2542 4105 5423 7038 8956
1156 2549 4118 5663 7413 8965
1221 2683 4246 5846 7461 9027
1259 2687 4508 5886 7463 9264
1369 2717 4547 5909 7557 9273
1432 2821 4629 5910 7694 9369
1538 2921 4649 5912 8040 9683
1639 3059 4694 6012 8107 9692
1653 3313 4860 6055 8164 9916
1794 3565 4888 6147 8186
1799 3585 4943 6234 8250

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 988134
2nd Prize Rs.7000/- 76762
3rd Prize Rs.3500/-
07144 21089 22469 41035 41739
48486 48566 52801 53512 72115
4th Prize Rs.200/-
2613 2700 2806 5175 6019
7287 7727 7761 9128 9455
5th Prize Rs.100/-
0113 1708 2633 3974 6261
7021 7130 8054 8607 9615
6th Prize Rs.50/-
0003 2443 4102 5651 6851 9320
0558 2467 4151 5861 7126 9326
0844 2754 4207 5924 7208 9333
0881 2767 4274 5966 7338 9434
0937 2775 4317 6021 7366 9486
1000 2824 4387 6042 7383 9545
1305 2843 4497 6046 7429 9607
1313 2932 4505 6051 7474 9618
1659 2950 4506 6077 7554 9640
1759 2986 4661 6096 7666 9826
1809 2987 4881 6125 7755 9828
1812 3003 5129 6154 7877 9902
1935 3156 5148 6238 7921 9923
1972 3218 5228 6331 8495 9946
2104 3299 5317 6420 8497 9967
2162 3305 5362 6427 8737
2266 3668 5578 6456 8890

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 436333
2nd Prize Rs.7000/- 06016
3rd Prize Rs.3500/-
05709 09485 26414 52243 57900
65441 73945 74944 82781 83869
4th Prize Rs.200/-
2321 2424 2511 2597 2940
3549 5235 7010 8121 9693
5th Prize Rs.100/-
1159 1609 1619 2721 5052
6321 6349 8343 8548 9559
6th Prize Rs.50/-
0127 1673 3101 5110 6532 8420
0209 1741 3196 5411 6586 8609
0449 1938 3310 5574 6636 8694
0484 2037 3338 5648 6945 8784
0653 2230 3362 5753 6946 9121
0752 2265 3576 5826 7021 9196
0787 2324 3730 5849 7114 9212
0862 2441 3811 5916 7207 9263
0927 2454 4176 6022 7230 9271
1122 2463 4332 6044 7511 9378
1357 2468 4582 6064 7520 9414
1430 2546 4636 6115 7543 9455
1435 2564 4666 6162 7941 9586
1520 2598 4891 6226 7991 9750
1581 2735 5073 6324 8080 9828
1584 3020 5075 6381 8124
1663 3093 5096 6418 8372

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 955920
2nd Prize Rs.7000/- 44971
3rd Prize Rs.3500/-
14992 16601 25847 29376 38381
46708 62058 71967 85824 96699
4th Prize Rs.200/-
0222 0788 1412 2778 2964
4864 5054 6246 7518 9375
5th Prize Rs.100/-
0255 0697 2243 2541 3100
3870 4455 5392 6767 8875
6th Prize Rs.50/-
0010 2779 4596 5723 7127 8275
0325 2900 4598 5777 7166 8277
0749 3026 4621 5802 7366 8766
0763 3101 4767 5898 7592 8785
0931 3140 4808 5932 7598 8872
1112 3177 4831 6048 7633 8941
1312 3236 4866 6074 7713 9120
1522 3449 4895 6110 7799 9174
1630 3483 4901 6151 7817 9176
1634 3733 5073 6171 7896 9291
1868 3989 5187 6338 7949 9348
1876 4049 5220 6493 8022 9483
1945 4270 5234 6592 8076 9744
2227 4353 5260 6717 8177 9815
2302 4391 5538 6753 8200 9943
2681 4431 5557 6998 8217
2698 4574 5637 7113 8221

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 468574
2nd Prize Rs.7000/- 28047
3rd Prize Rs.3500/-
00448 05330 07326 18008 36196
71719 71998 76948 77796 96282
4th Prize Rs.200/-
0698 0842 2888 3045 3135
3632 5684 8062 8163 9320
5th Prize Rs.100/-
3047 3954 4683 5638 5911
7877 7979 8399 8517 9541
6th Prize Rs.50/-
0189 1873 3506 4829 6408 8348
0242 1971 3584 4959 6504 8597
0337 2258 3653 5045 6705 8815
0384 2484 3709 5058 6727 8846
0431 2566 4070 5116 7010 9035
0482 2569 4149 5446 7230 9207
0580 2574 4340 5495 7231 9299
0781 2644 4379 5730 7411 9347
0868 2870 4396 5739 7414 9420
0869 2905 4429 5799 7438 9591
0956 2966 4463 5847 7489 9594
1274 2983 4513 5906 7522 9637
1383 3009 4602 6013 7533 9857
1409 3181 4621 6047 7560 9858
1489 3246 4682 6290 7898 9897
1521 3335 4706 6360 8281
1622 3338 4739 6396 8334

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 344719
2nd Prize Rs.7000/- 68944
3rd Prize Rs.3500/-
06385 13064 13531 13755 41027
44082 54503 67994 79248 89937
4th Prize Rs.200/-
1906 2160 2585 4639 4685
5077 5732 6654 8622 9607
5th Prize Rs.100/-
0122 0842 2199 2450 4652
7009 7964 8840 9727 9969
6th Prize Rs.50/-
0010 1232 3815 5840 7306 8554
0070 1266 3825 5910 7411 8577
0112 1489 3851 6006 7505 8602
0270 1586 3913 6011 7545 8612
0403 1697 3948 6098 7587 9051
0504 1731 4026 6169 7690 9057
0693 2116 4032 6197 7787 9149
0725 2321 4093 6290 7813 9282
0736 2452 4158 6450 7940 9476
0872 2601 4198 6483 8189 9568
0952 2624 4448 6499 8290 9690
1076 3089 4961 6742 8308 9708
1087 3107 5147 6945 8430 9743
1102 3489 5212 7062 8459 9800
1139 3490 5605 7174 8476 9835
1164 3541 5692 7192 8486
1219 3724 5729 7220 8507

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 673220
2nd Prize Rs.7000/- 76126
3rd Prize Rs.3500/-
02440 05286 08951 27202 53265
54181 78246 79223 81787 87313
4th Prize Rs.200/-
0279 2988 3146 4904 5429
5724 6115 6291 7317 9014
5th Prize Rs.100/-
0025 0359 2747 3023 3383
6672 7365 7420 7556 7598
6th Prize Rs.50/-
0062 1333 3596 5466 7075 8535
0120 1391 3667 5503 7173 8796
0214 1407 3684 5596 7241 9102
0393 1447 3766 5728 7353 9121
0476 1666 3767 5971 7392 9124
0557 1853 4013 6000 7462 9228
0625 1871 4357 6036 7594 9256
0764 2078 4572 6043 7624 9387
0780 2085 4617 6307 7677 9396
0890 2290 4748 6457 7754 9512
0930 2602 4791 6490 7813 9523
1151 2777 4968 6722 7914 9782
1163 2826 5000 6777 7950 9831
1204 3081 5177 6789 8084 9919
1226 3221 5186 6814 8103 9943
1246 3224 5333 6846 8464
1289 3236 5419 6957 8498

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 281952
2nd Prize Rs.7000/- 81555
3rd Prize Rs.3500/-
13249 13657 24820 46160 46370
57984 79228 79803 79923 92438
4th Prize Rs.200/-
0163 1424 1758 2096 2110
4664 5747 7241 8049 9964
5th Prize Rs.100/-
0513 2829 4319 4976 5410
6626 6754 6866 8115 9525
6th Prize Rs.50/-
0054 2314 3942 5925 7269 8782
0200 2477 3949 6016 7407 8792
0208 2609 3973 6234 7441 8961
0385 2628 4077 6294 7510 9087
0424 2657 4481 6307 7518 9126
0468 2688 4509 6436 7676 9156
0511 2732 4617 6438 7689 9157
0546 2865 4767 6471 7701 9370
0965 3040 4811 6505 7747 9420
1283 3275 4997 6577 7943 9431
1385 3364 5100 6701 8071 9666
1479 3392 5117 6719 8174 9712
1853 3433 5170 6858 8305 9965
1963 3581 5259 6863 8375 9984
1979 3717 5686 7036 8381 9997
1993 3798 5812 7039 8468
2020 3842 5828 7093 8476

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 434285
2nd Prize Rs.7000/- 56858
3rd Prize Rs.3500/-
12768 23535 34567 45485 56229
67591 67743 78459 89527 91289
4th Prize Rs.200/-
0599 1460 2436 2991 3008
5298 5517 5888 6687 9276
5th Prize Rs.100/-
0202 0426 2533 2562 3763
4812 6043 7892 8950 9396
6th Prize Rs.50/-
0153 2176 3437 5153 6737 8386
0288 2215 3527 5423 6770 8389
0457 2245 3859 5436 6796 8660
0494 2255 4114 5698 6886 8716
0537 2319 4230 5901 6952 8740
0738 2480 4250 6211 6978 8966
0842 2527 4300 6261 6981 8974
1189 2656 4328 6339 7000 9246
1261 2668 4425 6459 7150 9546
1311 2765 4436 6484 7187 9592
1396 2842 4458 6507 7266 9606
1401 2894 4510 6526 7518 9629
1765 3016 4841 6534 7574 9721
1949 3066 4954 6606 7605 9763
1957 3239 5052 6631 7920 9950
2027 3360 5053 6650 8149
2060 3415 5109 6724 8181

30-9Pg3exHMNWJQE.qxd:30-9Pg3exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1



# శివారు గ్రామాలకూ నీరు కచ్చితంగా అందాలి

## గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం: డి.సిఎం పవన్



**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల ఆరోపించారు. మంచినీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి శివారు గ్రామానికి మంచినీరు అందాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటికి మంచినీటి కుళాయి తప్పనిసరిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఆ దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. మంచి నీరు కలుషితం కాకుండా,ఎప్పటికిప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి,రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ఈ పథకం నిధులను వినియోగించుకోలేక పోయిందన్నారు.మంచి నీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి వనరులన్నింటిని గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకుని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఇందుకై అన్ని లైన్ డిపార్టుమెంట్స్ సేవలను పూర్తి స్దాయిలో వినియోగించుకోవాలన్నారు. మంచినీటిని శుద్ధిగా ఉంచాలని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.మంచినీటి సౌకర్యం లేని శివారు గ్రామాలపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు.ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన మంత్రిత్వశాఖల పరిధిలోని వివిధ విభాగాలపై అధికారులతో కీలక సమీక్షలు కొనసాగిస్తున్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి,గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. ఇంకా శివారు గ్రామాలకు తగిన రహదారి లేదు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్ద బాగుండాలన్నారు. చట్టాల స్పూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు.ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనులు పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు. అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్ద పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్రమైన సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలన్ని కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు.అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచుకుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్ద పూర్తి స్దాయిలో అభివృద్ధిచేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు,అదే సందర్భంలో అటవీ చట్టాలపైన ఒక అవగాహన మనకుండాలన్నారు.తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు. గ్రామాల్లో మంచినీటి వ్యవస్ద ఇప్పటికి తగిన స్దితిలో లేదన్నారు.ఈ వ్యవస్దను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు,ఆయా సమీక్షల సందర్భంలో అధికారులంతా తమ శాఖలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.

# అక్టోబర్ నుంచి రైల్వే కొత్త టైంటేబుల్




### తెలుగు రాష్ట్రాలకు కొత్తరైళ్లు వచ్చేనా?
### తెలుగు రాష్ట్రాల రాజధానులకు రైళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
### కనీసం రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరిస్తారా?
### ప్రశాంతి, అమరావతి ఎక్స్‌ప్రెస్‌లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** రానున్న అక్టోబర్ నుంచి కొత్తగా అమలులోకి రానున్న రైల్వే కొత్త టైం టేబుల్‌లో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే రైళ్ల కోసం తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తమ తమ అవసరాల నిమిత్తం తెలుగు రాష్ట్రాల రాజధానులకు రాకపోకలు సాగించేందుకు ప్రయాణికుల డిమాండ్ మేరకు కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. భారతీయ రైల్వేలో అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్న రైల్వే కొత్త టైంటేబుల్‌లో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే.. బెంగుళూరు కంటోన్‌మెంట్-విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్ మధ్య తిరిగే రైలుతోపాటు, రాయచూరు-కాకినాడ-రాయచూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల నుంచి అధజకంగా డిమాండ్ ఉంది. అమరావతి రాజధాని కావడంతో సీమాంధ్ర ప్రజలు, కేంద్ర రాష్ట్రాల సిబ్బంది రాజధానికి రాకపోకలు సాగించేంఉదకు తగినన్ని రైలు సర్వీసులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీమాంధ్ర నుంచి విజయవాడకు రద్దు చేసిన పాత రైలు సర్వీసులను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. హుబ్లీ-నర్సాపూర్-హుబ్లీ మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు, భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్ మధ్య తిరిగే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా ఒక్కొక్క స్లీపర్, థర్డ్ ఏసీ బోగీలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుంతకల్లు-కాచిగూడ-బోధన్-గుంతకల్లు మధ్య తిరిగే రైలును, గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు ప్యాసింజర్ రైలు సర్వీసులను, తెలుగు రాష్ట్రాల మీదుగా కొల్హాపూర్-హైదరాబాద్-కొల్హాపూర్ మధ్య తిరిగిన రైలు సర్వీసులను బెలగావి-ఖాజీపేట మధ్య మార్చి వరకు నడిపి, రద్దు చేసిన ఈ రైళ్లను తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు హుబ్లీ-సికింద్రాబాద్-హుబ్లీల మధ్య రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు రద్దు చేసిన రైలు సర్వీసులపై ప్రత్యేక దృష్టి సారించి పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎపిలో కన్సల్టేటివ్ ఫోరం చైర్మన్‌గా మంత్రి లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ జీవోను విడుదల చేసింది. ఫోరం చైర్మన్‌గా మంత్రి నారా లోకేశ్ వ్యవహరించనున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఇది పనిచేయనుంది. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా ఈ ఫోరం పనిచేయనుంది. ప్రభుత్వశాఖలను ఆర్టీజీఎస్ శాఖ సమన్వయం చేయనుంది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత స్థాయిలో రాష్ట్రం నిలుస్తుందన్నారు.

# దసరా ఉత్సవాలు విజయవంతానికి మీడియా సహకారం అవసరం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, సిపి ఎస్‌వి రాజశేఖరబాబు



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించి త్వరగా అమ్మవారి దర్శనాన్ని కల్పించి ఉత్సవాలను విజయవంతం చేయడంలో మీడియా సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన,పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మీడియా ప్రతినిథుల సలహాలు,సూచనలు స్వీకరించేందుకు ఆదివారం జిల్లా కలెక్టర్ సృజన, పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు, డిసిపి గౌతమి శాలి,దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు తదితరులతో కలిసి పోలీస్ కమీషనర్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిథులు, పోలీస్,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలందించంలో మీడియా ప్రతినిథుల సలహాలు,సూచనలు అవసరమన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. దసరా సమావేశంలో పాల్గొన్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిథులు దసరా ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందచేశారు. మీడియా ప్రతినిథుల సూచనలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి 27 ప్రాంతాలలో త్రాగునీటి బాటిల్స్ సరఫరా చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించామన్నారు. భక్తుల సౌకర్యార్థం లగేజి,చెప్పులు భద్రపర్చుకునేందుకు 30 క్లాక్ రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అమ్మవారి దర్శనానికి విచ్చేసే వీఐపి,వివిఐపిలు,ప్రజా ప్రతినిథుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి దర్శనం కల్పించి సామాన్య భక్తులకు ఇబ్బంది కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీడియా ప్రతినిథులకవసరమైన ప్రత్యేక డ్యూటీ పాసులను జారీ చేయనున్నామని తెలిపారు. ఎప్పటిలాగే కొండపైన రాజగోపురం సమీపంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా ప్రతినిథులకు ఎదురయ్యే ఇబ్బం దులను సత్వరం పరిష్కరించేలా సమన్వయానికి సమాచార శాఖ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు,మధ్యాహ్నం ఒంటి గంట నుండ రాత్రి 9 గంటల వరకు,తిరిగి అప్పటి నుండి ఉదయం 7గంటల వరకు మూడుషిఫ్ట్‌లలో సమన్వయ శాఖల అధికా రులు, సిబ్బంది,విధుల్లో ఉండేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

**లోటుపాట్లను సరిచేసుకుంటూ ముందుఉ: సిపి రాజశేఖరబాబు:** సిపి రాజశేఖరబాబు మాట్లా డుతూ గతేడాది ప్రింట్ మీడియాలో ప్రచురి తమైన కథనాలను సమావేశంలో పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గతఉత్సవాలలో ఎక్కడైతే లోటుపాట్లు జరుగుతున్నాయి అనేది మీడియా ప్రతినిథులు కథనాల ద్వారా తెలియ చేశారో అటువంటివి పునరావృతం కాకుండా చూసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామ న్నారు. ఈ సమావేశంలో డిసిపిలు, ఏబిటీఎస్ ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు, అడిష నల్ డిసిపి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.250 స్టాంప్‌ను ఆవిష్కరించిన బార్ కౌన్సిల్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమ నిధి కోసం ఏపీ బార్ కౌన్సిల్ రూ.250 సింగిల్ స్టాంప్‌ను ఆవిష్కరించింది. న్యాయస్థానాల్లో దాఖలు చేసే వకాలత్‌లు/మెమో ఆఫ్ అప్పీయరెన్స్‌లపై ఈ స్టాంప్‌ను అంటించాలని జిల్లాల్లోని వివిధ బార్ అసోసియేషన్లు, న్యాయవాదులను కోరింది. ఏపీ బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ కార్యదర్శి బి.పద్మలత రూ.250 స్టాంప్‌ను ఆవిష్కరించారు. ద్వారకానాథరెడ్డి మాట్లాడుతూ ఈ స్టాంపు విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమం కోసం వినియోగిస్తామని తెలిపారు.

## విజయవాడలో విషాదం

### ఇద్దరు పిల్లలతో సహా కాల్వలో దూకిన మహిళ

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో విషాదం చోటు చేసుకుంది. విజయవాడ స్క్రూ బ్రిడ్జి వద్ద ఇద్దరు పిల్లలతో కలిసి ఓ మహిళ బందర్ కాలువలో దూకింది. గమనించిన స్థానికులు ఏడాది వయసు ఉన్న చిన్నారిని బయటకు తీశారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నారి మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మహిళ మరో చిన్నారి కోసం కాల్వలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తిరుమల లడ్డూ కల్తీపై నిగ్గు తేల్చాలి

### భక్తిభావం ఉన్న వారినే టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించాలి: సినీనటుడు సుమన్




ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సినీ నటుడు సుమన్

**గుంతకల్లు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** తిరుమల లడ్డు కల్తీపై నిగ్గు తేల్చాలని సినీనటుడు సుమన్ అన్నారు. కల్తీకి పాల్పడిన వారిని ఉగ్రవాదుల తరహాలో శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు వున్నారని ఇలాంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ఏ మతంలోనైనా సరే ప్రసాదాలను కల్తీ చేయడం ఘోరమైన తప్పిదమన్నారు. టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించేవారిని పార్టీలకు అతీతంగా దైవభక్తి వున్న వారిని నియమించాలన్నారు. ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో టిటిడి బోర్డుతో పాటు ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలన్నారు. ఒక్కసారి అనుమానం వచ్చినప్పుడు నివృత్తి చేయాల్సిన బాధ్యత పాలకమండలిపై వుందన్నారు. తాను వెంకటేశ్వరస్వామి పాత్ర చేశానని ఆ పవిత్రత ఏమిటో నాకు తెలుసన్నారు. ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడేవారికి రెండేళ్ల పాటు కఠినశిక్షపడేలా చట్టాలు తీసుకరావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ కల్తీ లడ్డు వ్యవహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యులను శిక్షించాలన్నారు. అనంతరం ఆయన ప్రసిద్ధ శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, వేదపండితులు స్వాగతం పలికి స్వామివారి ఫోటోతో పాటు శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందచేశారు.

# ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఐరిస్ హాజరు

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల హాజరు పెంచే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఈ విద్యాసంస్థల్లోచదివే విద్యార్థులకు ఐరిస్ హాజరు నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు చదివే విద్యార్థులందరికీ అమలు చేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎంతమంది తరగతులకు హాజరవుతున్నారు? ఎంతమంది రెగ్యులర్‌గా కళాశాలకు వస్తున్నారు? అనే విషయాలను తెలుసుకునేందుకు ఐరిస్ హాజరును తీసుకువస్తోంది. గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ విధానంలో విద్యార్థుల హాజరు నమోదుచేసినా ఇటీవల దీన్ని నిలిపివేశారు. ప్రైవేటులో ఎలాంటి వివరాలూ ఉండటం లేదు. దీంతో అన్నింటికీ ఐరిస్ హాజరు అమలు చేయాలని నిర్ణయించింది. యాప్ ద్వారా ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయనుంది. ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేరుతున్నవారిలో దాదాపు 40% మంది మధ్యలో ఆపేస్తున్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉత్తీర్ణత 57% గా ఉంటోంది. ఎంబీఏ లాంటి కోర్సుల్లో 52% మంది ఉత్తీర్ణులవుతున్నారు. దీనిలో మార్పు తీసుకొచ్చేందుకు విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం విద్యార్థుల ఐరిస్ హాజరును జ్ఞానభూమి పోర్టల్‌కు అనుసంధానం చేయనుంది. విద్యార్థుల ఐరిస్‌ను ఒకసారి యాప్‌లో ఆప్‌లోడ్ చేప ఆ వివరాలు మూడేళ్ల వరకు అందుబాటులో ఉంటాయి. తరగతిలో యాప్‌ఆన్ చేసి, విద్యార్థి వద్ద పెడితే వివరాలు ప్రత్యక్షమవుతాయి. వాటిని ఒకే చేస్తే హాజరు నమోదు పూర్తవుతుంది. ఒకేసారి ముగ్గురు, నలుగురి హాజరు నమోదుచేసేలా ప్రభుత్వం యాప్‌ఉ తీసుకొస్తోంది. బోధన రుసుముల చెల్లింపునకు 75% హాజరు ఉండాలనే నిబంధన కారణంగా విద్యార్థులకు ఆ స్థాయిలో హాజరు ఉండేలా ప్రైవేటు యాజమాన్యాలు చూస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. ఐరిస్ హాజరుతో బోదన రుసుముల చెల్లింపుల్లోనూ కచ్చితత్వం వస్తుంది. సక్రమంగా చదువుకునే వారికే చెల్లింపులు జరుగుతాయి.

# తిరుమల సమాచారం

## శ్రీవారి మెట్టుమార్గంలో మళ్లీ చిరుత సంచారం

### భయాందోళనలో నడకదారి భక్తులు

**తిరుమల,సెప్టెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ఉన్న నడకమార్గాల్లో చంద్రగిరి శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు మార్గంలో మళ్ళీ చిరుతపులి కనిపించింది. ఐదునెలల తరువాత మళ్ళీ చిరుతల సంచారం ఉండటంతో నడకదారి భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి శ్రీవారిమెట్టు మార్గంలో ఒక్కసారిగా కంట్రోల్‌రూమ్ సమీపంలోని అటవీప్రాంతం నుండి చిరుత రాకను సిసి కెమెరాల్లో భద్రత సిబ్బంది గుర్తింరారు. వెంటనే అటవీఅధికారులకు సమాచారం అందించారు. అయితే చిరుత పులి సంచారం ఈ మార్గంలో ఆరునెలల తరువాత కనిపించడంతో అటు భద్రత సిబ్బంది కూడా ఒకింత ఆందోళన చెందుతున్నారు. గతంలో శ్రీవారిమెట్టుమార్గంలో ఓ బాలుడిపై దాడిచేసిన ఘటన విదితమే. శ్రీవారిమెట్టుమార్గంలో కూడా భక్తులు తిరుమలకు చేరుకుంటారు. ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకే భక్తులను అనుమతిస్తారు. అయితే నవంబర్‌నెల వరకు వన్యప్రాణులు సంతానోత్పత్తికి గర్భందాల్చే సమయం కావున ఇవి అడవిలో విస్తృతంగా సంచరిస్తాయని, అక్టోబర్ నెలాఖరు వరకు భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారులు కూడా హెచ్చరించారు. ఇప్పటికే తిరుమల ఘాట్‌రోడ్లలో రాత్రి 8.30గంటల తరువాత ద్విచక్రవాహనదారులను అనుమతించడం లేదు. వన్యప్రాణులు, చిరుతపులులు సంచరిస్తున్నా యనే ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మరీ శ్రీవారిమెట్టుమార్గంలో కనిపించడంతో చిరుత పులుల నుండి భక్తులను కాపాడేందుకు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సివిఎస్‌ఓ శ్రీధర్ హెచ్చరించారు. కాలినడక మార్గాల్లో చిరుతలు సంచారంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు.

# రూ.58817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులు

### రోడ్లు, భవనాలు, పెట్టుబడులు,మౌలికవసతుల మంత్రి బిసి. జనార్దన్ రెడ్డి




**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన జాతీయరహదారుల ప్రాజెక్టుల భూసేకరణ మరియు అటవీ క్లియరెన్స్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో చర్యలను ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని అధికారులకు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు , మౌలికవసతుల శాఖ బీ.సీ జనార్దన్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు అన్ని ఎన్‌హెచ్ ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు , మౌలికవసతుల శాఖ బీ సీ జనార్దన్ రెడ్డి సూచించారు. విజయవాడలోని రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి కమిటీ పలు అంశాలపై చర్చించింది. రాష్ట్రంలో ప్రస్తుతం జాతీయ రహదారులకు సంబంధించి రూ.58817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకుగానూ 2594 కి.మీ రహదారుల పనులు కొనసాగుతున్నాయి. అయితే వీటిలో ఎమ్ఓఆర్‌టిహెచ్ మరియు ఎన్ హెచ్ నియంత్రణలో ఉన్న 31 ప్రాజెక్టులు మరియు ఎన్‌హెచ్‌ఎఐ నియంత్రణలో ఉన్న 28 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సమస్యలపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ సమావేశంలో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్‌హెచ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి భూసేకరణ ప్రక్రియను త్వరతగతిన పూర్తిచేసే, ఆయా భూములను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పగించడానికి సంబంధిత జిల్లా కలెక్టర్లు/ జాయింట్ కలెక్టర్లు మరియు ఎన్‌హెచ్ అధికారులకు అవసరమైన సూచనలు మంత్రి జారీ చేశారు. ఎమ్ఓఆర్‌టిహెచ్ మరియు ఎన్‌హెచ్ నియంత్రణలో ఉన్న 11 ప్రాజెక్టులు మరియు ఎన్‌హెచ్ఎఐ నియంత్రణలో ఉన్న 15 ప్రాజెక్ట్ లకు సంబంధించిన అటవీ క్లియరెన్స్ సమస్యలపై సైతం మంత్రి సమీక్షించారు. అలాగే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు మరియు అటవీ శాఖ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భూసేకరణ అటవీ క్లియరెన్స్‌ల సమస్యల పరిష్కారానికి కడప, ప్రకాశం, సత్యసాయి, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల కలెక్టర్లతో పాటు, కర్నూలు జాయింట్ కలెక్టర్‌తోనూ మంత్రి ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. ఇకపై ప్రతి వారం బుధవారం జాయింట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి, ఆ వారంలో భూసేకరణ అటవీ క్లియరెన్స్ ల పురోగతిని సమీక్షించాలని సూచించారు అలాగే తదుపరి వారం సమీక్షా సమావేశానికి లక్ష్యాలను కూడా నిర్దేశించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మెరుగైన సమన్వయం మరియు సమాచారం కలిగి ఉండటానికి త్వరితగతిన పూర్తి చేయడానికి మంత్రి జిల్లా కలెక్టర్లు, అటవీ అధికారులు ఎన్‌హెచ్ఎఐ, ఎమ్ఓఆర్‌టిహెచ్, అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హైవే మై వే అనే వాట్సాప్ గ్రూప్‌ను కూడా క్రియేట్ చేయడం జరిగింది. ఇదే విధంగా ప్రతివార సమీక్షా సమావేశాలు నిర్వహించడం ద్వారా వచ్చే 3 నెలల్లో మోజారిటీ సమస్యలు పరిష్కరించబడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంతిలాల్ దండే ప్రిన్సిపల్ సెక్రటరీ రవాణా, రోడ్లు భవనాల శాఖ, బాలాజీ శ్రీకుష్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ వి. రామచంద్ర సిఈ, ఎన్‌హెచ్, సిఆర్ఎఫ్ విజయవాడ, రాకేష్ కుమార్, ఆర్ఓ, ఎమ్ఓఆర్‌టిహెచ్, విజయవాడ, ఆర్. కె.సింగ్ ఆర్ఓ, ఎన్‌హెచ్ఎఐ విజయవాడ శేషకుమార్, సిఇ, సిటిఇ, టిఆర్, బి, వెలగపూడి శాఖ దీప, అటవీ శాఖ అస్టిస్టెంట్ కమీషనర్ పిసిసిఎఫ్ మంగళగిరి శ్రీనివాస్ నుపుర్ అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ , సిసిఎల్ఎ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాలు పిండుతూ పరలోకానికి ఆలుమగలు

### రెప్పపాటులో 4 ప్రాణాలను బలిగొన్న ఒక్క పిడుగు దెబ్బ
### గోరంట్ల మండలం దిగువపల్లి తాండాలో ఘటన
### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గోరంట్ల సిఐ శేఖర్
### మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు, పాడి ఆవులకు రూ.35 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రకృతి చూపిన ప్రకోపానికి నిండు ప్రాణాలు బలై బాధిత కుటుంబం పాలిట పిడుగుపాటు శాపమై ఆ ఫ్యామిలీని చిన్నాభిన్నం చేసిన ఘటన ఆ గిరిజనతాండాలో విషాదాన్ని నింపింది. ఈ సంఘటన గోరంట్ల మండలం దిగువగంగం పల్లితాండాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. దశరథ్‌నాయక్ (45), దేవిబాయి (42) దంపతులు తమ కుటుంబ జీవనం కోసం పాడి ఆవులను పెంచుకుంటున్న నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున పాడి ఆవుల నుండి పాలు సేకరించే నిమిత్తం దంపతులిద్దరూ ఆవు నుండి పాలు పిండుతుండగా ఒక్కసారిగా వర్షం మొదలైన నేపథ్యంలో విపరీతమైన శబ్దంతో ఆ దంపతుల సమీపంలో పిడుగు పడడంతో షాక్‌కు గురై ఆ దంపతులతో పాటు రెండు పాడి ఆవులు సైతం అక్కడికక్కడే మృత్యువాతపడిన సంఘటన ఆ తాండాలో తీవ్ర విషాదాన్ని నింపింది. వారితో పాటు తమ కుమారుడైన జగదీశం సైతం ఈ షాక్‌కు గురై విషమ పరిస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనతో మృతులిద్దరూ కొన ఊపిరితో వున్నారన్న అనుమానంతో గ్రామస్తులు హుటాహుటిన వారిని పెడపల్లికి తరలించగా అప్పటికే ఇరువురు మృతి చెందినట్లు నిర్ధారణ కావడంతో తిరిగి వారిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న గోరంట్ల సిఐ శేఖర్ అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులకు ఒక్కొక్కరికి 4 లక్షల చొప్పన పాడి ఆవులకు ఒక్కొక్కదానికి 35 వేల రూపాయల చొప్పున పరిహారం అందచేస్తామని హామి ఇస్తూ ఆ కుటుంబానికి మంత్రి సవితమ్మ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. బాధిత కుటుంబాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచు నరేష్, తదితరులు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తెగి పడిన బాలుడి కాలు

**గుడ్లూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం అడవిరాజుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన గౌడ్ పేరు అశోక్ చక్రవర్తి(13) అనే బాలుడు బంధువులు స్నేహితుల తోటి రామాయపట్నం పోయి విహారయాత్ర ముగించుకుని తిరిగి గుడ్లూరు నుంచి రాజుపాలెం వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ వెనుక వైపు ఉండే నాగేలు తగిలి కాలు తెగి కిందిపడిపోయింది. దీంతో క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ ద్వారా కావలికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు వైద్యులు సలహా మేరకు చెన్నై తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

30-9Pg5.qxd:30-9Pg5.qxd 1/1/02 6:35 AM Page 1



## ప్రతీకార దాడులకు రంగంలోకి

# హెజ్బుల్లా 'బ్లాక్ యూనిట్'

### అప్రమత్తమైన ఇజ్రాయెల్

**జెరూసలేం, సెప్టెంబరు 29:** హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను మట్టుబెట్టడంతో ఇప్పుడు ఆ సంస్థ ప్రతీకారం ఎలా తీర్చుకొంటుందనే అంశాన్ని ఇజ్రాయెల్ వ్యూహకర్తలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. గతంలో ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయెలీలను లక్ష్యంగా చేసుకొన్న ఓ యూనిట్ మళ్లీ రంగంలోకి దిగొచ్చని నిపుణులు చెబుతున్నారు. అదే యూనిట్ 910. దానిని బ్లాక్ యూనిట్ లేదా షాడో యూనిట్‌గా చెబుతుంటారు. ఆ ఉగ్ర సంస్థలో యూనిట్ 910 ఓ కోవర్ట్ విభాగం. గతంలో అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, ఆసియాలో ఇజ్రాయెల్ వాసులను లక్ష్యంగా చేసుకొని పలు దాడులు చేసింది. దాదాపు 32 యేళ్ల క్రితం కూడా నాటి హెజ్‌బొల్లా నాయకుడు అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన సమయంలో ఈయూనిట్ ప్రతీకార దాడులు చేసింది. హెజ్‌బొల్లా వద్ద ఉన్న అత్యంత రహస్య, ప్రమాదకర యూనిట్లలో దీనిని ఒకటిగా భావిస్తారు. తలాల్ హామియా అలియాస్ అబు జాఫర్ దీనికి నాయకత్వం వహిస్తున్నాడు. లెబనాన్ బయట హెజ్‌బొల్లా దాడులను ఇదే నిర్వహిస్తుంది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్ కోరుతో కలిసి పనిచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దీనికి టెర్రర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని రీసెర్చర్ తాల్ బారీ పేర్కొన్నారు. వాటి సాయంతో ఇది వేగంగా దాడులు చేస్తుందన్నారు. గతంలో 1992లో ఈ యూనిట్ బ్యూనస్ ఎయిర్స్‌లో ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయంపై బాంబు దాడి చేసింది. 1994లో అర్జెంటీనాలో యూదు కమ్యూనిటీ సెంటర్‌పై, 2012లో ఇజ్రాయెలీ పర్యాటకుల బస్సుపై ఆత్మాహుతి దాడి చేసింది. కొన్నేళ్ల నుంచి ఈ యూనిట్ దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలో కార్యకలాలు నిర్వహిస్తోంది. అమెరికా, ఐరోపాలో కూడా దీని కదలికలు గుర్తించారు. పశ్చిమ దేశాలపై పరోక్ష యుద్ధానికి ఈ యూనిట్ ఇరాన్‌కు బాగా ఉపయోగపడుతోంది బారీ అన్నారు. ఇటీవల కాలంలో యూనిట్ 910 అమెరికాలోని జెకెఎఫ్ ఎయిర్‌పోర్టుపై దాడికి ప్రణాళిక సిద్ధం చేయగా చివరి నిమిషంలో భగ్నం చేశారు. దాని ఆపరేటివ్ అలీకౌరానిని అరెస్టు చేయడంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా కుట్ర వెలుగుచూసింది.



### ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హెజ్బుల్లా కీలకనేత హతం



లెబనాన్ ఉగ్రవాద గ్రూపు హెజ్‌బొల్లాకు మరోసారి ఊహించని దెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ ఆదివారం జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా కీలక నేత నబిల్‌కౌక్ హతమయ్యాడు. హెజ్‌బొల్లా సెంట్రల్ కౌన్సిల్‌లో డిప్యూటీ హెడ్‌గా ఉన్న నబిల్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. అయితే, దీనిపై హెజ్‌బొల్లా నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. గత కొన్ని వారాలుగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న భీకర దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన పలువురు సీనియర్ కమాండర్లు హతమైన సంగతి విదితమే. శుక్రవారం జరిగిన దాడిలో హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా (64) మృతి చెందడం ఆ గ్రూపునకు శరాఘాతంలా మారింది. ఈ సమయంలో మరో కీలక నేతను కోల్పోవడం గమనార్హం. నబిల్ 1995 నుంచి 2010 వరకు దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సైనిక కమాండర్‌గా పనిచేశాడు. 2020లో అతడిపై అమెరికా ఆంక్షలు విధించింది.

## దివ్యాంగ పిల్లల సమస్యల్ని న్యాయవ్యవస్థ అర్థం చేసుకోవాలి

### సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయవ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు.చైల్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ డివై చంద్రచూడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహాలను ఎదుర్కోవాల్సి ఉందన్నారు. దివ్యాంగ పిల్లల సమస్యలను న్యాయ వ్యవస్థ అర్థం చేసుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించేలా దృష్టి నిలపాలన్నారు. సమస్యల పరిష్కారానికి 'రెస్టొరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడ ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేదన్నారు. లింగం, కులం, జాతి సామాజిక ఆర్థిక హోదా వంటి గుర్తింపునకు వైకల్యం అడ్డుగీత గీస్తుందన్న ఆయన దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

ఈ పరిణామాలు భవిష్యత్‌లో భయంకరమైన ప్రభావం చూపుతుందని ఈ క్రమంలో వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలని జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అవసరాలను చాలా సందర్భాల్లో వ్యక్తిగత అవసరాలుగానే చూస్తున్నామన్న ఆయన.. సామాజిక బాధ్యతగా చూడడం లేదన్నారు. వ్యవస్థలు వారి అవసరాలను తీర్చలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లలకు అదనపు రక్షణ లభించేలా రాష్ట్రాలు చూడాలన్నారు. యూనిసెఫ్ ఇండియా సహకారంతో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఈ జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది.



## బెంగాల్ వరదలకు కేంద్ర సాయం శూన్యం

### సిఎం మమతా బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, సెప్టెంబరు 29:** పశ్చిమబెంగాల్‌లోని ఉత్తరాది జిల్లాల్లో వరదలపరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తంచేసారు. ఈ ప్రకృతి విపత్తులో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎలాంటి సాయం అందడంలేదని ఆరోపించారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తరాదిజిల్లాలను పరిశీలించిన ముఖ్యమంత్రి సహాయ చర్యలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంద న్నారు. ఉత్తర బెంగాల్ వరదలతో కొట్టుమిట్టాడుతోందని కూచ్‌బెహార్, జల్పాయిగురి ఇతర జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కోశినది పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇతర జిల్లాలుకూడా అతలాకుతలం అవుతున్నాయని ఆమె అన్నారు. విపత్తును ఎదుర్కొనడానికి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సాయం అందించట్లేదన్నారు. ఫరక్కాబ్యారేజి నిర్వహణ పనులు సైతం చేపట్టలేదని దానివల్ల అందులో నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోతున్నదని ఆగ్రహం వ్యక్తంచేసారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో విఫలం అయిందని, అందువల్లనే బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరదలు సంభవించాయని ఆరోపించారు. మానవప్రమేయంతో వచ్చిన ఈ వరదలకు డివిసిదే బాధ్యత అని అన్నారు. జార్ఖండ్ బెంగాల్ సరిహద్దుల్లో మైథాన్, పంచేత్‌లవద్ద డివిసి డ్యామ్‌లు ఉండగా డివిసి ఈ ఏడాది 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్లనే తాజా వరదల పరిస్థితికి కారణమయిందని ఆమె ఆరోపించారు.

## హెజ్బుల్లా తదుపరి చీఫ్ హాషీం సైఫుద్దీన్

**బీరూట్, సెప్టెంబరు 29:** ఇజ్రాయిల్ నిర్వహించిన న్యూఆర్డర్ ఆపరేషన్‌తో హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా, సంస్థ ఆపరేషన్స్ చీఫ్ ఇబ్రహీం అకీల్, టాప్ కమాండర్ ఫాద్ షుక్ర్ ఇపుడు సెంట్రల్ కౌన్సిల్‌డిప్యూటీ హెడ్ నబిల్‌కౌక్‌లు ఇలా ఒకరివెంట ఒకరిని హతమార్చడంతో ఒక్కసారిగా హెజ్‌బొల్లాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ వాతావరణంలో హెజ్‌బొల్లా చీఫ్‌గా దివంగత చీఫ్ నస్రల్లాకు వరుసకు సోదరుడయ్యే హాషీం సైఫుద్దీన్ పేరు వినిపిస్తోంది. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గా ఉన్నాడు. హెజ్‌బొల్లాప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో ఆతడు సైతం మరణించినట్లు వార్తలు వచ్చాయి. కానీ అదేమీ లేదని ఇతర వార్తాసంస్థలు తర్వాతప్రకటించాయి. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గానే కాక సంస్థ జీహాద్ కౌన్సిల్‌లో కీలక సభ్యుడు. 2017లోనే అమెరికా ఆతడిని ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలో ప్రకటించింది. హెజ్‌బొల్లాకు కొమ్ముకాసే ఇరాన్‌తో ఆతడికి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. 2020లో అమెరికా మట్టుపెట్టిన ఇరాన్ సైనిక జనరల్ ఖాసిం సులేమాని కూతురు జైనబ్‌కు హాషీం మామ అవుతాడు. నస్రల్లా మాదిరిగానే ఇతడు కూడా మతాధికారి. తలపాగతో అచ్చం నస్రల్లాను తలపించేవిధంగా కనిపిస్తాడు. 1964లో దక్షిణ లెబనాన్‌లో పుట్టాడు. 1990ల్లో ఇరాన్‌లో ఉన్నత చదువులు చదువుతుండగానే హెజ్‌బొల్లా ఆతన్ని వెనక్కు పిలిపించింది. తర్వాత ఏడాదికే నస్రల్లా హెచ్‌బొల్లాకు చీఫ్ అయ్యాడు. రెండేళ్లకే హాషీం సంస్థ కార్యనిర్వాహక మండలి సారధి అయ్యాడు. అప్పటినుంచే దివంగత నస్రల్లా వార సునిగా గుర్తింపు పొందుతూ వస్తున్నాడు.



విద్యావ్యవస్థ, ఆర్థిక వ్యవహారాలు తదితరాలు చూసుకుంటున్నాడు. మారినపరిస్థితుల్లో హెజ్‌బొల్లాకు సారథి కావాలంటే సంస్థ ఇతర అగ్రనేతలతో పాటు ఇరాన్ మద్దతునూ హాషీం కూడగట్టుకోవాల్సి ఉంటుందని హెజ్‌బొల్లాకేడర్ భావిస్తోంది. ఇప్పటివరకూ నస్రల్లా హెజ్‌బొల్లాను తిరుగులేని సాయుధశక్తిగా నడిపించాడు. ఇపుడున్న కష్టకాలంలో హెజ్‌బొల్లాకు హాషీం వంటి నాయకులే ఉండాలన్న వాదన బలంగా వినిపిస్తోంది.

## బస్సు, ట్రక్ ఢీ: ఆరుగురు మృతి, 24 మందికి గాయాలు

**భోపాల్, సెప్టెంబరు 29:** మధ్యప్రదేశ్‌లోని మైహార్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళుతున్న బస్సు రోడ్డుపక్కన ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 24 మంది గాయపడ్డారు. మృతుల్లో నాలుగేండ్ల చిన్నారి కూడా ఉంది. ప్రయాగరాజ్‌నుంచి నాగ్‌పూర్ వెళుతుండగా ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 45మంది ప్రయాణీకులున్నారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగాధ్వంసం అయింది. జెసిబి, గ్యాస్ కట్టర్ సాయంతో బస్సు డోర్ కట్‌చేసి ప్రయాణీకులను బయటకు తీసుకువచ్చారు. ప్రయాణీకుల్లో కొందరు కిటికీలోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. గాయపడినవారిని సమీప ఆసుప్రతులకు తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.



## నేపాల్ వరదల్లో పెరిగిన మృతుల సంఖ్య

### హిమాలయ దేశంలో 112 మంది మృతి




**ఖాట్మండు, సెప్టెంబరు 29:** నేపాల్ దేశాన్ని భారీ వర్షాలు వరదలు సతమతం చేస్తున్నాయి. గడచిన మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో వరదలు వెల్లువెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండుతోపాటు ఎనిమిది జిల్లాల్లో భారీ సంఖ్యలో చనిపోయారు. ఆదివారం ఉదయానికి నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 112 కు చేరుకుంది. మరో 68 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు. మృతుల్లో కావ్రే పాలన్‌చౌక్ ఏరియాకు చెందినవారు 34 మంది, లలిత్‌పూర్‌కు చెందినవారు 20 మంది దాడింగ్‌కు చెందినవారు 15 మంది, ఖాట్మండుకు చెందినవారు 12 మంది మక్వాన్‌పూర్‌కు చెందినవారు ఏడుగురు, సింధ్‌పాల్‌చౌక్‌కు చెందినవారు నలుగురు, డోలఖ్‌కు చెందినవారు ముగ్గురు, పంచ్‌తర్ భక్తపూర్ జిల్లాలకు చెందినవారు ఐదుగురు చొప్పున ఉన్నారు. వరదనీరంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. దాంతో అనేకప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకుపోయాయి. దాదాపు 1244 ఇళ్లు పూర్తిగా నీటమునిగాయి. దేశంలోని 44 జిల్లాల్లో వరదలు భీభత్సం సృష్టించాయని నేపాల్ మీడియాలో కథనాలు వచ్చాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. వరదల కారణంగా అధికారులు 39 జిల్లాల్లో రహదారులనుపూర్తిగా మూసివేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలుచేపట్టినట్లు స్థానిక మీడియా తెలిపింది. సుమారు మూడువేలమంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించింది. ఇప్పటివరకూ వెయ్యిమందికిపైగా బాధితులను సురక్షితప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

## మనతో మంచిగా ఉంటే పాక్‌కు ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చే వాళ్లం

### జమ్ముకాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**శ్రీనగర్, సెప్టెంబరు 29:** పొరుగుదేశం పాకిస్థాన్ భారత్‌తో సత్సంబంధాలుకొనసాగించి ఉంటే ఐఎంఎఫ్‌కంటే పెద్ద ఆర్థిక ప్యాకేజి ఇచ్చేవాళ్లమని కేంద్రమమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించిన రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ పాక్‌తీరుపై ధ్వజమెత్తారు. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న దేశంగా ఉంటే ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చేవారమని అన్నారు. 370వ అధికరణం రద్దుపై అక్కసుతో జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తోందని ఇక్కడ ప్రజాస్వామ్యం వేళ్లూనుకోవడం ఆదేశానికి ఇష్టంలేదన్నారు. 2014-15లోనే జమ్ముకాశ్మీర్‌కు ప్రధాని మోడీప్రత్యేక ప్యాకేజి ఇచ్చారని, ఆప్యాకేజి ఇపుడు 90 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు. ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్ కోరిన బెయిల్ ఔట్ ప్యాకేజికంటే మాప్యాకేజి ఎంతో పెద్దదని ఒకవేళ ఆదేశం స్నేహపూర్వక సంబందాలు కొనసాగించి ఉంటే ఐఎఉంఎఫ్‌కంటే ఎక్కువే సాయం చేసేవారమని గురేజ్ ఎన్నికల సభలో రాజ్‌నాథ్ ప్రకటించారు. పొరుగుదేశం చాలాకాలంగా ఆర్థికసాయం దుర్వినియోగంచేస్తోందని, తనభూభాగంపై ఉగ్రకార్యకలాపాల నిర్వహణకు ఇతరదేశాలనుంచి సొమ్ములు అడుగుతోందని ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ ఇపుడు దాని మిత్రదేశాలు కూడా వదిలేసాయని, అంతర్జాతీయ వేదికలపై ఒంటరిగా మారిందన్నారు. పాక్‌కు మద్దతుగా నిలిచే తుర్కియే ఇటీవల యుఎన్‌జిఎలో కాశ్మీర్‌గురించి ప్రస్తావించలేదని గుర్తుచేసారు. భారత్‌పై ఎవరైనా దాడికి పాల్పడితే వాళ్లభూభాగంపైనే గుణపాఠం చెపుతామన్నారు. ఇదిలా ఉండగా తీవ్ర ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్న పాకిస్థాన్ సాయంకోసం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలను ప్రాధేయపడుతున్న సంగతి తెలిసిందే.



## సిరియాలో అమెరికా దాడులు

# 37 మంది ఉగ్రవాదులు హతం


**డమాస్కస్, సెప్టెంబరు 29:** పశ్చిమాసియాలో పెరిగిపోయిన ఉద్రిక్తపరిస్థితులకు తోడు ఇపుడు అమెరికా బలగాలు సిరియాలో కూడా వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వరుస దాడులుతో ఈ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. అమెరికా చేసిన వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. వారంతా కూడా ఇస్లామిక్ స్టేట్‌గ్రూప్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందిన వారేనని తెలిపింది. మృతుల్లో ఇద్దరు కీలక నేతలు కూడా ఉన్నట్లు తెలిపింది. అల్‌ఖైదా అనుబంధ హుర్రాస్ ఆల్‌దీన్‌గ్రూప్‌నకు చెందినొక సీనియర్ ఉగ్రనేతతోపాటు మరో ఎనిమిది మంది లక్ష్యంగాచేసుకుని వాయవ్య సిరియాపై దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్‌కమాండ్ తెలిపింది. ఆ సీనియర్ ఉగ్రవాది స్థానికంగా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అంతకుముందు మధ్యసిరియాలోని ఐసిసి శిక్షణ స్థావరంపై పెద్ద ఎత్తున వైమానిక దాడి నిర్వహించి 28మంది ఉగ్రవాదులను అంతమొందించినట్లు చెప్పింది. తాజా దాడులతో ఐసిస్ శక్తిసామర్థ్యాలు క్షీణించాయని అమెరికా తెలిపింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించేవారిని సహించబోమని తెలిపింది. ఇదిలా ఉండగా గతంలో స్థానికంగా పెద్ద ఎత్తున భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న ఐసిస్‌గ్రూప్‌మళ్లీ పంజా విసరకుండా అడ్డుకునేందుకుగాను సిరియాకు అమెరికా ప్రస్తుతం సుమారు 900 మంది భద్రతా సిబ్బందిని పంపించింది.



## ఎన్నికల సభలో సొమ్మసిల్లి పడబోయిన ఖర్గే

### ఆస్పత్రికి తరలింపు

**శ్రీనగర్, సెప్టెంబరు 29:** ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అస్వస్థతకు లోనయ్యారు. కళ్లుతిరిగి కిందపడపోబోయారు. ఖర్గేపరిస్థితిని గమనించిన కాంగ్రెస్‌నేతలు వెంటనే ఆయన్ను పట్టుకుని ఆస్పత్రికి తరలించారు. ఈ విడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆదివారంనిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకూడా పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం చేసారు. కేంద్ర ప్రభుత్వం బిజెపిపై నిప్పులుకురిపించే విమర్శలుచేసారు. ఈ వ్యక్తులు ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదని, సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతనే ఎన్నికలకు సిద్ధం అయ్యారని వారికి ఎన్నికలు అవసరం లేదని, లెఫ్టినెంట్ గవర్నర్లతో రిమోట కంట్రోల్‌తో ప్రభుత్వం నడిపేద్దామనుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదన్నారు. పదేళ్లలో మీశ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరెందుకు విశ్వసిస్తారని బిజెపినేత మీముందుకు వస్తే ముందు మీశ్రేయస్సు మాటేమిటని అడగాలని ఆయన కోరారు. మాట్లాడుతూనే ఖర్గే కళ్లుతిరిగి కిందపడిపోతుంటే కాంగ్రెస్‌నేతలు ఆయన్ను పట్టుకున్నారు. అయినా కూడా ఖర్గే ప్రసంగించారు. నాకు 83 ఏళ్లు నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోడీని అధికారంనుంచి తొలగించేంత వరకూ నేను బతికే ఉంటానని అన్నారు. అనంతరం ఖర్గేను కాంగ్రెస్ నాయకులు ఆయన సీటువద్దకు తోడ్కొని వెళ్లారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను తీసుకువస్తామని, అందుకోసం పోరాడుతూనే ఉం టామని ఖర్గే ప్రకటించారు. చివరి విడతగా అక్టోబరు ఒకటవ తేదీ జరిగే పోలింగ్ కోసం జమ్ముకాశ్మీర్‌లో రాజకీయ పార్టీలు పోటీపడుతూ ప్రచారం చేస్తున్నాయి.





### ప్రశాంత్‌కిశోర్ కొత్తరాజకీయ పార్టీ

# 'జన్‌సురాజ్'

**పాట్నా,సెప్టెంబరు 29:** జన్‌సురాజ్ నేత ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కొత్త పార్టీపేరు నాయకత్వం తదితర వివరాలను అక్టోబరు రెండో తేదీ ప్రకటిస్తామని తెలిపారు. 2022 అక్టోబరు రెండున జన్‌సురాజ్‌పేరుతో ఆయన ప్రారంభించిన యాత్ర రెండేళ్లు పూర్తికానున్న సందర్భంగా పాట్నాలో ఆయన ఆదివారం మాట్లాడారు. ప్రజలు నాయకత్వ బాధ్యతలుచేపట్టేందుకు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తపార్టీకి తాను నాయకుడిని కాదని అలా ఉండాలని తాను ఎన్నడూ అనుకోలేదని ప్రశాంత్‌కిశోర్ మరో ట్విస్ట్ ఇచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి ఇదే సరైన తరుణమని అన్నారు. 2022 మే 5న జన్‌సురాజ్ జర్నీ మొదలవుతోందని తానుప్రకటించానని, మూడు ప్రధాన ఉద్దేశ్యాలతో జన్‌సురాజ్ యాత్ర చేపట్టానని, ప్రజలతో చర్చించానని అన్నారు. రెండున్నరేళ్లపాటు సాగినప్రయాణం అక్టోబరు రెండోతేదీ కీలకమైలురాయికి చేరుకుంటున్నదన్నారు. ఇప్పటివరకూ సాగించిన ప్రయత్నాలతో జన్‌సురాజ్ అక్టోబరు రెండున కొత్త రాజకీయపార్టీగా అవతరిస్తుందన్నారు. రాష్ట్రప్రజలు వారి చిన్నారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడం మొదటిదని ఇందుకోసం గ్రామగ్రామానికి వెళ్లి వారిని చైతన్యవంతులను చేసామని, తప్పుదారి పట్టించే నేతలకు ఓటు వేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించడం రెండవ లక్ష్యం అన్నారు. బీహార్ ప్రగతికి పనిచేయడం మూడోలక్ష్యమన్నారు. విద్య, వ్యవసాయం ఉద్యోగితపై దృష్టిపెట్టి 8500 పంచాయతీల అభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం తమ ఉద్దేశ్యమని చెప్పారు.

## పట్టణ ఓటర్లలో పోలింగ్ పట్ల పెరుగుతున్న అనాసక్తి

### సమీక్షలో సిఇసి రాజీవ్‌కుమార్

**ముంబయి, సెప్టెంబరు 29:** పట్టణ ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనడానికి అనాసక్తత చూపడం ఆందోళనకరమని మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గరిష్ట ఓటింగ్ జరిగేలా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. శాసనసభ కాలపరమితి ముగిసే నవంబరు 26 లోపు జరగనున్న ఎన్నికలు ఏర్పాట్లను పరిశీలించడానికి సహా ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూలతో కలిసి మహారాష్ట్రలో పర్యటించారు. నగరానికి చుట్టుపక్కల కొలాబా, కల్యాణ్‌ప్రాంతాల్లో ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువ పోలింగ్ నమోదయినట్లు తెలిపారు. అసంఘటిత రంగంలోని రోజువారి కూలీలకు పోలింగ్‌ర ఓజు వేతనంతో కూడిన సెలవు లభిస్తుందనిఅధికారులు ప్రచారం చేయాలని సూచించారు. మూడేళ్లకు మించి ఒకే చోట, సొంతజిల్లాల్లో పనిచేస్తున్న ప్రభుత్వాధికారులను బదిలీచేసి రెండుమూడు రోజుల్లో తమకు నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించామన్నారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు, ఇతర కానుకలు ఇవ్వడానికి హెలికాప్టర్లను ఉపయోగించకుండా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల వేళ సామాజిక మాధ్యమాల ద్వారా బోగస్ వార్తలు, డీప్‌ఫేక్ విడియోలు వ్యాపింపచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకోసం 1,00,186 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేస్తామని సిఇసి తెలిపారు. ఎన్నికల సన్నద్ధతపై రాజకీయ పార్టీలు అధికారులు సహా అందరితో సమావేశం అయి చర్చించినట్లు వెల్లడించారు. అభ్యర్థులకు నేరచరితనరత ఉంటే రాజకీయ పార్టీలు ఆ విషయాన్ని ఓటర్లకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.



## తమిళనాట సన్‌రైజ్, డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 29:** తమిళనాట డిఎంకె రాజకీయాల్లో పుత్రోత్సాహం ఊపందుకుంది. డిఎంకె గుర్తు ఉదయించే సూర్యుడి తరహాలోనే వారసుడిని డిఎంకె అధినేత క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. తమిళనాడు యువజన క్రీడలశాఖ మంత్రి ఉదయనిధిస్టాలిన్ ఆదివారం ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. మంత్రవర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేసారు. మనీలాండరింగ్‌కేసులో జ్యుడిషియల్ కస్టడీలో గడిపి బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ కూడా మంత్రిగా ప్రమాణంచేయడం గమనార్హం. గోవి చెళియన్,ఎస్ఎం నాజర్, ఆర్.రాజేంద్రన్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. సెంథిల్‌కు విద్యుత్ ఎక్సైజ్‌శాఖ, చెళియన్‌కు విద్యాశాఖ నాజర్‌కు మైనార్టీ వ్యవహారాలు రాజేంద్రన్‌కు పర్యాటక శాఖలను కేటాయించారు. పునర్వ్యవస్థీకరణ సాధారణమైనదే అయినప్పటికీ ఈసారి ఉదయనిధికి డిప్యూటీ సిఎంగా బాధ్యతలు అప్పగించడంతోప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్న ఉదయనిధి ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మళ్లీ ప్రమాణం చేయలేదు. ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లేముందు మాట్లాడిన ఉదయనిధి ఉపముఖ్యమంత్రి అనేది తనకు పదవికాదని, ఒక పెద్ద బాధ్యత అని అన్నారు. మరోవైపు ఉదయనిధికి డిప్యూటీసిఎం బాధ్యతలు అప్పగించడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. కాగా గతకొంతకాలంగా ఉదయనిధికి డిప్యూటి సిఎం బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే సీఎం స్టాలిన్ వీటికి చెక్‌పెడుతూ కాలక్రమంలో పార్టీ నిర్ణయాలు అమలవుతాయని చెప్పుకుంటూ వచ్చారు. రాజకీయాల్లో పరిణతి సాధిస్తే ఏదైనా సాధించవచ్చని నర్మగర్భంగా మాట్లాడుతూ దాటవేస్తూ వచ్చినా చివరకు ఆదివారం డిప్యూటి సీఎంగా పదోన్నతి కల్పించడంతో ఆప్రచారం నిజం అయింది.




# ఫ్యామిలీ సర్టిఫికెట్ల జారీలో అధికారుల నిర్లక్ష్యం తగదు



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఫ్యామిలి సర్టిఫికెట్ల జారీలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం ద్వారా అనేక కుటుంబాలు ఆస్తులు కోల్పోయి వేదన అనుభవిస్తున్నారని నగరానికి చెందిన యువతి తురుమెళ్ళ వైష్టవి వాపోయారు. తన న్యాయవాది ఎం అప్పలనాయడు తో కలసి విజేఎఫ్ ప్లెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సరైన ఎంక్వయిరీ లేకుండా ఫ్యామిలి నెంబర్‌గా సర్టిఫికేట్ ధ్రువీకరిండాన్ని తప్పు పట్టారు తమకు చెందాల్సిన ఆస్తి వేరొక వ్యక్తి ఇటువంటి ఫ్యామిలీ సర్టిఫికేట పోంది తమ ఆస్తిని తీసుకున్నారని వెల్లడించారు. విశాఖకు చెందిన తురమెళ్ళ వైష్ణవి తండ్రి కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఎక్సెజ్ విభాగంలో అధికారిగా చేసేవారిని తన తల్లితో 1991లో వివాహం అయిందని అనంతరం విడాకులు అయిందని తెలిపారు. ఆనంతరం ఆయన అనారోగ్య సమస్యలతో మరణించిన తర్వాత తమ ఆస్తిని వేరొక మహిళ భార్య అని అపహరించిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి లేఖ వ్రాసినారు.ఫేక్ సర్టిఫికెట్ను రద్దు చేయాలని ఈ లేఖపై కాకినాడ కలెక్టర్ స్పందించి ఆ ఫా ్యమిలి సర్టిఫికెట్సు విచారణ జరపవలసిందిగా రెవిన్యూ డివిజనల్ అధికారి సదరు ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్స్ విచారణ జరిపి సదరు ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్ను రద్దు చేయాలని తెలిపారు. సర్టిఫికేటు ్న రద్దు జరగడంతోపాటు తమకి చెందాల్సిన ఆస్తి అధికారిగా అప్పగించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. తప్పుడు పత్రాలతో ఆస్తిని చేజిక్కించుకోవాలనుకున్న వ్యక్తిపై కేసు కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఫ్యామిలి సర్టిఫికెట్లు జారీ చేయడంలో అధికారులు జాగురుకత వహించాలని న్యాయవాది విజయ్, వైష్ణవి తల్లి కోరారు.







# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత

## మినమం టైం స్కేల్ అమలు చేయాలి -ఏపి ఎన్‌హెచ్‌ఎం జెఏసి ఛైర్మన్ దమామణి



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఏపి ఎన్‌హెచ్‌ఎం జెఏపి జిల్లా ఛైర్మన్ శశీభూషణ్ ఆద్వర్యంలో జగదాంబ సెంటర్ సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విశాఖపట్నం జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ జిల్లా కమిటీ సమావేశానికి హాజరైన ఛైర్మన్ ధయామణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ఉదో ్యగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయమైన హక్కుల సాదన కోసం ఉద్యోగులందరూ సంఘటిత కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కోశాఖాధికారి జె సింహాచలం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక శాఖ కాంకైన్స్ అనుమతితో ఉత్తర్వులు ఇచ్చి అమలు చేయకుండా ఉద్యోగులను దశలువారీగా మోసం చేస్తూ శ్రమ దోపిడికీ పాల్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ ఒకే కేడర్ ఒకే వేతనం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో బ్రమ్మం గోపి నాగరాజు మధు, సురేష్ మోహన్ యుపిహెచ్‌సి ఎన్‌టిఈపి ఎంఎల్‌హెచ్‌పి బ్లడ్ బ్యాంక్ ఎన్‌బివసిపి ఏఏ, డిఈఓ మొదలగు వివిద రంగాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## సెవెన్త్‌డే స్కూల్లో ఫ్యాన్సీడ్రెస్ పోటీలు



జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

నగరంలోని ఎంవిపి కాలనీలో గల సెవెన్త్‌డే స్కూల్లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్కూలు ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు, దేశభక్తిని పెంపొందింపచేయడానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు భగత్‌సింగ్, డాక్టర్, సుభాష్‌చంద్రబోష్,ఛాఛా నెహ్రూ, జడ్జి తదితర వేషధారణలతో పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న వారందరికి బహుమతులు అందచేసి ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది, స్కూలు సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## సమైఖ్యతా భావాలకు ప్రతిబింబాలు క్రీడలు

### -జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్

జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



జాతి,మత,కుల,వర్గ,వర్ణ విభేధాలు ఎరుగని క్రీడలు జాతీయ సమైఖ్యతా భావాలకు ప్రతిబింబాలని జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన వారిలో ఆర్థికపరమైన సహాయ, సహ కారాలందించి, వారిలో గలప్రతిభను ప్రోత్స హించడమనేది ప్రభుత్వ, రపముఖ సంస్థల గురుతరమైన భాధ్యత అని సత్యదేవ్ అన్నారు. మాస్టర్‌స అథ్లెటిక్స్ చాంపియన్సిఫ్ -2024 పేరిట జాతీయస్థాయిలో ముంబాయిలో అలాగే అయోధ్యలో అంతర్జాతీయ స్థాయి పోటలోల పాల్గొని 7స్వర్ణ, 10 రజిత, 4 కాంస్య, మొత్తం 21 పతకాలను సాధించిన విజేతలకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు చొపుప మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య ఆశీర్వచనంగా జనకులం ఫౌండేషన్ తరుపున పారితోషికంను సత్యదేవ్ అందిస్తూ అంతర్జాతీయస్థాయిలో తమ ప్రతిభను చాటాలన్నారు. మురళీనగర్‌లోని వనితభవన్‌లో వెటర్న్ థ్లెటిక్‌స అసోసియేషన్, విశాఖపట్నంఆదివారం నిర్వహించిన సభలో ముఖ్యఅతిధిగా సత్యదేవ్ పాల్గని ప్రసంగించారు. విశిష్ట అతిధులుగా వైశాఖి స్పోర్ట్స్ అధ ్యక్షులు వనసల వరప్రసాద్, కార్యదర్శి సత్యనారాయణరాజు మాట్లాడుతూ అథ్లెట్స్ అససియషన్ చేపట్టిన ఏకార్యక్రమానికికైన తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.అథ్లెటిక్స్ అసోసియేష్ క్యాదర్శి ఎల్‌వి.కార్యదర్శి సభకు స్వాగతం పలుకగా కోశాధికారి ఎం.రామారావు వందన సమర్పణ చేసారు.




## పుష్పవతులకు డా.కందుల పట్టుబట్టలు, వెండిపట్టీలు అందచేత

జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం 32వ వార్డులో స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు తన స్వంత నిధులతో పుష్పవతులైన అమ్మాయిలకు పట్టుబట్టలు, వెండి పట్టీలను ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన అందచేసారు. నవ్య, చాందిని అనే ఇద్దరమ్మాలకు ఈ సత్కారం చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా నవ వధువులకు పట్టబట్టలు, తాళిబొట్లు ఇస్తున్నట్టు తెలిపారు. 32 వ వార్డు పరిధిలోనే కాకుండా విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తన సేవలు కొనసాగుతున్నాయని కందులనాగరాజు తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు తాను అండగా ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో విందుల రమణ, శాలివాహన, నూకరాజు, అప్పలరాజు, గండి అప్పరాజు,అశోక్, లుక్స్ , గణేష్, (టమాటా) అప్పారవు,వర,కుమరి, కోదండమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మనసున్న మారాజు.. పేదల పాలిట రారాజు బూడి..

7వ పేజీ తరువాయి..

అభిమాన నాయకునికి జిల్లా వైఎస్ఆర్సీపీ పార్టీ పగ్గాలు అప్పగించటం ఆనందదాయకం అని తెలిపారు. జీవితంలో గెలుపు ఓటములు సహజం కానీ బూడి అన్న ప్రజాక్షేత్రంలో ప్రజల మనస్సులో ఎల్లప్పుడూ కొలువై ఉంటారని సర్పంచ్ దొరబాబు వ్యాఖ్యానించారు.

## ట్రావెల్ ఐక్యూ... వరుసగా ఆరోసారి అవార్డు

7వ పేజీ తరువాయి..

టూరిజం అవార్డుల్లో భాగంగా ఉత్తమ ఆపరేటర్గా ట్రావెల్ ఇప్పటికే ఐదుసార్లు అందుకుంది. ఈఏడు కూడా ఉత్తమ సేవాలకు గానూ మరో సారి అవార్డు సాధించింది. ఈసందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబుచేతుల మీదుగా ట్రావెల్ ఐక్యూఎండీ ఉషా ప్రియ కొడాలి ఉత్తమ ట్రావెల్ ఆపరేటర్ అవార్డు అందుకున్నారు. తామందిస్తున్న సేవల్ని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించడంపైనా ఉషా ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విశాఖ, విజయవాడ, నుంచి తాముసేవలందిస్తున్నా మని దేశ ప్రపంచ వ్యాప్తంగా టూరిజం ఆపరేటర్లతో సమన్వయం చేసుకుంటూ తమ ఖాతాదార్లకు ఉత్తమ సేవల్ని అందిస్తామని ఉషా వివరించారు. త్వరలో తిరుపతిలో కూడా కార్యాలయాన్ని ప్రారంభించి కార్యకలాపాల్ని మరింత విస్తృతం చేస్తామని చెప్పారు.

## రెచ్చిపోతున్న ఆకతాయిలు

7వ పేజీ తరువాయి..

7వ వార్డు ట్రైలర్స్ కాలనీ, శ్యామ్నగర్ మధ్యలో కొందరు ఆకతాయిలు గుం పులు గుంపులుగా ఏర్పడి మద్యం మత్తులో మహిళలను కించపరచే చేష్టలు చేస్తూ కనీసం పోలీసులంటే భయ లేకుండా ప్రవర్తిస్తున్నారు. గతంఒ వీరిపై పలు ఫిర్యాదులుఅందినా అప్పటి పిఎంపాలెం సీఐ రామకృష్ణ సదరు జులాయి గ్యాంగ్పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలు శృతిమించుతున్నాయి. రపతిరోజు ఉదయం 6 గంటల నుండి ఈ గ్యాంగ్ ట్రైలర్స్ కాలనీ, శ్యామ్ నగర్కాలనీల మధ్య ఉన్న రోడ్డును స్థావరంగా చేసుని అటుగా వెల్తున్న మహిళలను, యువతులను టీజ్ చేస్తూ ఉండడం వీళ్ళకు పరిపాటిగా మారింది. అలాగే ఈ రౌడీ,జులాయిగ్యాంగ్లు మద్యం గంజాయి సేవిస్తూ ఆ మత్తులో గొడవలు పడుతూ శాంతిభద్రతలు విఘాతం కల్పిస్తున్నారు. భాధత మహిళలు ధైర్యం చేసుకుని పోలీసులకు ఫిర్యాదుచేద్దామని ప్రయత్నిస్తే సదరు ఆకతాయి గ్యాంగ్ నుండి ఏమైనా ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందేమోనన్న భయంతో మన్నికుండిపోతున్నారు. మహిళలు,యవతుల భయాన్ని ఆసరాగా తీసుకొన్న సదరు ఆకతాయి, జులాయి బృందాలుపేట్రేగిపోతున్నారు. నగరంలో ఇలాంటి ఘటనలు చాలా సర్వసాధారణంగా మారిపోయినప్పటికి పిఎంపాలెం పోలీస్స్టేషన్ పరిధిలోని ట్రైలర్స్ కోలనీ, శ్యామ్నగర్ ప్రాంతల్లో ఆకతాయి ముఠా చేస్తున్న ఆగడాలుమాత్రం హద్దులు దాటుతున్నాయి. సదరుగ్యాంగ్పై పోలీసులకు ఫిర్యాదు అందినా వారి వెను ఉండే శక్తులు వారిని పోటీసుల నుండి ఎప్పటికప్పుడు రక్షించడం వల్లే వారి ఆగడాలు పెరిగిపోతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు.

### -పట్టించుకోని ఆకతాయిలు

పిఎం పాలెం పోలీస్స్టేషన్ పరిధిలో ఆకతాయి, రౌడీ, జులాయి గ్యాంగ్లపై పోలీసులు దృష్టిపెట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో రక్షక్, బ్లూకోట్స్, డికోల్ట్స్ పేరుతో కానిస్టేఉల్, హోంగారుడ ఒకబ్యాచ్గా వీధుల్లోను, రద్దీ ప్రాంతాల్లోను గస్తీ తిరగేవారు, ఎవరైనా ఆకతాయిలుహడావిడి చేస్తున్నా, అనుమానితులు కనిపించినా స్టేషన్కు తీసుకువెళ్ళి విచారించేవారు. వారి కుటుంబ సభ్యుల పూచీకత్తుతో విడిచి పెట్టేవారు. దీనివల్ల వీధుల్లో ఆకతాయిల ఉనికి అంతగా ఉండేదికాదు. కానీ ప్రపస్తుతం గస్తీ బృందాల ఉనికే అంతంత మాత్రంగా ఉంది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు అప్రమత్తమై ఆకతాయిలపై దృష్టిసారించకపోతే శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది. అలాగే మహిళలకు భద్రత లేకుండా పోతుంది. వంగలపూడి అనిత రాష్ట్ర హోం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆకతాయిలపై ఉక్కుపాదం మోపుతామని స్టేట్మెంట్ ఇచ్చారు. గుంపులు గుంపులుగా ఉన్న వారిని కూడా వదిలేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.కానీ ఇప్పటి వరకు ఆకతాయి గ్యాంగ్లపై చర్యలు చేపట్టిన దాఖలాలులేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆకతాయి గ్యాంగులపై కొరడా ఝులిపించాలని విశాఖ పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.







# ప్రజలను మభ్యపెట్టడంలో చంద్రబాబుకు సాటిలేరు

### ధరలు పెరగడంతో ప్రజలు బ్రతుకే కష్టంగా మారింది -స్వామివారి లడ్డూ విషయాన్ని సీబిఐ ద్వారా విచారణ జరపాలి -సిట్పై తమకు నమ్మకం లేదు -పవిత్రమైన తిరుపతిలో 264 మధ్యం దుఖాణాలా : మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమ oత్రి నారాచంద్రబాబునాయుడు ఒక రాజకీయ జాదు అని ఉన్నది లేనట్లుగా ,లేనిది ఉన్నట్లుగా సృష్టించడంతో చాలా ఆరితేరిన వ్యక్తి అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆదివారం బీచ్రోడ్డులో గల ఎమ్మెల్సీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ నెయ్యి వాడారని ఆరోపింస్తూన్నా చంద్రబాబు పాఠశాల హాస్టల్లో పిల్లలు ఫుడ్ పాయిజన్ అయి ఉత్తరాంధ్రలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని వారు గుర్తు చేశారు. గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో కెమెరా పెట్టిన విషయాన్ని ప్రక్కతోవ పట్టించి అక్కడ వారిని బయబ్రాంతులకు గురి చేసి ఏమీ లేదని ప్రకటించారని ఆయన తెలిపారు. విజయవాడ వరదల విషయంలో ప్రభుత్వ అధికారులు ముందుగా హెచ్చరించినా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. విశాఖ స్టీల్ప్లాంట్ లో కాంట్రాక్టు ఉద్యోగస్తులను ఉన్న ఫలంగా ఆగిపోమని చెప్పడం ఎంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రనికి మంచి చేసే కార్యక్రమాలు చెయ్యాలని ఆయన సూచించారు. ప్లాంట్ ఉదో ్యగస్తులు భయాందోళనకు గురౌతున్నారని స్ధానిక ఎమ్మెల్యే రాజకీయలు చేస్తున్నారని ,ముఖ్యమంత్రి కుమారుడు మంత్రి నారాలోకేష్ ఈ మధ్యకాలంలో నగరానికి వచ్చినప్పుడు ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని చెప్పారని ఆయన గుర్తు చేశారు. విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే కేంద్రంలో బీజేపీకి టీడీపీ ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకుంటామని హెచ్చరిస్తే ప్లాంట్ పై ఒక సరైన నిర్ణయం దొరుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇన్ని సమస్యలు ఉంటే నెయ్యి కల్తీ జరిగిందని జరిగి రెండు నెలల తరువాత వాటిని ఇప్పుడు చెప్పడం ఎమిటో అని ఆయన ప్రశ్నించారు. నెయ్యి కల్తీ పై ప్రభుత్వం సీబిఐ దర్యాప్తు ఎందుకు చేయ్యటం లేదని తమకు సిట్ పై నమ్మకం లేదని ఆయన చెప్పారు. అసలు ప్రజలు ఈ లడ్డూ వ్యవహారంపై ఒక స్వచ్చత కావాలని కోరుకుంటున్నారని సీబిఐ తో విచారణ జరిగితే గాని నిజాలు బయటకు రావాలని ఆయన సూచించారు. తిరుపతి ,తిరుమల వాటి పవిత్రత అని చెప్పుతున్న చంద్రబాబు 264 మధ్యం దుఖాణాలు ఏవిధంగా తిరుపతిజిల్లాకు కేటాయించారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు చంద్రబాబు ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ముసలికన్నీళ్ళు కార్చారని ఇప్పుడు ధరలు అదుపు చేయటంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన దుయ్యబట్టారు. వ్యవసాయ శాఖ మంత్రి అధికారుల బదీలలో ఖాళీలేకుండా ఉన్నారని ఆయన ప్రజా సమస్యలు పట్టించుకోవటం లేదని ఆరోపించారు.

## విశాఖలో అంతర్జాతీయ షాపింగ్ మాల్ ..

### లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ ఆలీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

విశాఖలో అంతర్జాతీయస్థాయి షాపింగ్ మాల్ నిర్మిస్తామని లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ ఆలీ తెలిపారు. తమ సంస్థను ఏపీకి ఆహ్వానించినందుకు లులు సంస్థ ఛైర్మన్ యూసుఫ్ ఆలీ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుతో 18 ఏళ్ల అనుబంధం ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. ఆయనతో శనివారం జరిపిన చర్చలు ఫలిప్రదమయ్యాయని తెలియజేశారు. విశాఖలో అంతర్జాతీయస్థాయి షాపింగ్ మాల్ నిర్మిస్తామన్నారు. షాపింగ్ మాల్లో 8 స్క్రీన్లతో ఐమాక్స్ మల్టీప్లెక్స్ నిర్మిస్తామని విజయవాడ, తిరుపతి, హైపర్మార్ట్లు నిర్మిస్తామని వివరించారు. ఏపీలో ఆధునిక ఆహారశుద్ధి కేంద్రాలు, లాజిస్టిక్ హబ్లు నిర్మించాలని అనుకుంటున్నాట్లు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# బ్రహ్మాండం వైశాఖీ నృత్యోత్సవం

### మోహినీయట్టం, పైకా ప్రదర్శనలు కనువిందు -మాధవపెద్ది మూర్తికి వైశాఖి జతీయప్రతిభా పురస్కారం

జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



నాట్య ప్రదర్శనలురబహ్మాండంగా సాగాయి. భారతీయ సంప్రదాయనృత్యాలకు నగరం ఛ్రహ్మారథంపట్టింది. నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి (ఎన్ఎండిఎ) వ్యవస్థాపక అధ్యక్ష/డు బిఆర్ విక్రమ్ కుమార్గౌడ్ ఆధ్వర్యంలో మూడో రోజు నృత్యోత్సవాన్ని ఆదాయపన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ రవిశంకర్నారాయణ ప్రారంభించారు. మద్దిలపాలెం కళాభారతిలో జరుగుతున్న వెశాఖి నృత్యోత్సవ్ మూడోరోజు చివరి కార్యక్రమంగా ఆదివారం సాయంత్రం కూచిపూడి, మహ్యారీ, మోహినీ, ఒడిషాకు చెందిన పైకా జానదనృత్యం దేనికదే ప్రేక్షకులను రసాస్వాదం పంచింది. ఏటా సెప్టెంబర్లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అఖిల భారత శా స్త్రీయ నృత్యోత్సవాల 16వ సంపుటి తన విశిష్తను చాటుకుంది. ప్రియ అతిధి సూదగానిరవిశంకర్ నారాయణ్, ఫెస్టివ్ డైరెక్టర్ బిఆర్ విక్రమ్కుమార్(గౌడ్) ఇతర నిర్వాహకులు, కళాకారులు జ్యోతి ప్రదీపనంచేసి లాంఛనంగా మూడోరోజు ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. చెన్నైకి చెందిన ప్రముఖకూచిపూడి నాట్య నిపుణుడు, మాధవపెద్దిమూర్తి తన బృందంతో కలసి కనువిందైన కూచిపూడి నాట్యాంశాలను శాస్త్రోక్తంగా ప్రదర్శించి రసహృదయాలను దోచింది. ఆ తర్వాత ఒడిషాకు చెందిన రూపశ్రీ మొహపాత్ర బృందం ఆ ప్రాంతపు సంప్రదాయ జానపద నృత్యం మోహరీప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. మూడో ప్రధానాంశంగా కేరళకు చెందిన నాట్యశ్రీ బిరుదాంకితురాలు చిత్రాసుకుమార చేసిన మోహినీ యాట్టం ప్రేక్షక మనోఫకాలపై చెరగని ముద్రలు వేసింది. విశేష సంఖ్యలో హాజైన ప్రేక్షకులతో ఆడిటోరియం ఇటీవల ఇలా కిటకిటలాడటం తాము ఎప్పుడూ చూడలేదని పలువురు వక్తలు ప్రస్తావించారు.

# జీవితాంతం రక్తదానం చేయడమే జీవిత లక్ష్యం

### 125 సార్లు రక్తదానం -రక్తదానంతోపాటు అవయవదానంకు అంగీకారపత్రం సమర్పణ -నిండుగర్భిణికి రక్తదానం చేయడంతో వారి సంతోషం పట్టలేనిది -అభినందనలే నాకు రక్తదానానికి స్ఫూర్తి -జీవితాంతం రక్తదానం చేయడమే జీవిత లక్ష్యం



జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఎంతో మందికి రక్తదానం చేసి ప్రాణాలుకాపాడేందుకు ముందుకువచ్చి సుమారు 1500 మంది చేత రక్తదానం చేయించడం, తాను స్వంతంగా 125సార్లు రక్తదానం చేయడంతో ఆయనకు రక్తదానం చేయడం ఒక హాబీగా చేసుకున్నారు. అంతేకాకుండా ఎన్నో సేవా సంస్థలు, నేను పనిచేసిన కంపెనీ సంస్ధ ల నుండి ఉద్యోగస్తులు నుంచి రక్తదానం , అవయవదానంఆలు నిర్వహిస్తు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వంకాయల సుబ్బారావు, పార్వతమ్మల ద్వితీయపుత్రుడు వంకాయల జవహర్ రక్తదాతలకు ఆదర్శప్రాయుడుగా నిలిచారు. ఆయన ఆర్కె టౌన్షిప్ గ్రూప్ మేనేజర్ లైజన్గా పనిచేస్తున్నారు. ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ లిమిటెడ్ లైఫ్ మెంబర్గానున, ఆర్యవైశ్యయువజన సంఘం లైఫ్ బెంబర్గా నేటికి 125 సార్లు స్వచ్ఛంద రక్తదానం చేసారు. 2020 వాసవి వైజాగ్క్యాపిటల్ కపుల్స్క్లబ్లో చార్టర్ ప్రెసిడెంట్గా నియమితులయ్యారు. 2021 జోన్ ఛైర్మన్గా, 2022 రీజినల్ ఛైర్మన్, 2023 వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్గా, వాసవిక్లబ్ జిల్లా పిఆర్ఒగా 2024 పదవి భాధ్యతలు చేపట్టారు. ఆయన పుట్టినరోజు ప్రేమసమాజంలో, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల్లో బట్టలు, పండ్లు,స్వీట్లు.నగదు ఇవ్వడం ఒక అలవాటుగా చేసుకున్నారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్ కలాం పత్రికా ప్రకటన ద్వారా ఇచ్చిన సందేశం కోసం ఆయన స్ఫూర్తిగా నిలిచారు. ఆయన ఆదేశాలను అనుసరిస్తూ నేను సైతం మరణానంతరం నేత్రదానంచేయడానికి అంగీకరిస్తూ ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో నా కుటుంబసభ్యులంతా అంగీకార పత్రం సమర్పించారు. మా ఆఖరి శ్వాసలో మా శరీరంలో అవయవాలు అన్ని దానంచేయడానికి, మరొకరికి ఉపయోగని మిత్తంఆంధ్రా మెడికల్ కాలేజికి భోధన, పరిశోధన నిమిత్తం ఉపయోగించడానికి నేను, నా భార్య మరణానంతరం అవయవాలన్నీ దానం చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని అంగీకారపత్రం సమర్పించామన్నారు. స్వచ్ఛంద రక్తదానం చేయడానికి గల రెండు యాధృచ్చిక సంఘటనలు: అవి ఒకరోజు ఉదయం అంట 1990 సంవత్సరం జూన్నెల ఒక కానిస్టేబుల్ భార్య నిండు గర్భినీ ఆమె బాత్రూమ్లో జారి పడిపోయింది. అప్పుడు ఆమెకు రక్తప్రసరణ బాగా పోయింది. ఆ సమయంలో ఆ కుటుంబ సభ్యులు ఓపాజిటివ్ గ్రూప్ రక్తం గురించి ఆందోళన చెందుతున్నారు. రక్తదానం చేయమని అందర్నీ అడుగుతున్నారు. ఆ సమయంలో నేను,మరికొందరు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నాం. నాకు రక్తదనంపై అవగాహన లేని సమయంలో ఒక డాక్టర్ని సంప్రదించి రక్తదానం గురించి కొంత తెల్సుకుని ఆమెకు రక్తదానం చేయడానికి సిద్ధపడ్డానన్నారు. అప్పుడు ఆ కుటుంబ సభ్యులు రక్తపరీక్ష చేయించి నా నుండి రక్తం సేకరించారు. అప్పుడు ఆమె కోలుకున్నారు. ఆ కుటుంబసభ్యులు ఎంతగానో అభినందించారు. వారి అభినందనలే నన్ను తృప్తిపరచి నన్ను చైతన్యవంతం చేసింది. అలాంటి సంఘటనలు మరెన్నో ఉన్నాయని జవహర్ తెలిపారు. నేను 1990 సంవత్సరం నుండి 2024 వరకు 121 సార్లు స్వచ్ఛందంగా 'రక్తదానం' చేసానన్నారు. ప్రతి ఏడాది సంవతసరానికి 3 , లేదా నాలుగుసార్లు రక్తదానం చేసాను, అందుకుగాను వివిధసంస్థలు నాకు అవార్డులు ప్రకటించాయి, వాటిలో కొన్ని... విశాఖరత్న కళాపరిషత్ వారు 'విశాఖరత్న' అవార్డు, స్వయం శక్తి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారుఅనకాపల్లిలో 'ప్రాణదాత' అవార్డును 29.4.2005లో ఇచ్చారు. వరల్డ్ టైగర్స నందమూరి చారిటబుల్ ట్రస్టువారు 'ఆదర్శ రక్తదాత అవార్డు' 11.12.2005లో ఇచ్చారు. అలా సుమారు 14 సంస్థలు నాకు అవార్డులిచ్చి మరింత మందికి రక్తదానం చేసేందుకు ప్రోత్సహిస్తున్నారని జవహర్ సంతోషాన్ని వ్యక్తం చేసారు. నా లక్ష్యం నా జీవితం సహకరించినంత వరకు రక్తదానం చేయాలనేది నా అభిప్రాయం. 'అన్ని దానాలుకన్నా రక్తదానం మిన్న' ఈ రక్తదానం సాధారణ దానం కాదు ఇది ఒక మనిషిని బ్రతికించడం అనేది అని ప్రతి ఒక్కరు గుర్తించాలని రక్తదాత జవహర్ విజ్ఞప్తిచేసారు.

## ఉత్తమ పౌరులను అందించడంలో


విశాఖపట్నం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

దేశ గతిని మార్చే శక్తి టీచర్లకు మాత్రమే ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ డాక్టర్ వై వి ఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ టీచర్ అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మంచి పౌరులను అందించడంలో టీచర్లదే కీలక పాత్ర అన్నారు మంచి విద దొరకుతుందనే నమ్మకంతో తాహతుకు మించినప్పటికీ తల్లిదండ్రులు పిల్లల్ని ప్రైవేట్ స్కూల్స్ లో చేరుస్తున్నారని వార ఆశలు ఆకాంక్షలు నెనవేర్చేలా పనిచేయాలని సూచించారు. స్టూడెంట్ టీచర్ బుక్ పెన్కు ప్రపంచానిన మార్చగల శక్తి వుందని చెప్పారు. విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని 2014-19లో తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఏడాదికి రూ.28వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఒకప్పుడు బతకలేక బడి పంతులు అనేవారిని ఇప్పుడు బతుకు దారి చూపించేవాడు బడి పంతులనిపేర్కొన్నారు. ఉత్తమ టీచర్ల అవార్డులు అందుకున్న టీచర్లకు అభినందనలుతెలియజేశారు. నన్నయ్య యూనివర్సిటీ మాజీ వీసీ ముర్రు ముత్యాలనాయుడు మాట్లాడుతూ టీచర్స్డే సెప్టెంబర్ 5నుంచి వరల్డ్ టీచర్స్ డే అక్టోబర్ 5వ తేదీ మధ్యలో సంబరాలు జరుపుకోవాలన్నారు. ఈకార క్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే విజయ్కుమార్


7వ పేజీ తరువాయి..

ప్రయత్నాలు చేసినప్పటికీ వారంతా ఓడిపోయారు. అదే మాదిరిగా గత పాలకులు కలియుగ ప్రత్యక్ష దేవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి నైపేద్యం తయారీలో అపచారాన్ని తలపట్టిఅతిపెద్ద తప్పు చేశారు. ఈ తప్పుకు ప్రాయశ్చిత్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్కళ్యాణ్ 11రోజులపాటు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మూడు రోజులు పాటు దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేమాదిరగా ఎలమంచిలి నియోజకవర్ధం ప్రజలంతా ఈ మూడు రోజులు పాటు వైష్ణవ దేవాలయాల నందు ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. ఆయనతో పాటుగా నియోజకవర్గం లోని వివిద నాయకులు దీక్ష చేపట్టడం జరిగింది.

















# మనసున్న మారాజు.. పేదల పాలిట రారాజు బూడి..



## అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షునిగా బూడి నియామకం -అభినందించిన లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు

అనకాపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షునిగా బూడి ముత్యాలనాయుడు ని ఇటీవలే పార్టీ నియమించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైసీపీ కార్యకర్తలు అనందం వ్యాక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు కోరువాడ ఎంపీటీసీ అచ్చిబాబు వారాడ సర్పంచ్ వెంటరావు, పింద్రంగి ఎంపీటీసీ గోపి, కొంతమంది యువ నాయకులు మర్యాదపూర్వకంగా బూడి ముత్యాలనాయుడుని కలిసి అభినందనలు తెలిపారు. తమ మిగతా 6లో

## ఉక్కు నూతన సిఎండీగా అజిత్ కుమార్ సక్సేనా

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ ఉక్కు కర్మాగారం) నూతన ఛైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ (అడిషనల్ ఛార్జ్)గా మెయిల్ సంస్థ సిఎండి గా ఉన్న మంత్రిత్వ శాఖ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. తరువాతి సిఎండీ ని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడే వరకూ సక్సేనా సీఎంగా ఉంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా గతంలో అతుల్ భట్ ఉక్కు సిఎండీ గా పనిచేస్తున్న సమయంలో ఈ నెల 9వ తేదీన ఆయనను మిగతా 2 నెలల సర్వీస్ కాలానికి సెలవుపై పంపిస్తూ ప్రస్తుతం ఉక్కు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) గా పనిచేస్తున్న అరుణ్‌కాంతి బాగ్చిని సిఎండి (అడిషనల్ ఛార్జ్) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేవలం 20 రోజుల వ్యవధిలోనే బాగ్చి స్థానంలో అజిత్ కుమార్ సక్సేనాను సిఎండిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడడం విశేషం, కాగా అజిత్ కుమార్ సక్సేనా గతంలో విశాఖ ఉక్కు డైరెక్టర్ (ఆపరేషన్స్) గా పనిచేస్తూ మెయిల్ సిఎండి గా వెళ్లారు. కాగా విశాఖ ఉక్కు నూతన సీఎండిగా ఎస్.శక్తిమణి ఇప్పటికే సెలెక్ట్ అయ్యారు. గత సిఎండి అతుల్ భట్ ఉద్యోగ కాలం నవంబర్ నెలాఖరు వరకూ ఉంది. అంతవరకూ అజిత్ కుమార్ సక్సేనా సిఎండి (అడిషనల్ ఛార్జ్) గా వ్యవహరిస్తారు.

## ఆనాటి పాలకులు.. నేటి పాలకులు

# హామీలు మరిచారు

ఉపాధి జోలికొస్తే ఖబడ్దార్.. సిఐటియూ ప్రధాన కార్యదర్శి నర్సిగరావు 9లో



## బోటు ప్రమాద బాధితులను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి వేటకు వెళ్ళి ఆదివారం తెల్లవారు జామున 4టంటల సమయంలో పూడిమడక సమీపంలో ఇండి ఏపీ వి5, ఎంఎం-294 గల బోటు అగ్నికి ఆహుతై, దగ్ధమైన సంఘట తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు బాధితులను కలిసి వారిని ప్రభుత్వం నుంచి సహాకారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలో పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో 37వార్డు అధ్యక్షులు మత్స్యకార నాయకులు రవి, బోటు ఓనర్, బడే సూర్యానారాయణ, తోటయ్య మసేనమ్మ పాల్గొన్నారు.

## బూడికి అధ్యక్ష పదవితో పార్టీకి పూర్వ వైభవం

### బూడికి అభినందనలు తెలిపిన దొరబాబు

అనకాపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షునిగా నియమించబబడిన సందర్భంగా లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు మని కొందరు నాయకులు ఆదివారం ఆయనను కలిసి అభినందించారు. ఈసందర్భంగా దొరబాబు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షునిగా బూడి ముత్యాలనాయుడు పార్టీ అధినేత జగన్ నియమించడం సరైన నిర్ణయమని అన్నారు. బూడి నాయకత్వంలో మళ్లీ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు. మాడుగుల నియోజకవర్గం మాత్రమే కాకుండా బూడి నియామకం పట్ల జిల్లా అంతరటా హార్షం వ్యకతం అవుతుందని అన్నారు. జీవి తంలో గెలుపు ఓటములు సహజమని బూడి అన్న ప్రజాక్షేత్రంలో ప్రజల మన సులో ఎల్లప్పుడూ ఉంటారని అన్నారు. కోరువాడ ఎంపీ టీసీ అచ్చిబాబు వారాడ సర్పంచ్ వెంకటరావు, పింద్రంగి ఎంపీటీసీ గోపి కొంతమంది నాయకులు అభినందనలు తెలిపారు.

### సాగర తీరంలో నిర్వహించిన

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

### జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ



9లో

## అచ్చుతాపురంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్





ఎలమంచిలి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్దిగాంచిన తిరుమల తిరుపతి దేవస్దానం శ్రీవెంకటేశ్వరస్వామి వారి నైవేద్యం లడ్డు ప్రసాదం తయారీ నందు అపచారం జరిగిన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ 11రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం నందు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నందు దీక్ష చేపట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సనాతన ధర్మం ఈ ప్రపంచానికే ఓ దిక్సూచి ఈ దేశాన్ని దోచుకోవాలని సనాతన ధరా ‌్మన్ని పాడు చేయాలని అనేక దేశస్తులు ఎన్నో మిగతా 6లో

### ఉత్తమ పౌరులను అందించడంలో

## టీచర్లదే కీలకపాత్ర

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



6లో

## ట్రావెల్ ఐక్యూ... వరుసగా ఆరోసారీ అవార్డు

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు -ఐక్యూ సంస్థ ఎండి ఉషాప్రియ కొడాలి



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ట్రావెల్ ఐక్యూ అనే సంస్థ విజయ వంతమైన జర్నీ చేస్తోంది ఆ సేవలే ఆ సంస్థకు వరుసగా ఆరో సారీ2 టూరిజం అవార్డును తెచ్చిపెట్టింది టూరిస్టులు, యాత్రి కులకు ట్రావెల్ గైడ్‌గా వ్యవహరిస్తూ వారికి ఆయా చోట్ల అవసరమైన సేవల్ని అందిస్తూ వారి ఆభిమానాన్ని చూరగొన్న సంస్థ విశాఖ లోని ట్రావెల్ ఐక్యూసంస్థ 2011లో చిన్న స్థాయిలో కార్యకలాపాల్ని ప్రారంబించిన అనితి కాలంలోనే పలువురి అభిమానాన్ని చురగోంది ఈక్రమంలో ఏపీ ప్రభుత్వం ఏటా అందజేసే మిగతా 6లో

## పాన్‌షాపుల్లో గంజాయి చాకెట్లు



### నిందితుడి ఆట కట్టించిన విశాఖ పోలీసులు -133 గంజాయి చాక్లెట్టు స్వాధీనం

విశాఖక్రైమ్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గంజాయి ప్రస్తుతం చాపకింద నీరులా వేగంగా విస్తరిస్తున్న మత్తు పదార్ధం పోలీసులు ఎప్పటికప్పుడు వీటిని సరఫరా పోలీసులు ఎప్పటికప్పుడు వీటిని సరఫరా చేసే ముఠాల ఆట కట్టిస్తున్నా ఏదో ఒకదారిలో సమాజంలో అది చిచ్చురేపుతూనే ఉంది దీని బారిన పడి ఎంతోమంది యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటుంటే ఇప్పుడు ఈ ముఠాలు చిన్న పిల్లలను లక్ష ‌్యంగా చేసుకుంటున్నాయి. గంజాయి కలిపిన చాకెట్లు అందిస్తూ వారి ఆరోగ్యలతో చెలగాటం ఆడుతున్నాయి. విశాఖ నగరంలో గంజాయి సరఫరాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతునా ‌్న వాటి విక్రయాలు మాత్రం ఆగడం లేదు ఇటీవల కాలలో చాకెట్లు రూపంలో గంజాయిని విక్రమిస్తూ స్మగ్లర్లు యువకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రాంతి ధియోటర్ ఎదురుగా వున్న పాన్ షాప్‌లో విక్రయిస్తున్న 133గంజాయి చాక్లెట్లు (660గ్రాములు) ను విశాఖ నగర పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. నిందితుడు మనోజ్ కుమార్ చౌదరి ని అరెస్టు చేసి అతనిపై ఎన్డిపి ఎస్ యాక్ట్ ప్రకారం 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. గంజాయి చాక్లెట్టను విక్రమి స్తున్న నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ వారి సిబ్బందిని నగ పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అభినందించారు.



# రెచ్చిపోతున్న ఆకతాయిలు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

నగరంలో ఆకతాయిల ఆగడాలు ఇటీవల కాలంలో మరీ పెరిగి పోయాయి. గ్యాంగ్ లుగా ఏర్పడి వీధుల్లో హాల్‌చల్ చేస్తున్నారు. కొందరు గుంపులు గుంపులుగా ఏర్పడి మద్యం మత్తులో రోడ్డుపై వచ్చి పోయేవారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. పగలు, రాత్రి తేడాలేకుండా వీధుల్లోబైక్‌లతో భారీ హారన్‌సచేస్తూ తిరుగుతూ స్థానికులను భయాందోళనకుగురి చేస్తున్నారు. ముఖ్యంగా పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని జివిఎంసి, మిగతా 6లో

మద్యం మత్తులో గుంపులుగా వీధుల్లో వీరంగం -అటుగా మహిళలు, యువతులు ప్రయాణించాలంటే బెంబేలు -పగలూ, రాత్రి తేడా లేకుండా బైక్‌లపై హాల్‌చల్ -పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పేట్రేగుతున్న జులాయిలు -పోలీస్‌కమిషనర్ శంకబ్రత దృష్టి సారించాల్సిందే

# డుంబ్రిగుడలో భారీ వర్షం



డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

మండలంలోని ఆదివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి రోడ్లంతా జలమయమై గ్రామంలో డ్రైనేజీ కలువలు నిండిపోయి కొని చోట్ల డ్రైనేజీ కలవలేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లల్లో చొరబడి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద నీరు పిల్లల చొరబడుతుందని గతంలో అనేకసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలో విఫలమవుతున్నారని గిరిజనులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి డుంబ్రిగుడ గ్రామంలో డ్రైనేజీలు ఏర్పాటు చేసి వరద నీరు గ్రామాల్లో చొరబడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు గిరిజనులు వాపోతున్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు

డుంబ్రిగుడ ఎస్ ఐ పాపి నాయుడు

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో గత ఏడాది గంజాయి పండిస్తున్న ప్రదేశాల్లో ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం రాయప్రాంతల్లో డ్రోన్ల సహాయంతో ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని ఎస్ ఐ పాపి నాయుడు అన్నారు. ఆయా ప్రాంతాల్లో గట్టినిగా ఏర్పాటు చేస్తున్నామని గంజాయి పండించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. గంజాయి పండిస్తున్న ప్రదేశాల్లో డ్రోన్లు సాయంతో నిగా ఉంచుతున్నామని గంజాయి పండిస్తున్నట్లు సమాచారం వస్తే వారిపై చర్యలు తప్పవని అయినా అన్నారు.

# బడినెలలో అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలి

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



మండలంలోని పరమ పంచాయతీ బడిమెల గ్రామంలో అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కుమారి, పోతురాజు, సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అనంతరం బడిమెల గ్రామంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 110 కుటుంబాలు 470 మంది జనాభా ఉన్న గ్రామంలో ప్రీస్కూల్ చిన్నారులు సుమారు 70 మంది ఉన్నారు . అని అంగన్వాడి కేంద్రం లేకపోవడంతో నంది వలస గ్రామం నుంచి ఫీడింగ్ అందజేస్తున్నారని అన్నారు. తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# అటు నుండి ఇటు... ఇటు నుండి అటు ...!

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు...!

కొయ్యూరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



తాజాగా జరిగిన బదిలీల్లో భాగంగా ఇంతవరకు మండలంలో పనిచేసిన పలువురు పంచాయతీ కార్యదర్శులు వేరే మండలాలకు బదిలీ కాగా, వేరే మండలాలకు చెందిన కార్యదర్శులు మండలానికి, అలాగే కొంతమంది మండలంలోని ఒక పంచాయతీ నుంచి మరో పంచాయతీకి బదిలీ అయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. రూడకోట( పెదబయలు) కార్యదర్శి కె కామేశ్వరరావు మండలంలోని బాలారం పంచాయతీకి,టీ జగ్గంపేట ( కోటవురట్ల ) కార్యదర్శి సంతోష్ లక్ష్మి బట్టబనుకులకు, సైతారుపేట( రాయవరం) కార్యదర్శి లీలా కృష్ణ బూదరాళ్ల కు, శృంగవరం( నాతవరం ) కార్యదర్శి కవిత రాణి చీడిపాలెం కార్యదర్శిగా, బయ్యవరం( మాకవరపాలెం) కార్యదర్శి బాబురావు మండలంలోని కంటారం పంచాయతీకి, లింగేటి( పెదబయలు) కార్యదర్శి సత్యనారాయణ కొమ్మిక పంచాయతీకి, లింగలదొరపాలెం( గొలుగొండ ) కార్యదర్శి పోలిరెడ్డి శ్రీను కొండ గోకిరి పంచాయతీకి, తురంగలపాలెం( ఎలమంచిలి ) కార్యదర్శి కె.శివశంకర్ ఎం.మాకవరం పంచాయతీకి, అమలాపురం( నక్కపల్లి) కార్యదర్శి కే సత్యం నడింపాలెంనకు , అలాగే మల్లవరం (మాకవరపాలెం)కార్యదర్శి జి అప్పారావు నల్లగొండకు , వైడిపేట( నాతవరం ) కార్యదర్శి పి రమణ పి. మాకవరం పంచాయతీకి, సుంకాపూర్( కోటవురట్ల) కార్యదర్శి మౌనిక కమల రాజేంద్రపాలెం పంచాయతీకి, చమ్మచింత( నాతవరం) కార్యదర్శి శివ మండలంలోని రేవళ్ల పంచాయతీకి,, గాలగండ(పెదబయలు)కార్యదర్శి సిహెచ్ రాజు శరభన్నపాలెంనకు, భీమబోయినపాలెం( మాకవరపాలెం) కార్యదర్శి పి.లోవకుమారి మండలంలోని వెలగలపాలెం పంచాయితీకి బదిలీపైరాగా, ఇక మండలంలోని బట్టబనుకుల పంచాయతీ కార్యదర్శి ప్రసన్న ఎర్రబొమ్మల(చింతపల్లి) పంచాయతీకి, నడింపాలెం కార్యదర్శి జగదీష్ కిటుముల( చింతపల్లి) పంచాయతీకి, అలాగే పి.మాకవరం కార్యదర్శి ఎస్ పైడిరాజు కొమ్మంగి(చింతపల్లి) పంచాయతీకి, రత్నంపేట పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ గొందిపాకల( చింతపల్లి)కు బదిలీపై వెళ్లారు. ఇక మండలంలోని డౌనూరు కార్యదర్శి బుక్క సింహాచలం మండలంలోని రత్నంపేటకు, మండలంలోని ఎం భీమవరం కార్యదర్శి పి వరలక్ష్మి, మండలంలోని య. చీడి పాలెం పంచాయతీకి, బూదరాళ్ల సెక్రటరీ కె.శ్రీను కొత్త మల్లంపేట( గొలుగొండ), నల్లగొండ సెక్రటరీ ఎస్ఎస్ గౌరీ వరహాలు చీడిగుమ్మల( గొలుగొండ ), మాకవరం సెక్రటరీ కె.అరుణ జగ్గంపేట( రోలుగుంట ), బాలారం సెక్రెటరీ ఎస్. రవికుమార్ సరుగుడు ( నాతవరం ), కంటారం సెక్రటరీ కె.విజయ్ కుమార్ కొవ్వూరు( రోలుగుంట ), కొమ్మిక సెక్రటరీ ఆర్పి నాయుడు దేవవరం( నక్కపల్లి), కొండ గోకిరి సెక్రటరీ జి ధనలక్ష్మి కె.కోట్నాపల్లి (రావికమతం) బదిలీ అయినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

# ఆ రోడ్డు ప్రమాదాలకు ఇక 'అడ్డుకట్ట'...!

## చింతవానిపాలెం ఘాట్ లో 'కంచె' నిర్మించిన యువత



కొయ్యూరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

ఆ ఘాట్ రోడ్ లో తరచూ జరుగుతున్న ప్రమాదాలను చూసి చలించిన ఆ యువత ఎలాగైనా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని సొంత నిధులతో, శారీరక శ్రమతో కంచె నిర్మించిన అరుదైన సంఘటన ఇది. మండలంలోని కొయ్యూరు నుండి చింతమాను పాలెం మధ్య ఘాట్ రోడ్లో తరచూ ఒకే మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలు సంభవించి పలువురు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. రోడ్డు ప్రక్క రక్షణ గోడ లేకపోవడంతో వేగంగా వస్తున్న బైకులు, ఆటోలు డౌన్ కారణంగా పక్కనున్న లోయలోనికి దూసుకుపోవడంతోనే ప్రాణ నష్టం జరిగేది. ఇది గుర్తించిన కొయ్యూరుకు చెందిన యువత బచ్చల వీరబాబు, లాలం శేఖర్, కె.పడాల్, వి.అంజి, ఎం.వెంకటేష్, బి.రాజు, మల్లి తదితరులు సొంత ఖర్చు, శారీరక శ్రమ వెచ్చించి ఆదివారం సిమెంట్ పిల్లర్స్ నిర్మించారు. రేపో మాపో ఈ పిల్లర్స్ ఆధారంగా ఇనుప కంచె నిర్మించడానికి సమయత్తం అవుతున్నారు. ఆ యువత ఆలోచనకు, సేవా గుణానికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.

# రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరుకు కృషి చేస్తా: తాతయ్య బాబు

అనకాపల్లి, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త





రాష్ట్రంలో ఉన్న అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇల్లు ఇండ్ల స్థలాలు మంజూరుకు కృషి చేస్తానని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ,అనకాపల్లి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఎన్నికైన తాతయ్య బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన అనంతరం జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, రాష్ట్ర కమిటీ నాయకులు సిహెచ్ఎల్పి స్వామి , నాతోపాటు మాడుగుల ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు రామారావు, సత్యనారాయణ సభ్యులు సంయుక్తంగా కలిసి పాత్రికేయులకు ఇల్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ప్రభుత్వం రావడానికి రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులు పాత్ర అమోఘమని అంటూ జర్నలిస్టులకు ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత అప్పట్లో మాది అని చెప్పే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదే కోవలో ఉన్నారని తాతయ్య బాబు అన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గృహ నిర్మాణ శాఖామంత్రి ల తో మాట్లాడి అర్హత కలిగిన వారికి అందరికీ మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే నాయకత్వాన్ని తాతయ్య బాబు అభినందించారు. ఈ మేరకు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు జనసేన పార్టీ చోడవరం ఇంచార్జ్ వివిఎస్ఎన్ రాజు జర్నలిస్టులకు మద్దతు పలుకుతూ వారికి న్యాయం చేసేందుకు వారందరికీ ఇల్లు కట్టించి ఇచ్చేందుకు కృషి చేద్దామని తాతయ్య బాబుతో మాట్లాడారు. ఆయన కలిసి వారిలో మాడుగుల ప్రెస్ క్లబ్ మిత్రులతో పాటు జాతి కౌన్సిల్ సభ్యులు రామకోటి ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జగదీష్ లు ఉన్నారు.

# రైతు మేళాను సందర్శించిన బుద్ద



అనకాపల్లి, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

స్థానిక వివి రమణ రైతుభారతిలో జిల్లాలో గ్రామీణ ప్రాంత రైతులు తాము పండించిన పంటలను ప్రదర్శించి విక్రయించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన రైతు మేళాను ఆదివారం మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు సందర్శించారు. రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారు పండించిన పంటలు వివరాలు తెలుసుకొని వారి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ మేము పండించే పంటలు ఆర్గానిక్ ఎరువులు ఉపయోగించి నాణ్యమైన ఉత్పత్తులను చేస్తున్నామని, దళారీ వ్యవస్థ కు తావు లేకుండా చేస్తున్నామని తెలిపారు. రైతులు తాము ఉత్పత్తి చేస్తున్న పంటలను నాగ జగదీష్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా కేంద్ర అధ్యక్షులు రాపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హైవే రోడ్డులో ఘోర ప్రమాదం..!

## కారు బైకు ఢీ, ఇరువురు మృతి.... - లోయలోకి దూసుకెళ్లిన కారు

కొయ్యూరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త








ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మండలంలోని చింతాలమ్మ ఘాట్, రావణాపల్లి మధ్య హైవే రోడ్డు వద్దఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురెదురుగా వస్తున్న కారు, బైకు ఢీకొన్న ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, కారు పక్కనే ఉన్న లోయలోనికి దూసుకుపోవడంతో కారులోని వ్యక్తులు గాయాల పాలయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. కేడీపేటకు చెందిన సెల్ పాయింట్ రాజాకు చెందిన కారును, పాతూరు కు చెందిన సత్తిబాబు అనే వ్యక్తి మరి కొంతమందితో కలిపి చింతాలమ్మ గుడికి వస్తుండగా, అదే సమయంలో రాజేంద్రపాలెం నుండి బైకుపై రావణాపల్లి ఆశ్రమ పాఠశాలలోని తన కుమార్తెను ఇంటికి తీసుకువచ్చేందుకు వెళుతున్న అంబటి అప్పన్న, అదే బైకుపై మధ్యలో లిఫ్ట్ అడిగి ఎక్కిన నర్సీపట్నం దరి, ఎరకంపేటకు చెందిన యాదగిరి రాజబాబు అనే ఇరువురిని కారు బలంగా ఢీ కొట్టడంతో, బైకు వెనక కూర్చున్న యాదగిరి రాజబాబు 15 అడుగుల దూరం తూలిపోయి అక్కడికక్కడే మృతి చెందగా, బైకు నడుపుతున్న అంబటి అప్పన్న కాలు విరిగిపోవడంతో, 108 వాహనంపై కేడీపేట ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి నర్సీపట్నం తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ సంఘటనలో కారు లోయలోనికి దూసుకుపోవడంతో కారులోని వ్యక్తులు గాయాల పాలయ్యారు. అయితే ఈ ప్రమాదానికి కారు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమా? లేక మరొకటా? అనేది స్పష్టం కాలేదు. అయితే కారు డ్రైవర్ మద్యం సేవించి ఉండడంతో అతనిపై మృతుడు అంబటి అప్పన్న బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పోలీసులకు అప్పగించినట్టు తెలిసింది.కాగా ఈ సంఘటనపై కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే పీలాను సత్కరించిన మండల తెలుగుదేశం నాయకులు



కశింకోట సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ పీల గోవింద సత్యనారాయణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై అనకాపల్లి వచ్చిన సందర్భంగా కసింకోట మండల తెలుగుదేశం నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు పెంటకోట రాము, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాయల మురళి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, మండల నాయకులు వేగి వెంకటరావు, కాంద్రేగుల సతీష్, ద్వారపు రెడ్డి సత్తిబాబు, రసం పాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తాకాసి కృష్ణ, మల్ల లోవ కృష్ణ తదితరులు పీల గోవింద సత్యనారాయణకు పూలమాలవేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# మన ఇల్లు మన గౌరవం లబ్దిదారులకు అవగాహన

పాడేరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా గృహ లబ్ధిదారు ల్లో అవగాహన కల్పిస్తున్నామని దీనిపై అందరూ అవగాహన కలిగి ప్రభుత్వం లబ్ధిదారులకు కల్పిస్తున్న హౌసింగ్ స్కీములపై సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు పిలుపు నిచ్చారు. పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీలో పీ ఎం ఎ వై 2021-2022 పి ఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులు తో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్య క్రమం లో పాడేరు హౌసింగ్ ఏ ఈ టి.ఈశ్వరరాజు, సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ తౌకల ఈశ్వరరావు, టిడిపి మండల మహిళా అధ్యక్షులు ఎ.సుబ్బలక్ష్మి ,వార్డు మెంబర్ జి.కొండబాబు, పి.ఈశ్వరావు సచివాలయం సిబ్బంది,లబ్ధిదారులకు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో ఉన్న విద్యా సంస్థలలో నేలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ డిమాండ్:



పాడేరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విస్తృత సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె. కార్తీక్ శ్రీను ఆధ్వర్య%శీ%లో స్థానిక కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి విద్యా సంస్థలలో అనేక సమస్యలతో గిరిజన విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు. గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతుంది, అదేవిధంగా రోజు రోజుకు గిరిజన విద్యార్థుల మృత్యువాత పడుతున్నారు, సరైన పౌష్టికాహారం లేక విద్యార్థుల అనారోగ్యం గురై మృతి చెందుతున్నారు, అదేవిధంగా గిరిజన ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో, గురుకులాలలో హెల్త్ వాలంటీర్లు నియమించాలని, గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి విద్యా సంస్థలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, వెంటనే విడుదల చేయాలని, గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, ఐటీడీఏ చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. జీవన్ కృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న విద్యా సంస్థలలో స్థానికంగా ఉన్నటువంటి అధ్యాపకులను నియమించాలని నియమించాలని, జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలని, పై డిమాండ్ల పైన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ చర్చించిందని భవిష్యత్తులో విద్యార్థుల సమస్యల పైన పోరాటం చేస్తామని, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అధికారులు గానీ రాష్ట్ర ప్రభుత్వంగాన్ని నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా అనంతపురంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశలు 4నుంచి 7 వరకు జరుగుతుంది దీనిని జయప్రదం చేయాలనీ, ఈ సమావేశంలో విద్యార్థుల సమస్యలపై చర్చ జరుగుతుంది అన్నారు.భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం అదోలా ఉధృతం చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.చిన్నారావు,పి. సింహాద్రి, పి.అన్నబాబు,జ్యోతి, కాంచుల,ప్రసాద్, దిలీప్, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కశింకోట సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



మండలంలోని నర్సంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం సందడి చేసింది. 2011- 12 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నర్సింపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేదిక ఏర్పాటు చేసుకొని కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పేద, ధనిక, కుల మతాలు లేని ది ఒక స్నేహం ఒకటే అని అన్నారు. అనంతరం మధ్యాహ్నం విందు ఆరగించి తమ ఆటపాటలతో తమ ఆనందాలను పంచుకున్నారు.

# ఐసిడీఎస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులుగా అరుణలత

రాజవొమ్మంగి సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



ఐ. సి.డి.ఎస్ ఉద్యోగుల అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులుగా రాజవొమ్మంగి ప్రాజెక్టు కు చెందిన రాజవొమ్మంగి సెక్టార్ సూపర్ వైజర్ పుల్లి అరుణలతను ఎన్నుకొన్నారు. 28 తేదీన రంపచోడవరంలో ఐ.సి.డి.ఎస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీకాంత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి పి.ప్రకాష్ కుమారి అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. డివిజన్ అధ్యక్షులు గా అరుణలత, జిల్లా సెక్రటరీగా గొర్లె కుసుమ కుమారి( రంపచోడవరం), అసోషియేషన్ ప్రెసిడెంట్ గా చోడి రాఘవ, (రంపచోడవరం), కోశాధికారి గా వీకా జయలక్ష్మి (గంగవరం), ఆర్గనైజేషన్ సెక్రటరీగా కారం అమ్మాజీ (రంపచోడవరం), ఉపాధ్యక్షులుగా పల్లాల చిన్న సీత, (రంపచోడవరం), ఎన్. నాగజయలక్ష్మి, (రాజవొమ్మంగి), తీగల సత్యవతి, (గంగవరం), కురుపూడి సత్యనారాయణమ్మ, (మారేడుమిల్లి), జాయింట్ సెక్రెటరీ లుగా యాట్ల గౌతమి (రంపచోడవరం), యాట్ల రామలక్ష్మి, (రంపచోడవరం), కోసు పోతురాజు , (రంపచోడవరం), పెనుమల నాగలక్ష్మి, (ఎటపాక), పట్టాల సత్యవతి, (చింతూరు) లు ఎంపికైనారు. ఈసందర్భంగా ప్రకాష్ కుమారి మాట్లాడుతూ ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ల సమస్యలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో గల 26 జిల్లాల్లో సంఘాలతో రాష్ట్ర మహాసభకు నిర్వహించనున్నామని అన్నారు.

# నేడు దోనెలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

లాగరాయి పి.హెచ్.సి.పరిదిలో గల దోనెలపాలెం గ్రామంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరుగుతుందని డా.కె.ఉషశ్రీ , 104 డి.ఇ.ఓ శ్రీనివాస్ తెలిపారు.

# దసరా పూజలకు సిద్ధమవుతున్న దుర్గాదేవి ఆలయాలు





రాజవొమ్మంగి సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

వచ్చే నెల మూడో తేదీ నుండి 12 తేదీ వరకూ జరిగే దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మండలంలో గల దుర్గాదేవి ఆలయాలను కమిటీ సభ్యులు సిద్ధం చేస్తున్నారు. రాజవొమ్మంగి, శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, దూసరపాము, వట్టిగడ్డ, గింజర్తి, జడ్డంగి, ఏ.బి.కాలనీ, చికిలింత, చెరుకుంపాలెం, వైకుంటపురం గ్రామాల్లో గల దుర్గాదేవి ఆలయాలకు రంగులు వేసి శుభ్రం చేసి పూజలకు తయారైనాయి. విజయవాడలో పూజలు మాదిరిగా అమ్మవారిని అలంకరించి నైవేద్యాలను పెట్టి కొన్ని ఆలయాల్లో పూజలను చేస్తారు. అక్టోబరు 3తేదీన శ్రీ బాల త్రిపుర సుందరీదేవి, 4నశ్రీ గాయత్రీ అలంకారం, 5న శ్రీ అన్నపూర్ణాదేవి, 6న శ్రీలలితా త్రిపుర సుందరీదేవి, 7న శ్రీ మహాచండీదేవి, 8న శ్రీ మహాలక్ష్మి, 9న శ్రీ సరస్వతీదేవి, 10 న శ్రీ దుర్గాదేవి, 11న శ్రీ మహిషా సురమర్ధిని దేవి, 12న శ్రీ రాజరాజేశ్వరిదేవి అవతారాల్లో అమ్మవారికి పూజలను భక్తులు చేస్తారు. జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో ఉత్సవాలు పూర్తి అయ్యేవరకూ ప్రతీ రోజూ శాస్త్రోక్తంగా కుంకుమ పూజలు చేయడం జరుగుతుందని కాళ్ళకూరి వెంకట నాగలక్ష్మి తెలిపారు. ఆలయ శిఖరాన్ని కూడా వారి కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

# మానవ తప్పిదాల మూలంగానే దేశంలో విప్పత్తులు..

## అంతరాష్ట్ర వ్యవసాయ సదస్సులో వి.గాంధీబాబు

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



మానవ తప్పిదాల మూలంగానే దేశంలో విపత్తులు సంభవిస్తున్నాయని, దీన్ని ప్రతి పౌరుడు గుర్తించకుంటే, భావి తరాలకు పెను ప్రమాదం పొంచి ఉన్నట్లేనని, మాజీ బాలల హక్కుల కమిషన్ సభ్యులు,ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వి గాంధీ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఉస్మానియా యునివర్సిటీలో, జాతీయ స్థాయి వ్యవసాయ సంక్షోభం, వ్యవసాయ సంక్షోభం నేపధ్యంలో మహిళా రైతుల పై హింస అనే అంశం పై రెండు రోజులపాటు సదస్సు జరిగింది. సదస్సులో తెలంగాణ, మహారాష్ట్ర, పంజాబ్ మూడు రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివారం జరిగిన సదస్సు ముగింపు సభలో గాంధీబాబు మాట్లాడారు. ఏజెన్సీలోని ఆదివాసీ గిరిజనుల జీవన విధానం, వారి వ్యవసాయం పద్ధతులను ఆయన వెల్లడించారు. ఆదివాసీ ప్రాంతంలోను అతి వృష్టి, అనావృష్టి కారణంగా వ్యవసాయ కేలండర్ మారిపోతుందన్నారు. గిరిజన రైతులు సరైన సమయంలో విత్తనాలు వేయలేక, వేసిన పంటలకు సరైన సమయంలో వర్షాలు కురవక నానాటికి దిగుబడి తగ్గిపోతుందని,ఫలితంగా రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఈ పరిణామంతో వ్యవసాయ కూలీలు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పై కారణాలతో ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, పిల్ల, తల్లులు, కిశోర బాలికలు పోషకారాన్ని కోల్పోతున్నారు. తల్లీపిల్లల మరణాలు, మాల్ న్యూట్రిషన్ శాతం పెరగడం వలన అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయాల పై ఒక సమగ్ర స్టడీ జరగాలని గాంధీబాబు స్పష్టం చేశారు.

# రాజవొమ్మంగి పంచాయితీ వై.ఎస్. ఆర్.సి. పి.ఇన్ఛార్జిగా దుర్గాప్రసాద్

రాజవొమ్మంగి సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పంచాయితీ వై.ఎస్. ఆర్.సి. పి. పార్టీ ఇన్ చార్జి గా కనిగిరి దుర్గాప్రసాద్ ను నియమించడం జరిగిందని రాజవొమ్మంగి మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. రాజవొమ్మంగి పంచాయితీలో పార్టీ కార్యక్రమాలు ఇన్ ఛార్జి పర్యవేక్షణలో జరుగుతాయని రామకృష్ణ అన్నారు.

# వ్యాసరచన పోటీల్లో కాకివాడ ఆశ్రమ విద్యార్థుల ప్రతిభ

రంపచోడవరం సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



స్వర్ణాంధ్రప్రదేశ్ 2047లో భాగంగా రంపచోడవరం ఎంఆర్సి నందు నిర్వహించిన వ్యక్తిత్వ మరియు వ్యాసరచన పోటీలలో కాకివాడ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమణ తెలియజేశారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మడి యోగిత వ్యాసరచన పోటీల్లో అలాగే 9వ తరగతి చదువుతున్న మామిడి వలస గ్రామానికి చెందిన కత్తులు మహాలక్ష్మి వ్యక్తిత్వ పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలియజేశారు.

# ఏకలవ్య ఫౌండేషన్ విద్యా కార్యక్రమాలు అభినందనీయం



పాడేరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

ఏకలవ్య ఫౌండేషన్ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు విద్యా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని హోమియో వైద్యులు డా. తిరుపతి రావు అన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వికాసం కేంద్రాల నిర్వాహకులకు రెండు రోజులపాటు సుండ్రుపుట్టు బీవీకే పాఠశాలలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతంలోని విద్యార్థుల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తెలుగు, గణితము, ఆంగ్లము సబ్జెక్టులతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి కోసం కార్యక్రమాలు చేపట్టడం ఎంతో బాగుందన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించి గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డు సభ్యులు పుట్ట గంగయ్య , ఉపాధ్యాయులు పి.రామయ్య, కె.అప్పలరాజు, బి.గంగరాజు, రామక్రిష్ణ, రామన్న, ఏకలవ్య ఫౌండేషన్ కో ఆర్డినేటర్ లు సత్యనారాయణ, సింహాద్రి, రత్నకుమారి, విద్యా వికాసం కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



సివిల్ సప్లై రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా పూజా కార్యక్రమం అనంతరం ఉపమాక వెంకన్న చిత్రపటం అందజేసిన పురోహితులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)

# చిరస్మరణీయులు 'భగవద్గీత' యెందూరి కృష్ణమూర్తి

జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



చిరస్మరణీయులు 'భగవద్గీత' కోసం విశేషకృషి చేసిన శ్రీగీతా ప్రచార సమితి గౌరవ అధ్యక్షులు స్వర్గీయ యెందూరి కృష్ణమూర్తి చిర స్మరణీయులని విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం శ్రీగీతాప్రచార సమితిలో జరిగిన స్వర్గీయ యెందూరి కృష్ణమూర్తి సంస్మరణ సభ జరిగింది. ముందుగా కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిపిఎస్ సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ గీతాప్రచారంకోసం తన జీవితాన్ని అంకితం చేసిన కృష్ణమూర్తి సదా చిరస్మరణీయులను పేర్కొన్నారు. సభాధ్యక్షులుగా పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ మాట్లాడుతూ వందలాది మంది భక్తులకు భగవద్గీతను గీతలో గల శ్లోకాలను నేర్పించిన ఘనత కృష్ణమూర్తికే దక్కుతుందన్నారు. విన్నకోట రామ్మూర్తి, నేత్రవైద్యులు డాక్టర్ ఎవిఎన్ చెట్టి, మరడాన నాగేశ్వరరావు, జిపిఎస్ ఉపాధ్యక్షులు జగన్మోహన్రావు, కార్యదర్శి ఎం.వనజాదేవి కృష్ణమూర్తిచేసిన ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు.యెందూరి కృష్ణమూర్తి తనయుడు ఉమామహేశ్వరరావు తన తండ్రి సంస్మరణ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కనకబల్లి, జ.లక్ష్మీనరసింహ, శ్రీగీతా ప్రచార సమితి సభ్యులు,వివిధ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పండగ సీజన్ కోసం ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకొని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రత్యేక రైళ్ల నడుపుతున్నట్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు. దసర, దీపావళి పర్వదినం కు వెళ్ళే రైల్వే ప్రయాణికులు రద్దీ దృష్టిలో పెట్టుకొని ఈ రైలు నడుపుతున్నామని తెలిపారు. విశాఖపట్నం నుండి సికింద్రాబాద్, విశాఖ నుండి తరుపతి, విశాఖపట్నం నుండి బెంగళూరు, విశాఖపట్నం నుండి అరుకు వరకు, విశాఖపట్నం నుండి ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్ వరకు, విశాఖపట్నం నుండి షాలీమార్, శ్రీకాకుళం రోడ్డు నుండి కొల్లం వరకు, శ్రీకాకుళం రోడ్డు నుండి తిరుపతికి, విశాఖపట్నం నుండి అరకు వరకు అదనంగా జనరల్ క్లాస్ కోచ్‌లు, స్లీపర్ క్లాస్ కోచ్‌లు తోపాటు 3వ శ్రేణి ఏసీ కోచ్‌లు కూడా ఏర్పాటు చేసామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైల్వే ప్రయాణికులు వాడుకోగలరని ఆయన పేర్కొన్నారు.

# పూడిమడక తీరంలో మరబోటు దగ్ధం...

## -సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



పూడిమడక సముద్ర తీరంలో మెకనైజ్డ్ బోటు ఇంజన్లో మంటలు చెలరేగడంతో బోటు దగ్ధమైంది. బడే సూర్యనారాయణ చెందిన ఐఎన్డీ ఏపీ వీ 5ఎంఎం 294 నెంబర్ గల మెకనైజ్డ్ బోటు విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి శుక్రవారం వేటకు వెళ్లింది. శని వారం వేట సాగించాక ఆదివారం తెల్లవారజామున చేపల వేటకు సముద్రంలో వల వేసే సమయం లో ఒకసారిగా ఇంజన్ నుంచి మంటలు రావడంతో బోటులో వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు ఆ మంటలు ఆరకపోవడంతో వారంతా సముద్రంలోకి దూకి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొంటూ ఈదు కొంటూ వస్తున్న సమయంలో 683 నెంబర్ గల శ్రీనివాసరావు కు చెందిన బోటు తారసపడడంతో ఆ బోటు ఎక్కి ఆదివారం ఉదయం వారంతా ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్నారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అదికారులు పోలీసులతో మాట్లాడి మత్స్యకారులకు యయూత ఇవ్వాలని కోరారు. ఈసందర్భంగా రాష్ట్ర మరపడవలసంఘం ప్రధానకార్యదర్శి సురపతి నర్సింగరావు మీడియాతో మాట్లాడుతూ బోటు ఇంజన్లో మంటలు చెలరేగుతున్నసమయంలో ప్రమాదంలోకి దూకి ఈదుకుంటూ వస్తున్నసమయంలో శ్రీనివాసరావు కు చెందిన 683నెంబర్ గత తారసపడ్డంతో వారంతా ఆ బోటు ఎక్కి సురక్షింతంగా ఒడ్డుకు చేరకున్నారు. బోటు ఓనర్ మత్స్యకారులకు ప్రభుత ం తగు న్యాయం చేయాలని కోరారు. బోటు ఖరీదు 35నుంచి 36లక్షలు ఉంటుందని అది అగ్నికి ఆహుతి కావడం దురదృష్ణకరం అన్నారు. ప్రభుత్వం ఆదుకోవలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మరపడవల సంఘం ఉపాధ్యక్షులు గరికిన పరుశురాం కార్యదర్శులు ఎస్ గురుప్రసాద్ మున్నం బాలాజీ 37వ వార్డు జనసేన అధ్యక్షులు గరికిన్ రవి ఎమ్మెల్యే ప్రతినిధి మద్దాడ భాను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధం..! ఆది వారం సాయ ంత్ర స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ అసో సియేషన్ ఆఫీసు నందు ఎస్సీ ఎస్టీ అసో సియేషన్ ఆఫీసు నందు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ క్రిమి లేయర్ వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం డా. బి ఆర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ అధ్యక్షులు భయ్యామల్లయ్య అధ్యక్షతన జరగగా ముఖ్య అతిదిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు జాతీయ బౌద్ధ మహాసభ సమతా సైనిక దళ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దానిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సుమారు 32 రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో ఫైల్ చేశారని రివ్యూ పిటిషన్ ద్వారా సుప్రీకోర్టు తీర్పులు పున: పరిశీలించి రాజ్యాంగంలో లేని పదాలు ఎస్సీ ఎస్టీ లకు ఆపాదించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1935నుంచి కల గణన జరగలేదని 59కులాలు కులగడం చేసి వెనుకబడింది ఒప్పుకొలాలకు ప్రత్యేక చర్యలు దారు రాష్ట్ర ప్రభుత్వాలు వారి అభివృద్ధి కోసం అంతేతప్ప వర్గీకరణ వల్ల ఉపకులాల మధ్య వైశ్యమా ్యలు పెరుగుతాయి తప్ప ఎటువంటి ఉపయోగం ఉండదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధికి కృషిచేయాలి

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు విద్యాభివృద్ధికి కృషియేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎయు ఇంజనీరింగ్ గ్రౌండ్స్ సమీపంలో గల ఎంవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అనైడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా స్థాయిలో 120 పాఠశాలల నుండి 181 మందిని ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపిక చేసి అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమాన్ని విద్యాశాఖ ఆర్జెడి బి.విజయభాస్కర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న జనాభా సంఖ్యను బట్టి మరిన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రకటనలు, ర్యాలకులను పక్కనపెట్టి విద్యాభివృద్ధికి బాటలు వేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అపుస్మా కమిటి సభ్యులను ప్రశంసించారు. వీరితోపాటు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సత్కార గ్రహీతలైన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అపూస్మా ఛీఫ్ మెంటర్ ఎ.కర్ముృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ ఎస్ శ్రీనివాస రావు కోశాధికారి ఎంవిరావు, ప్రతినిధులు ఎంవివి సత్యనారాయణ, ఎం.రామునాయుడు, పి.కళ్యాణ్‌రెడ్డి, ఎస్కె కాసిం, విశాఖ నగరానికి చెందిన వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వార్త
28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాపక్షాన నిరంతరం వార్తలు రాస్తూ...
వాస్తవాలను ప్రపంచానికి తెలియజేస్తున్న వార్తకు
ఇవే మా హృదయపూర్వక 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
HETERO
HETERO CORPORATE :
#7-2-A2, Industrial Estate, Sanath Nagar,
Hyderabad - 500018, A.P. India.
Tel : 91-40-23704923/24/25
Fax : 91-40-23704926, 23714250, 23714119

వార్త సంచలన దినపత్రికకు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాపక్షాన నిరంతరం వార్తలు రాస్తూ... వాస్తవాలను ప్రపంచానికి
తెలియజేస్తున్న వార్తకు ఇవే మా హృదయపూర్వక 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ఇట్లు
మీ అభిమానులు, పాయకరావుపేట నియోజకవర్గం
గౌ॥ శ్రీమతి వంగలపూడి అనిత గారు
రాష్ట్ర హోంమంత్రివర్యులు, పాయకరావుపేట
కొప్పిశెట్టి వెంకటేష్ మండలపార్టీ అధ్యక్షులు, నక్కపల్లి
పెదిరెడ్డి చిట్టిబాబు మండలపార్టీ అధ్యక్షులు, పాయకరావుపేట
అమలకంటి అబద్ధం మండలపార్టీ అధ్యక్షులు, ఎస్.రాయవరం
జానకి శ్రీను మండలపార్టీ అధ్యక్షులు, కోటవురట్ల



## దసరా మహోత్సవాలకు ఆహ్వానం

### ఆలయ ధర్మకర్త సనపల కీర్తి

మాధవధార, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

దసరా మహోత్సవాలను అక్టోబర్ మూడు నుండి 12వ తేదీ వరకు మాధవ దారిలో వెలసిన శ్రీ కనకమాలక్ష్మి గాయత్రీ దేవి కనక దుర్గాదేవి ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. ఆదివారం ఆలయా వరణంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరిస్తామన్నారు పదో తారీఖున గురువారం మధ్యాహ్నం సుమారు 3000 మందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## కూటమి ప్రభుత్వంతోనే గీత కార్మికులకు న్యాయం

ఆనందపురం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలోనే గీత కార్మికు లకు న్యాయం జరుగుతోందని గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము చెప్పారు. ఆనందపురం మండలంలోని గంభీరం పంచాయితీ కల్లివానిపాలెం యాతపేటలో ఆది వారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులకే ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత కార్మికులకు రాష్ట్రంలో 10 శాతం బ్రాందీ షాపులను కేటాయించడం హర్షనీయ మన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత సహకార సంఘం మండల టిసిఎస్ అధ్యక్షుడు గండి బోయిన రమణ కార్మిక సంగం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాగర తీరంలో నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలు

### జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల సాగర తీర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ, ఐఎన్ఎస్ విశ్వకర్మ, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థుల భాగస్వామ్యంతో సంయుక్తంగా ఆదివారం నిర్వహించడమైనదని జీవీఎంసి అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ పి.సింహాచలంలతో కలిసి అదనపు కమిషనర్ మాట్లాడుతూ దేశంలోనే విశాఖ నగరం పరిశుభ్ర నగర ఖ్యాతిని దక్కించుకునేందుకు, స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రథమ స్థానమే లక్ష్యంగా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలను నగరంలో ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా సంపూర్ణ స్వచ్ఛత, స్వచ్ఛత లక్షిత్ ఏకాయి నినాదంతో జోన్ 3 పరిధిలోగల బీచ్ సబ్ మెరైన్ సమీపంలో జీవీఎంసీ, ఐఎన్ఎస్ విశ్వకర్మ, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగులతో సంయుక్తంగా చేపట్టిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జోన్ -2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం సముద్ర తీర ప్రాంతంలో సంపూర్ణ స్వచ్ఛత నినాదంతో వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాన్ని నిర్వహించడమైనదని, పారిశుధ్య విధుల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరిచిన పారిశుధ్య కార్మికులను అభినందిస్తూ వారిని సన్మానించడమైనదని, సఫాయిమిత్ర/ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ దిశగా సఫాయిమిత్ర సురక్షా శిబిరాలలో వారికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించి భద్రతాపరమైన వస్త్రాలను, పనిముట్లను, సంక్షేమాలను జీవీఎంసీ అందించడం జరుగుతోందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పాలంటూ ప్రజా అవగాహన కొరకు వస్త్ర సంచులను ఉచి తంగా పంపిణీ చేయడమైనదని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా విశాఖ నగరం పరిశుభ్రంగా, సుందరంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రజల అవగాహన కొరకు ప్రజలను, ప్రభుత్వ, ప్రైవేటు, విద్యా, వైద్య స్వచ్ఛంద సంస్థలను భాగస్వా మ్యం చేస్తూ "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలను విస్తృతంగా జీవీఎంసీ నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం స్వచ్ఛతకి భాగీ దారి, సంపూర్ణ స్వచ్ఛత, శుభ స్వభావ్ స్వచ్ఛత- సంస్కార స్వచ్ఛత, ఐ సపోర్ట్ స్వచ్ఛ సర్వేక్షన్ 2024,"స్వచ్ఛతా హీ సేవ" సెల్ఫీ బూత్ తదితర ప్లకార్డులను ప్రదర్శించి ప్రజలకు అవగాహన పరచడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, బి.ప్రసాద్ రావు, డాక్టర్ ఎన్ .కిషోర్, ఐఎన్ఎస్ విశ్వకర్మ అధికారులు ప్రతినిధులు, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగులు,విద్యార్థులు, చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నాజీ పాల్గొన్నారు.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి -జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)





మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్ ) కార్యక్రమం" సెప్టెంబర్ 30వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించ బడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున, నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు తెలిపారు.

## ఋషికొండ బీచ్‌లో యువకుడిని కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డు



(విశాఖపట్నం - ప్రభాత వార్త)

విశాఖపట్నం ఋషికొండ బీచ్‌లో మునిగిపోతున్న యువకుడిని జీవీఎంసీ లైఫ్ గార్డు రక్షించడమైనదని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.నగరంలో గల మధురవాడకు చెందిన ఐదుగురు స్నేహితులు ఆదివారం నగరంలో ఋషికొండ బీచ్‌లో సరదాగా గడిపేందుకు వచ్చారని, వారిలో మధురవాడకు చెందిన కే.హేమంత్ (23) గల ఒక యువకుడు రిప్ కరెంటు లో పడి బీచ్ లోపలికి వెళ్ళిపోతూ మునిగిపోతున్న అతనిని నగరంలో బీచ్ ప్రాంతాల్లో నిత్యం నిఘాలో ఉంటున్న జీవీఎంసీ లైఫ్ గార్డు టి.సతీష్ గమనించి ఆ యువకుడు ను రక్షించి బయటకి తీసుకువచ్చి మిగిలిన స్నేహితులకు అప్పగించడం జరిగినదని అదనపు కమిషనర్ తెలిపారు.విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు,పర్యాటకులు, విహార యాత్రికులు, నగర ప్రజలు విశాఖ సముద్రతీరాలను, అందాలను తిలకిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలన్నారు, అంతే కాకుండా సముద్రంలో స్నానాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని, సముద్ర తీరాలలో జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్ లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని అదనపు కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

## తుంగ్లంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాల రాట మహోత్సవం



గాజువాక,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

దసరా నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా పందిరి రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాం గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతీ ఏడాది లాగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతాభావాలకు ప్రతిబింబాలు క్రీడలు



మాధవధార, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

జాతి, మత,కుల,వర్గ, వర్ణ విభేదాలు ఎరగని క్రీడలు జాతీయ "సమైక్యతా భావాలకు ప్రతిబిం బాల"ని జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పేర్కొన్నారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన వారిలో ఆర్థికపరమైన సహాయ, సహకారాలందించి, వారిలోగల ప్రతిభ ను ప్రోత్సహిం చడమనేది ప్రభుత్వ, ప్రముఖ సంస్థల గురుతరమైన బాధ్యత అని సత్యదేవ్ అన్నారు. 'మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2024"పేరిట జాతీయస్థాయిలో ముంబాయిలో అలాగే అయోధ్యలో అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని 7 స్వర్ణ, 10 రజిత, 4 కాంస్య మొత్తం 21 పతాకలను సాధించిన విజేతలకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు చొప్పున "మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య" ఆశీర్వచనంగా "జన కులం ఫౌండేషన్" తరపున పారితోషికాన్ని సత్యదేవ్ అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలన్నారు. మురళీనగర్‌లోని వనితభవన్‌లో వెటర్న్ అథ్లెటిక్స్ అసోసియే షన్, విశాఖపట్నం ఆదివారం నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా సత్యదేవ్ పాల్గొని ప్రసంగించారు. విశిష్ఠఅతిదులు వైశాఖి స్పోర్ట్స్ అధ్యక్షులు శనపల వరప్రసాద్, కార్యదర్శి సత్యనారాయణ రాజు మాట్లా డుతూ అథ్లెట్స్ అసోసి యేషన్ చేపట్టిన ఏ కార్యక్రమానికైనా తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నా రు. ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రటరీ జనరల్ మంగ వరప్రసాద్ అధ్యక్షత వహించిన ఈసభలో గౌరవ అతిథులుగా జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్.శ్రీనివాసరాజు, వనిత వాకర్స్ కార్యదర్శి జయ, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షులు వంశీ చింతలపాటి తదితరులు సత్యదేవ్‌ను, ఇటీవలనే గౌరవ డాక్టరేట్‌ను పొందిన మంగ వరప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ క్రీడలలో పాల్గొనడానికి విశాఖ నుండి వెల్తున్న ఏడుగురు క్రీడాకారులకు డా. వరప్రసాద్, సత్యదేవ్ స్పోర్ట్స్ కిట్స్‌ను బహూకరించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్‌వి కార్యదర్శి సభకు స్వాగతం పలుకగా కోశాధికారి, ఎం.రామారావు వందన సమర్పణ గావించారు. ట్ట



## మహిళ అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమయ్యింది. మధురవాడ, స్వతంత్రనగర్‌కు చెందిన దుంపల పావని(26) తన తల్లితో జరిగిన చిన్నపాటి గొడవ కారణంగా ఈనెల 27న రాత్రి 9.30 సమయంలో ఇంటి నుండి అదృశమైంది. దీంతో తల్లి దుంపల నాగమ్మ ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ యువతీ అదృష్టమైన ఘటన ఆదివారం వెలుగు చూసింది. బొండాడ(19) అనే యువతి మధురవాడ, కార్పెంటర్స్ కాలనీలోని తన బంధు వుల ఇంటిలో ఉంటూ సిద్దార్థ కళాశాలలో బీకాం సెకండ్ ఇయర్ చదువు తోంది. ఈ మేరకు శనివారం ఉదయం 7.30 కి కాలేజీకి వెళ్లేందుకు ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం అన్ని చోట్ల గాలించినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. గణేష్‌తో అనే యువకుడితో కలిసి తన కూతురు పారిపోయి ఉంటుందని యువతి తల్లి మానేపల్లి కనక మహాలక్ష్మి, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి పాలకులు హామీలు మరిచారు

### -ఉపాధి జోలికొస్తే ఖబర్దార్ -సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

గాజువాక,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ ఉపాధి జోలికి వస్తే ఖబడ్దార్ అని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసిం గరావు ప్రభుత్వ యాజ మాన్యాలను హెచ్చరించారు. ఆదివారం స్టీల్ సిఐటి యు కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో మహా పాదయాత్రను నిర్వ హించారు. ఈ పాదయాత్ర కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుంచి వడ్లపూడి, పాత గాజువాక, పెదగంట్యాడ నెల్లిముక్కు స్టేజి వరకు నిర్వహించారు. దీనిని జిల్లా సిఐటియు నాయ కులు ఎం.జగ్గు నాయుడు, ఆర్ఎస్‌వి కుమార్ ప్రారంభించారు. పాదయాత్ర అనంతరం నెల్లిముక్కు వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య వక్తగా రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వ, యాజమాన్యాల వైఫల్యాలను కప్పి బుచ్చుకోవడం కోసం ఆ నేరాన్ని కార్మికులపై నెట్టడం కోసం కాంట్రాక్ట్ కార్మికులను బలి చేస్తున్నా రని ఆయన తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే కాంట్రాక్ట్ కార్మికులను ఉపాధికి దూరం చేస్తున్నా రని ఆయన అన్నారు. వీరిలో తమ విలువైన భూములను ఈ ప్లాంట్ కోసం ఇచ్చిన నిర్వాసితులు ఉన్నా రన్న సోయ లేకుండా ప్రభుత్వ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆయన వివరించారు. ఆనాటి పాలకులు ఇచ్చిన హామీని గాని, నేటి పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గాని మరచి నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వంత పాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కూడా అనుమానిస్తున్నామని ఆయన అన్నారు. స్టీల్ సిఐటియు కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు సత్యవతి, వివి రమణ, పి.నారాయణరావు, ఆదిరెడ్డి శ్రీను, మసేన్, సోమేశ్, కెపి సుబ్రహ్మణ్యం, శశి భూషణ్, బొట్టు నరసింహారావు, సూర్య కుమార్, కృష్ణ, వరహాలు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికలకు పాటల పోటీలు నిర్వహణ

భీముని పట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



స్థానిక జీవీఎంసీ ఒకటో వార్డ్ కొండ్ేఓటలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆటవిడుపుగా ఆదివారం జీవీఎంసీ ఫస్ట్ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ పరిమి భువ నేశ్వరి, ఆధ్వర్యంలో బాలి కలకు ప్రత్యేకంగా పాటల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు ఇచ్చి, వీరికి పాటలు నేర్పిన ఉపాధ్యా యురాలు కు(జ్యోతి) దుస్సలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రమాదేవి, జనసేన నాయకులు తమ్మిన అశోక్, పందిరి తార కేసు, వేణు, గిరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పద్మశాలికే ఇవ్వాలని

## భీమిలి శాసనసభ్యులు గంటాకు వినతి పత్రం



భీమునిపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మాజీ మంత్రి,భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పద్మశాలి కే ఇవ్వాలని కోరుతూ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గిడుతూరి శ్రీనివాస రావు అధ్యవర్యంలో విశాఖలో ఉన్న గంటా స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఇటీవల ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ లను ప్రకటించడం జరిగింది ఇందులో పద్మశాలి కార్పొరేషన్ ను కూడా ప్రకటించారు.కానీ విశాఖ జిల్లా పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని దేవాంగ కులానికి కేటాయించడం సరికాదని దీనిపై గంటా శ్రీనివాసరావు దృష్టి పెట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.విశాఖ జిల్లాలో సుమారు రెండు లక్షల,40,వేలమంది పద్మశాలీలు ఉన్నప్పటికీ దేవాంగ కులానికి కేటాయించడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూన్నారని తెలిపారు దీనిపై ప్రభు త్వానికి, పార్టీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని చెప్పారు. జిల్లా చేనేత విభాగం ఉపాధ్య క్షుడు గడ్డం గంగరాజు,ప్రధాన కార్యదర్శి టెడ్లాపు అప్పారావు, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, యువజన విభాగ అధ్యక్షుడు మామిడి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి నూలు రాము, కోశాధికారి నేమాల శ్రీకాంత్, తూర్పు నియోజక వర్గ అధ్యక్షుడు చిత్త రాము,సత్యనారాయణ, కోసూరు ధీరజ్ పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎన్. నరసాపురం సమస్య..

నక్కపల్లి, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మండలంలోని ఎన్. నరసాపురం పంచాయతీలో అధికార పార్టీ కక్షపూర్తిగా వ్యవహరించిన తీరుపై ఆ గ్రామ సర్పంచ్ భర్త పల్లా చిన్నబ్బాయి పాయకరావుపేట ఇంచార్జ్ ,నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి నేతృత్వంలో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంబంధిత అధికారులతో పార్టీ అధినాయకత్వం మాట్లాడుతూదని చిన్నబ్బాయికు ధైర్యం చెప్పారు. ఆ సమయంలో జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వారిలో పార్టీ జిల్లా నాయకులు చిక్కాల రామారావు ఉన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపురూప కలయిక..



ఎలమంచిలి, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో 1982 83 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన సుమారు 70 మంది ఆదివారం పాఠశాల ఆవరణలో అందరూ కలుసుకున్నారు ఇందులో సుమారు 38 మంది ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారు మరి కొంతమంది వ్యాపారంలో ఉన్నతమైన స్థితిలో స్థిరపడ్డారు వీరందరూ కలిసి అప్పటి ఉపాధ్యాయులైన సావిత్రి టీచర్ సరోజినీ టీచర్ అరుణ్ కుమారి టీచర్ లక్ష్మీకాంతం వీరందరిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా టీచర్లందరూ పూర్వ విద్యార్థులను అభినందించారు . అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మంజువాని రాజేశ్వరి మేరీ జోన్స్ దేవి తదితరులు పాల్గొన్నారు

## 10 క్వార్టర్ బాటిల్స్‌తో ఒక వ్యక్తి అరెస్టు

గొలుగొండ సెప్టెంబర్, 29 ప్రభాతవార్త

కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో నిర్వహిస్తున్న పోలీస్ తనిఖీల్లో ఒక వ్యక్తి పది క్వార్టర్ బాటిల్స్ తో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామని ఎస్ ఐ టి దివ్య తెలిపారు. పట్టుబడిన వ్యక్తి చోద్యం గ్రామానికి చెందిన పోలింగ్ సత్యనారాయణగా నిర్ధారించి క్వార్టర్ బాటిల్స్ తో పాటు స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అక్రమంగా మద్యం తరలించడం చాలా తయారు చేసి విక్రయించడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడవద్దని హెచ్చరించారు. అలాగే గంజాయి నిలువుంచి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు సారా అమ్మకాలు జరిపితే సమాచారం ఇవ్వాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు వైపు యువత ఆకర్షితం కావద్దని సూచించారు.

## బాబురావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ సెప్టెంబర్, 29 ప్రభాతవార్త



రావణాపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మడగల బాబురావు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పరామర్శించారు. ఇటీవలే అనారోగ్యానికి గురై వైద్యం పొంది ప్రస్తుతం ఇంటి దగ్గర కోలుకుంటున్నా బాబూరావును రావణాపల్లిలో అతని ఇంటి వద్దకు పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య స్థితి పై అరా తీశారు. త్వరగా కోలుకోవాలని పార్టీ అన్ని విధాల వెన్నుదన్నుగా నిలుస్తుందని భరోసా కల్పించారు. గణేష్ వెంట జడ్పీటిసి సుర్ల వెంకటగిరి బాబు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,కొల్లు సత్యనారాయణ,కసిరెడ్డి సత్తిబాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఎంపీపీ,జెడ్పీటీసీ పార్టీ మారినంత మాత్రాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నష్టమేమి లేదు

### దమ్ముంటే పార్టీకి,పదవికి రాజీనామా చేసి వెళ్లాలి: వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకలమ్మ:

పాడేరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



పార్టీ మారి పోయినంత మాత్రాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జరిగే నష్టమేమి లేదని పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,పాడేరు వైస్ ఎంపీపీ కనకాలమ్మ స్పష్టం చేశారు. వై సీ పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ గుర్తుతో గెలిచి తెలుగుదేశం పార్టీలో చేరిన పాడేరు ఎంపీపీ సొనారి రత్న కుమారి, జెడ్పీటీసీ కిముడు గాయత్రి దేవికి సిగ్గు ఉండాలన్నారు. ఏ రాజకీయ అనుభవం లేకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించిన జెడ్పీటీసీ గాయత్రి దేవి పాడేరు మండలం ప్రజలకు సమాధానం చెప్పాలనీ వారు డిమాండ్ చేశారు. టీడీపీ పార్టీనీ అవమానించినా ఎంపీపీ డబ్బుకు అమ్ముడు పోయిందనీ మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, వైస్ ఎంపిపి కనకాలమ్మ ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ%ు%పదవికి రాజీనామా చేసి వస్తేనే మా పార్టీలో చేర్పించుకుంటామని చెప్పారన్నారు.పార్టీ మారిన మీకు చిత్తశుద్ధి ఉంటే పార్టీకి, పదవికి రాజీనామా చేసి వెళ్ళాలని వారు డిమాండ్ చేశారు. విలువలు లేని నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదన్నారు. పాడేరు నియోజకవర్గం లో వైసీపీ బలంగా ఉందని తెలిసినా పార్టీకి అమ్ముడు పోయారనీ వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు.ఓటు వేసి గెలిపించిన ప్రజల్లో మీ మీద నమ్మకం పోయిందనీ రాబోయే రోజుల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర, ఎంపీటీసీ సల్ల చిట్టమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, డోకులూరు సర్పంచ్ కుర్రబోయిన సన్నిబాబు, మాజీ పీ ఎ సి ఎస్ మెంబర్ లకే రామ సత్యవతి, మాజీ సర్పంచ్ మినుములు కన్న పాత్రుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,

## వి.ఆర్.పురం ఎస్ఐగా ఎం.సంతోష్ కుమార్ బాధ్యతల స్వీకరణ

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



వి.ఆర్.పురం ఎస్ఐ గా ఎం.సంతోష్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల వరకు సంతోష్ కుమార్ వై.రామవరం ఎస్ఐ గా పనిచేశారు. సాధారణ బదిలీలో భాగంగా, ఆయన వి.ఆర్.పురం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు.

## పేటలో టిడిపి సభ్యత్వం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి "లాలం"






నక్కపల్లి, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గం లో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితమ్మ సారధ్యంలో ప్రతిష్టాత్మంగా చేపట్టే టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రథమ స్థానంలో ఉండాలని అందుకోసం ప్రతి కార్యకర్త నాయకులు శక్తివంతం లేకుండా పనిచేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు మండలం లోని సారిపల్లిపాలెం వద్దనున్న హెూం మంత్రి వంగలపూడి అనిత స్వగృహం వద్ద టిడిపి సభ్యత్వ నమోదుపై ఆదివారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి నాలుగు మండలాలకు చెందిన నాయకులు హజరయ్యారు. ఈ సందర్భంగా కాశీనాయుడు మాట్లాడుతూ అక్టోబర్ రెండో తేదీ నుండి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ నేతృత్వంలో ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు పొందితే టిడిపి ఎటువంటి భరోసా కల్పిస్తుంది అనేది అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు ప్రస్తుతం 2 లక్షలు ఉన్న ప్రమాద బీమాను 5 లక్షలకు పార్టీ అధిష్టానం పెంచిందన్నారు. ఈ విషయాన్ని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మెజారిటీ ఎంత వచ్చిందో అంతకు రెండు రెట్లు సభ్యత్వం చేసే విధంగా ప్రతి ఒక్కరం కష్టపడదామని అన్నారు. అనకాపల్లి జిల్లాలోనే టెలిగ్రామ్,వాట్సాప్,గూగుల్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని ఐటిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఏదైనా టెక్నికల్ సమస్య వస్తే,పార్లమెంట్ కో- ఆర్డినేటర్ సురేష్ పరిష్కరిస్తారన్నారు. బూత్,క్లస్టర్,యూనిట్ సభ్యులకు సభ్యత్వ నమోదు అనుమతి ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ,పెద్దిరెడ్డి చిట్టిబాబు,అమలంకంటి అబద్ధం,జానకి శ్రీను,ముఖ్య నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, రమా కుమారి, ఏళ్ల వరహాలు, గోసాల చిన్న తాతారావు, వెలగ శ్రీనివాసరావు, శ్రీకాంత్, మోహన్, కాశీ విశ్వనాథ్ ,గుర్రం రామకృష్ణ, పెద్దిరెడ్డి శ్రీను, వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీను లు హాజరయ్యారు.

## జివో 3కు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్సు విడుదల చేయాలి:

### ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి: ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్:

పాడేరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త



ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో జివో నెంబర్ 3 ఉండడంతో షెడ్యూల్ ఏజెన్సీ ఏరియాలో 20 శాఖల్లో 34 రకాల ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకు ఉద్యోగాలు పొందేహక్కు ఉండేదనీ జివో నెంబర్ 3 వలనే ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ ద్వారా విద్య శాఖలో వంద శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకు ఉద్యోగాలు పొందేవారనీ అక్షరాస్యత తక్కుగా ఉండే ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీలు ఇప్పుడిప్పుడే చదువుకుని ఉద్యోగాలు పొందేసమయంలో 2020 మార్చి కరోనా లాక్ డౌన్ సమయంలో సుప్రీం కోర్టు జివో నెంబర్ 3 రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జీవో నెంబర్ 3 సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రావు తో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. జీవో నెంబర్ 3 సాధన కమిటీ ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసి అధిక రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పలనరస ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ,మెడికల్ అండ్ హెల్త్ జిల్లా కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంఘం మరియు ఇతర 20 ప్రజా సంఘాలు ఉమ్మడి రాష్ట్రంలో జివో నెంబర్ 3 చట్ట బద్ధత కల్పించాలని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది ఆదివాసీల పోరాట వత్తిడితో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు గిరిజన సలహా మండలిలో కూడా తీర్మానం చేసి ఐదు ఏళ్లు గడిచినా కేంద్ర బీజేపీ, అప్పటి వైసిపి ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ పై ఏటువంటి వొత్తిడి చెయ్యక పోవడం వలన సుప్రీం కోర్టులో వేసిన రివ్యూ పిటిషన్ డిస్మిస్ చేసిందన్నారు.జివో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ గిరిజన సంఘం జీవో నెంబర్ త్రీ సాధన కమిటీ మరియు ఇతర ఆదివాసీ ప్రజా సంఘలు అనేక విధాలుగా పోరాటాలు చేసింది ఎన్నికల ముందు జివో నెంబర్ 3 చట్ట బద్ధతకోసం రాష్ట్ర బంద్ కూడా చేసింది ఎన్నికల ఎజెండాగా మార్చిందన్నారు. అరకులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చంద్ర బాబు నాయుడు అధికారంలో వచ్చాక జివో నెంబర్ 3 చట్టబద్ధత కల్పిస్థానని హామీనిచ్చారనీ అయన గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు కే రఘునాథ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు బాబురావు మాతృభాష ఉపాధ్యాయుల సంఘం జిల్లా కార్యదర్శి మర్రి చిట్టిబాబు ఆదివాసి సేన జిల్లా కన్వీనర్ రాజు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జామిగుడలో వైద్య శిబిరం 120 మందికి ప్రత్యేక వైద్య సేవలు



పాడేరు, సెప్టెంబర్, 29, ప్రభాతవార్త

ఆరి జిల్లా పాడేరు మండలంలో, వనుగుపల్లి పంచాయతీ జామి గుడ గ్రామంలో గీతం డీఎస్జీ ప్రాజెక్టులో భాగంగా గీతం మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో 120 మందికి వైద్యసేవలు అందించారు. గీతం మెడికల్ కాలేజీ వైద్య నిపుణులు సాధారణ రోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలను పరీక్షించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జామిగుడ ప్రాంతంలో గీతం డీఎస్ ప్రాజెక్టు అమల్లో భాగంగానే వైద్య శిబిరం, రోగాలపై అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేశామని గీతం అసోషి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ. శరత్ బాబు తెలిపారు. అలాగే వైద్య నిపు ణులు డాక్టర్ శమిత(గైనిక్), డాక్టర్ చందన్(పిడియాట్రీ), డాక్టర్ సందీప్ (జనరల్ మెడిసన్) గిరిజనులకు వైద్య సేవలు అందించారు. అలాగే సీజనల్ వారీగా తీసుకో వాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. అలాగే వైద్య శిబిరానికి విచ్చేసి జామి గుడ, చీడిగుడ్డ, డి.తామరాపల్లి, కందమామిడి వాసులకు ఉచిత భోజన సదుపాయ%శీ% కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మీనాకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు భానుమతి, గీతం డీఎస్ఈ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. కిరణ్, సిబ్బంది ఎస్.నా గేశ్వరరావు, గోపి, కొర్రా సుబ్బారావు, రామకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ సప్లై చైన్ లాజిస్టిక్స్ గ్లోటీస్ డీఆర్ హెచ్పీ దాఖలు

ఆరిలోవ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఎనర్జీ సప్లై చైన్ లాజిసిక్స్ కంపెనీ, గ్లోటిస్ లిమిటెడ్ డి ఆర్ హెచ్ పి కి 2వేల మిలియన్ల వరకు తాజా ఇష్యూతో కూడిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. రామ్‌కుమార్ ప్రమోటర్లు సంయుక్తంగా అందిస్తున్న రూ.2 ముఖ విలువ కలిగిన రూ.2 ఈక్విటీ షేర్ల వరకు అమ్మకానికి ఆఫర్ చేసింది. సెంథిల్వేల్ మరియు కుట్టప్పన్ మణికందన్. గ్లోటిస్ అనేది ఎనర్జీ సప్లై చైన్ సొల్యూషన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రముఖ మల్టీ-మోడల్, ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ సర్వీస్ ప్రొవైడర్. ఇది సముద్రపు సరుకు ఫార్వార్డింగ్‌తో సహ భౌగోళిక ప్రాంతాలలో వస్తువుల కదలికను ఆప్టిమైజ్ చేయడానికి నిలువు అంతటా మల్టీమోడల్ సామర్థ్యా లతో ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ సొల్యూషన్‌లను అందిస్తుంది. ఎయిర్ ఫ్రైట్ ఫార్వార్డింగ్, రోడ్డు రవాణా, గిడ్డంగి, నిల్వ, కార్గోతో సహ ఇతర అనుబంధ సేవలు నిర్వహిస్తోంది.

## మధురంగా అపరాధ ప్రాయశ్చిత్త సంకీర్తన

జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



హెచ్‌బి కాలనీ త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీశారద అన్నమయ్య సంగీత విద్యాలయం వ్యవస్థాపకులు పారుపల్లి సత్యనారాయణ సారథ్యంలో శ్రీవెంకటేశ్వర సావమి వారికి నివేదించే లడ్డులో కల్తీ జరిగన కారణంగా శ్రీవెంకటేశ్వరస్వామిని మన్నించమని వేడుకుటూ అపరాధ ప్రాయశ్చిత సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సాహితీవేతత పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ జ్యోతి వెలగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి భక్తులనుద్దేశించి ప్రసంగిస్తు శ్రీవెంకటేశ్వరస్వామివారిని భకితతో స్మరించాలి తప్పా, వెకిలి చేష్టలుచేయకూడదన్నారు. భక్తితో సమ(ఇస్తే సకల సంపదలు కలుగుతాయని స్వామవారితో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవన్నారు. భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృతంకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జిఒ తెచిచ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పారుపల్లిసత్యనారాయణ బృందం హామధురంగా ఆలపించిన అన్నమాచార్యసంకీర్తనలు, ప్రసాదంపై పలు భక్తిగీతాలువిచ్చేసిన భక్తులందరిన ఆకట్టుకునానయి. ఈకార్యమ్రంలో డాక్టర్ ఎవిఎన్ శెట్టి, చాగంటిసోమసుందర్, ఆలయ కమిటీ సభ్యులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కూటమి అగ్ర నాయకులకు ఉత్తరాంధ్ర జిల్లాల గౌడలు పాలాభిషేకం



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఏపీ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజల మన్ననలు అభినందనలు పొందుచున్న సందర్భంగా గౌడసంఘీయులకు 10శాతం మద్యం సాపులు రిజర్వేషన్ ఇచ్చిన సందర్భంగా కూటమి అగ్రనాయకులు సీఎం చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రధాని మంత్రి నరేంద్రమోదీ లకు విశాఖ గౌడ సంఘం ఆఫీసులో ఉత్తరాంధ్ర జిల్లాల గౌడలు పెద్దఎత్తున హాజరై కూటమి అగ్రనాయకులకు కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా గౌడ సంఘ నాయకులు కామన వెంకటసుబ్బారావు గౌడ్ కన్వీనర్ ఉత్తరాంధ్ర గౌడ సంఘం మార్గాన రామారావు, అధ్యక్షులు జెర్రిపోతుల ప్రసాద్ గౌడ్ అత్తిలి శంకరరావు, ప్రధాన కార్యదర్శి దీవి నారాయన రావు, రేలంగి పెదబాబుగౌడ్, ఏవిఎస్ ఎన్ మూర్తిగౌడ్ చట్టా ఆనందరావు, మార్గాన చిన్నయ్యగౌడ్, దాలయ్య మార్గాన చినబాబు గౌడ్ దీవి సుందరరావు చలమోలు శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరయ్యా దక్షిన నియోజకవర్గంఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కి గౌడల సమస్యలు గురించి తెలియజేయగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ శ్రీభరత్ కి గౌడల సమస్యలు తెలియజేయగా సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సానుకూలంగా స్పందించార. సీఎం చంద్రబాబు దామాషా ప్రకారం ఎక్కువ నగదు కేటాయంచి గౌడ కులస్తులు అన్ని రంగాలలో ఎదుగుదలకు సహాయం అందించాలని అభ్యర్థించారు.




## పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలపై ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ చర్చ

అల్లిపురం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించింది కార్యక్రమంలో ప్యానెల్ చర్చకు ముందిరా బేడి ప్రకాశరావు డాక్టర్ మేఘా మహాజన్ ,రెవ, రోహన్ డి అల్మేడా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఐటిసి లిమిటెడ్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈకార్యక్రమంతో సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాంత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంతో సంకేతికతతతో కళను మిళితం చేయడం ద్వారా ప్లిలలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ లక్ష్యం అని తెలిపారు. ఈకార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన విద్యారంగం మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్ అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది. కొత్త ఆలోచనలను రేకెత్తిచడంలో సవాళ్లను అధిగమించడంలో సవాళ్లనుఅధిగమించడంలో వారికి ఏ విధంగా సహాయపడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

## కీర్తిలాల్స్‌కు జిజెఎస్ అవార్డ్స్ ప్రధానం

ఆరిలోవ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



ముంబాయిలోని జియో కన్వెన్షన్ ట్రేడ్ సెంటర్లో జరిగిన ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ షో దిగ్గజ వేడుక అయిన ప్రతిష్టాత్మక జిజిఎస్ నైట్ వ్యాపారం, వినోదం, వేడుకల మరపురాని సమ్మేళనాన్ని అందించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఆభరణాల పరిశ్రమకు విశేషమైన సేవలను గుర్తించి అనే అవార్డులు అందించిందన్నారు. కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ను ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఐకాన్ ఆఫ్ ది జ్యువెలరీ ఇండస్ట్రీ 2024 అనే బిరుదుతో సత్కరించారన్నారు. కీర్తిలాల్ ప్రతిష్టను మరింత పటిష్టపరుస్తుందని నేషనల్ జ్యువెలరీ అవార్డ్స్ 2024లో నాలుగు ప్రధానమైన అవార్డుల్ని కూడా ఈ బ్రాండ్ సాధించిందన్నారు. ఈ పురష్కారాలను అందుకున్న సందర్భంగా సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువలరీ డొమెస్టిక్ కౌన్సిల్ నుంచి గుర్తింపు పొందడం ఒక గొప్ప గౌరవంమని ఈ ప్రశంసలు కీర్తిలాల్స్ కుటుంబానికి ఉన్న అంకితభావానికి, నైపుణ్యానికి, అభిరుచికి నిదర్శసంమని, అత్యున్నత నాణ్యత ప్రమాణాలను కొనసాగిస్తూ సృజనాత్మకత సరిహద్దులను అధిగమించడానికి కృషి చేస్తామని ఈ గుర్తింపు లభించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు.




## డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన ఎం అండ్ బీ ఇంజనీరింగ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త


ఎం అండ్ బీ ఇంజనీరింగ్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్షస్ మార్కెట రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా లో ఫైల్ చేసింది. కంపెనీ ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ ద్వారా నిధులను సమీకరించాలని యోచిస్తుంది 328కోట్లు మొత్తం ఆఫర్ పరిమాణం రూ.ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల వరకు ఉంటుంది. 10ఒక్కొక్కటికలిపి రూ.653 కోట్లు ఆగస్టు 31నాటికి పిఈబిల కోసం 103,800 ఎంటీపీఏ సెల్ఫ్ సపోర్టెడ్ రూఫింగ్ కోసం సంవత్సరానికి 1.8మిలియన్ చదరపు మీటర్ల ఆకట్టుకునే స్థాపిత సమార్ధ్యంతో కంపెనీ ప్రీ ఇంజనీర్డ్ భవనాలు సేల్ఫ్ సపోర్టెడ్ రూఫింగ్ సొల్యూషన్స్ లో భారతదేశపు అగ్రగామి గా ఎం అండ్ బీ ఇంజనీరింగ్ ఉంది. ఎం అండ్ బీ కంపెనీ నికర ఆదాయాన్ని వినియోగించు కోవాలని ప్రతిపాదిస్తోంది. ఈక్విరస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ డిఎయం క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరులుగా వ్యవహరిస్తున్నాయి.




## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో 9,500కిపైగా కొత్త ఉత్పత్తులు

ఆరిలోవ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సందర్భంగా, అమెజాన్ యొక్క సెల్లర్ ప్రోగ్రామ్‌లు - కరిగర్, సహేలీ, లోకల్ షాప్స్, లాంచ్ ప్యాడ్ లో భాగమైన ఎస్ఎంబి ల ద్వారా 9,500 కంటే ఎక్కువ కొత్త ఉత్పత్తులు ఆవిష్కరించబడ్డాయి. అల్పినో, ఫూల్, ఆజోల్, తాషా క్రాఫ్ట్ ఇతర బ్రాండ్ లు అమెజాన్ ఇన్‌లో తమ ప్రత్యేకమైన ఉత్పత్తులనను ప్రదర్శించనున్నాయి. భారతదేశంలోని 100% సేవ చేయదగిన పిన్ కోడ్‌లలో వినియోగదారులను చేరుకుంటాయి. ఇల్లు, వంటగది, కిరాణా, దుస్తులు మరెన్నో విభాగాలలో 16 లక్షల మంది విక్రేతల నుండి కోట్లాది ఉత్పత్తులను అమెజాన్.ఇన్ అందిస్తుంది. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో తమ ఉత్పత్తులకు వినియోగదారుల నుండి డిమాండ్ పెరుగుతుందని ఊహిస్తున్న వేళ, ఆ పెరుగుదల కోసం విక్రేతలను సిద్ధం చేయడానికి అమెజాన్ వివిధ కార్యక్రమాలు, పరిష్కారాలను రూపొందించింది.






## రోగాల బారిన పడకుండా రక్షించండి మహాప్రభో..!



**చీపురుపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** రోగాల బారిన పడకుండా రక్షించండి మహాప్రభో అంటూ పట్టణంలోని రామాంజనేయ స్వామి కాలనీ వాసులతో పాటు సుమారు 30 మంది ముస్లిం కుటుంబాలు వేడుకుంటున్నారు. చీపురుపల్లిలోని గురుకుల పాఠశాల వ్యర్థాలను పాఠశ్యాల వెనుక భాగంలో గల రామాంజనేయ కాలనీ రహదారికి ఆనుకుని ఉన్న ప్రహారీ గోడ పక్కన నిర్లక్ష్యంగా నిల్వలు ఉండటంతో వ్యర్థాలు నుంచి వెలువడుతున్న దుర్గంధంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకించి గురుకుల పాఠశాల ప్రహారీగోడ పక్కన గల సుమారు 30 ముస్లిం కుటుంబీకులు నివాసం ఉంటున్నారు. దుర్గాంధాన్ని భరించలేక అవస్థలు పడుతున్నారు. ముస్లిం కుటుంబాల్లో ఎక్కువమంది చిన్నారులు కూడా ఉండటంతో జ్వరాల బారిన పడి మంచాన పడుతున్నారు. గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థుల కోసం చేస్తున్న వంటకాలు, మిగిలిపోతున్న భోజనాలు, అదే విధంగా కుళ్ళిపోయిన కూరగాయలు, కోడిగుడ్లను సైతం రహదారి పక్కనే నిర్లక్ష్యంగా నిల్వ చేయడంతో ఆ ప్రాంతంలో దుర్గందం ప్రజలకు ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న నడవాలంటే ప్రతి ఒక్కరూ ముక్కుమూసుకుని పరిస్థితి ఏర్పడింది. పలుమార్లు గురుకులా పాఠశాల నిర్వాహకులకు సిబ్బందికి సమస్యపై తాము విన్నవించుకున్నప్పటికీ కనీసం పట్టించుకోకుండా పదేపదే వ్యర్థాలను తమ నివాసాలకు సమీపంలో నిలువ చేస్తున్నారంటూ ముస్లిం కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మొక్కుబడిగా ముస్లిం కుటుంబీకుల నివాసాల చుట్టూ బ్లీచింగ్ జల్లి పంచాయతీ సిబ్బంది చేతులు దులుపేసుకుంటున్నారు. మురికి నిల్వలను యధావిధిగా అక్కడే వదిలేయడంతో వాటి నుంచి వెలువడుతన్నప దుర్గాంధాన్ని భరించలేక కాలనీ వాసులు ఇబ్బందులు గురవుతున్నారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ఆ ప్రాంతం నుంచి మురికి నిల్వలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ బాలికా సంరక్షణపై మండలస్థాయి పోటీలు



**రామభద్రపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, చిత్ర లేఖణం పోటీలను స్వర్ణాంధ్రప్రదేశ్-2047 బాలికా సంరక్షణ అంశాలపై నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కె.కామేశ్వరరావు నేతృత్వంలో ఈ పోటీలు జరిగాయి. రామభద్రపురం, కొట్టక్కి, బూసాయివలస, ఆరికతోట పాఠశాలల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణ, న్యాయ నిర్ణేతలుగా సోషల్ టీచర్ దాలినాయుడు నిర్వహించారు. పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 30న ఉదయం తొమ్మిది గంటలకు విజయనగరం ప్రభుత్వ మహారాజా సంస్కృత పాఠశాలకు పోటీలలో హాజరు కావాల్సి ఉంటుందని ఎంఈఓ తెలిపారు.

## కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కురుపాం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలో మొండెంఖల్లు గ్రామానికి చెందిన బెహరా ఎనివాసరావు కుమార్తె శ్రావణి వాళ్ల అబ్బాయి, అలాగే అదే గ్రామానికి చెందిన గంజాయి శేఖర్, తమ్మిక మానుకూగ గ్రామానికి చెందిన ఆరిక శంకరరావు, గుంజరాడ గ్రామానిక చెందిన బిడ్డిక మాదవరావు అమ్మ సరస్వతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని ఆదివారం కురుపాం ఎమ్మెల్యే తోయక జగద్వేరి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. సానుభూతి తెలిపారు. మీకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు కొండయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ రంజిత్‌కమార్, సుబ్బలక్ష్మి, రంజిత్‌కుమార్‌నాయకో, లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

### - ఉపాధ్యాయ ప్రగతి ప్రధాన సంపాదకులు జి.సత్యనారాయణ



**నెల్లిమర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** పేద బిడ్డలు చదువుతున్న ప్రభుత్వ పాఠ శాలలను పరిరక్షించు కునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎపిటిఎఫ్ (1938) మాస పత్రిక 'ఉపాధ్యాయ ప్రగతి' ప్రధాన సంపాదకులు జి.సత్యనారాయణ సూచించారు. ఎపిటిఎఫ్ (1938) అక్టోబరు 6నుంచి మూడు రోజుల పాటు జరుగునున్న మహాసభల వేదిక ఏర్పాట్లును పర్య వేక్షించేందుకు వచ్చిన ఆయన ఆదివారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ, ప్రజాతంత్ర, కామన్ విద్యావిధానాన్ని ప్రభుత్వాలు అవలంభించాలని సత్య నారాయణ తెలిపారు. అదే విధంగా విజయనగరం ఫూల్‌బాగ్ రోడ్డులోని జగన్నాధ కళ్యాణ మండపం (జె కన్వెన్షన్)లో అక్టోబరు 6, 7, 8 తేదీల్లో జరగబోయే 20వ విద్యావైజ్ఞానిక మహాసభలు, 80 వసంతాల ఓట్ జుబ్లీ వేడుకలకు రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ,ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల కార్యకర్తలు అందరూ కూడా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐపియు ఉపాధ్యాయులు వై.సత్యం, ఎపిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎ.సదాశివరావు, ఉపాధ్యాయ ప్రగతి సంపాదక వర్గ సభ్యులు ఎ.ఎస్.నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఈశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.దామోదరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.వెంకట్‌నాయుడు,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆర్.కృష్ణ, విజయనగరం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.వి.పైడిరాజు, దత్తిరాజేరు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్, విజయ నగరం మండల అధ్యక్షులు సిహెచ్.పైడిరాజు, సీనియర్ కార్యకర్తలు కె.పైడినాయుడు, పి.సీతారాములు పాల్గొన్నారు.

## బొబ్బిలి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి



**బొబ్బిలి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** బొబ్బిలి నుంచి పెద్ద మొత్తంలో సిఎం సహాయనిధికి అందజేసినందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియ జేశారు. మన రాష్ట్రం విజయ వాడలో సంభవించిన ఉపెను విపత్తు నుంచి కోల్కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబినాయన)కు ముఖ్యమంత్రి ట్విట్టర్‌ఖాతాలో అవిలో ఉన్నవారికి అవకాశంలో బొబ్బిలి రాజులు ముందున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయన పిలుపు మేరకు చిన్నా పెద్ద అన్నతేడా లేకుండా నియోజకవర్గంలోని ప్రజలు తండోపతండాలుగా తమ వితరణ చాటు కొన్నారు. దీనితో సు 72 లక్షల రూపాయలు ముఖ్యమంత్రికి అందజేసారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**గుర్ల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలో తెట్టంగి గ్రామంలో ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విజయనగరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మండల వైస్సార్సిపి పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ జమ్ము పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ శిబిరానికి సుమారు 160 మంది రోగులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రోగాల సంబంధించి రోగులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అవసరమైన రోగులకు ఆసుపత్రి సిబ్బంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చన్న, వైద్యాధికారి దీపిక, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొర్రోమంటున్న మొక్కజొన్న రైతులు..!



**మక్కువ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని నంద గ్రామంలో గిరిజన రైతులు ఖరీఫ్ మెట్ట సాగులో మొక్కజొన్న పంటను ప్రతియేటా వేస్తున్నారు. ప్రతి ఏటా లాగానే మండల కేంద్రంలో జరిగిన వారపు దుకాణాల వద్ద రైతులు విత్తనాలను కొని సుమారు 20 ఎకరాలలో వేశారు. విత్తిన మొక్కజొన్నకు వేయాల్సిన ఎరువుల పురుగుమందులు అన్ని పూర్తిస్థాయిలో 30 వేలు వరకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందని గిరిజన రైతులు వేచి చూశారు. తీరా మొక్కజొన్న మొత్తం మొక్క అయితే మొలిచింది. కాని కండి మాత్రం వేలేదని ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టాల్సిన పెట్టుబడి పెట్టిన తరువాత పంట చేతిక రాకపోవడంతో గిరిజన రైతులు ప్రైవేటు వద్ద తీసుకొచ్చిన విత్తనాలు మంచివి కావని అర్థమైంది. ఉన్నతాధికారులు చొరవ చూపించి తమకు న్యాయం జరిపించాలన్నారు ఆదంగి సీతయ్య, మల్లిక సున్న, కొంత తామర వెంకన్నారాజు, మరికొంత మంది రైతులు కోరుకుంటున్నారు.

## రెండు బైకులు ఢీ.. ఇద్దరు వ్యక్తులు మృతి



**కురుపాం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొనడటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కురుపాం మండలం తిత్తిరి పంచాయతీ బల్లేరుగూడ సమీపంలో ఆదివారం జరిగింద.ఇ ఆగంగూడకు చెందిన బిడ్డిక దుర్గారావు (49) భార్యతో కలిసి బైకుపై చర్చికి వెళుతుం డగా ఢీ కొనడటంతో ఇరువు మృతి చెందినట్లు ఎస్.ఐ నీలకంఠరావు తెలిపారు. దుర్గారావు భార్య పరిస్థితి విషమంగా ఉంది. మృతదేహాలను పార్వతీపురం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు.

## వేడుకగా విశ్వకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు



**సాలూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళా శాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్‌లో విశ్వకవి గుర్రంజాషువా 129వ జయంతి వేడకలు అంబేడ్కర్ పోరాట సమితి అద్యక్షుడు సోరు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరాని కులంలో జన్మించి కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఆనాటి దురాచారాలను ఎదురించిన పద్మభూషణ్ గుర్రంజాషువా జయంతి చేయడం నేటి తరానికి ఆదర్శమన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు, తువ్వాళ్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా హాస్టల్లో చిన్నారులకు స్వీట్లు అలాగే కేకు ఆయన చేతుల మీదుగా పంచిపెట్టారు. మాల మహానాడు అద్యక్షుడు ఎండా గోపాలరావు, హాస్టల్‌ను మేనేజర్ చిక్కాల చిననమ్మలు, ఐఆర్డీఎస్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని వీర్‌కి ఎంపికైన నలుగురు నిరుద్యోగులు



**పాచిపెంట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తున్న ఎస్.శేఖర్ చేఌన్న కృషికి పాచిపెంట మండలంలో పలువురు నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న శేఖర్ 2018 నుంచి నిరుద్యోగ పేద యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇక ప్రైవేటు పాఠశాలలో పిఈటి ఉపాధ్యాయులుగా పని చేస్తూ చాలీచాలని జీతం వస్తున్నప్పటికీ తను అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగులుగా తీర్చిదిద్దిందుకు బాధ్యత తీసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన అగ్నివీర్ ఎంపికలకు అతను శిఓణ ఇచ్చిన నలుగురు నిరుద్యోగులు ఎంపికపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మండలానిక చంఎఇన నల్లి జగదీష్, గొర్లె రాంబాబు, సి.హెచ్ దుర్గా ప్రసాద్, మరడాన వెంకటేష్ అనే నలుగురు అగ్ని వీర్‌కి ఎంపికడంపై మండలంలో పలువురు ఆయనున అబినందిస్తున్నారు. 2018 నుంచి తాను నిరుద్యోగులకు భవిష్యత్‌ను దీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టి ఇప్పటి వరకు 18 మందికి వివిధ ఉద్యోగాల్లో శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దారు. విశాఖపట్నంలో జరిగిన అగ్నివీర ఎంపికల్లో నలుగురు శిఓణ పొంది ఎంపిక కావడంపై ఆయన ఆశయం వ్యక్తం చేశారు. ఉచితంగా గత ఆరు సంవత్సరాలుగా నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ ఉద్యోగ రంగాల్లో శిక్షణ ఇస్తూ మండలంలోని జిల్లాలోని ఆయన ప్రతిభ చూపుతున్నారు. భవిష్యత్‌లో ఆర్థికంగా సహకారాలు అందిస్తే మరి ఎంతమంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్‌కు భరోసా కల్పిస్తానని శేఖర్ అంటున్నారు.

## ఘనంగా యూసీమాస్ ద్వారా అవార్డులు ప్రధానం



**బొబ్బిలి, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** స్థానిక శ్రీసాయి చందనీ యూషీమాస్ ఆద్వర్యంలో ఆవార్డులు ప్రదానం ఘనంగా కళా శాల భారతిఆడిటోరియంలో సంస్థ ప్రధాన ప్రతినిధి ఎం స్వప్నమోహన ఆద్వర్యంలో పిల్లుకు ముఖ్యఅతిధి డాక్టర్ చింతా శారధ, ప్రముఖ వ్యాపారవ్యాత్త, తెలుగుదేశంపార్టీ ఫ్లోర్‌లీడర్ కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఆవార్డులు ప్రధానం చేసారు. అనంతరం మఖ్యఅతిదులు మాట్లాడుతూ కైమార ధశనుండే విద్యార్దులకు విజ్ఞాణ వంతులుగా తీర్చిదిద్దిన నాడు భావితరాలకు పునాదులు వేసినట్లు అవుతుందిఅన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో భావితరాలవరకు అనుకరణ జరుగుతుందన్నారు. సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ విజ్ఞానం అందించడమే మాలక్ష్యం అన్నారు.

## ఐటిడిఎ పార్క్‌నకు పూర్వ వైభవం రావాలి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** తోటపల్లి వద్ద ఉన్న ఐటిడిఎ పార్కుకు పూర్వవైభవం తీసుకురావాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. పార్కును ఆదివారం ప్రాజెక్టు అధికారి సందర్శించారు. పార్కు మొత్తాన్ని స్వయంగా పరిశీలించి వినతు లను పరిశీలించారు. పార్కుకు పూర్వవైభవం తీసుకుని వారావాలని అన్నారు. చిన్నారుల ఆటసామాగ్రి ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పార్కుల్లో నిర్మించి ఖాళీగా ఉన్న భవనాల్లో ట్రైబల్ మ్యూజియం, అటవీ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. నెల రోజుల్లో పూర్తి స్థాయిలో పార్కు సందర్శకులను ఆకట్టుకోవా లని ఇందకుగాను అవసరాలను గుర్తించి తక్షణం వాటిని నివేదించాలని ఆయన ఆదేశించారు. పార్కు మొత్తం పరిశుభ్రంగా ఉండాలని, పచ్చికను ఆహ్లాదపరిచే విధంగా రూపొందించాలని ఆయన అన్నారు.

## మందు లేక మందుబాబులు విలవిల



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** గత వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదం షాపులను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. త్వరలో మదం షాపుల్లో విక్రయాలు ప్రైవేటు వ్యక్తు లకు అప్పుజెప్పనున్నారు. అయితే మద్యం షాపుల్లో ఇప్పటి వరకు చేపట్టిన మద్యం అమ్మకాలు ఆఖరు దశకు చేరుకున్నాయి. ఎస్.కోట నియోజవర్గంలో ఉన్న మద్యం షాపులలో ప్రస్తుతం అనుకున్నంత స్టాకు లేకపోవడంతో మందు బాబులు విలవిలలాడుతున్నట్లు తెలుస్తుంది. షాపుల్లో ఒక్క ఖరీదైన లిక్కర్ బాటిల్స్ మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయే తప్ప సామాన్యులకు అందుబాటులో ఉడి చీప్ లిక్కర్‌తో పాటు తదితర లిక్కర్ బాటిల్స్ స్టాక్ లేనట్లు సమాచారం. ఇలా అయితే త్వరలో పలు షాపులు పూర్తిగా మూతపడిపోయే పరిస్థితి నెలకొనేలా కనిపిస్తోంది. మరోపక్క అక్టోబర్ ఒకటి నుంచి కొత్త మద్యం విధానాన్ని అమలు చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించడంతో ప్రస్తుతం మద్యం షాపులకు ఇక పాత స్టాక్ వచ్చే అవకాశం లేనట్లు సమాచారం. అఇతే ప్రభుత్వం ఇంతవరకు కొత్త మదంయ విధనానికి సంబందించి దరఖాస్తులు స్వీకరణకు ఇంకా నోటిఫికేషన్ విడుదల చేలేదు. సోమ,మంగళవారంగాని నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా ప్రస్తుతం మద్యం షాపుల్లో మందు లేకపోవడంతో మందుబాబులు విలవిలలాడుతున్నట్లు తెలుస్తోంది.

## ఎన్నాళ్లీ నరకం?



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని ఉల్లిభద్ర ప్రదాన రహదారి అధ్వాన్నంగా తయారైంది ఎక్కడికక్కడే గోతులు ఉండటంతో ప్రయాణీకులు నరకం చూస్తున్నారు. నిత్యం ఈ గోతులతో వాహణాలు దిగుబడి పోతు న్నాయి. దీనివల్ల ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోతుంది బారీ గోతులు కారణంగా ఆటోలు ద్విచక్ర వాహనాలు దెబ్బతింటున్నాయి. ప్రదాన మార్గం ప్రమాదభరితంగా తయారు కావడంతో నిత్యం అవస్థలు తప్పడం లేదుని ప్రయాణీకులు వాపోతున్నారు. ఆదివారం ఓ గోతులు ఆటో దిగబడింది దీనివల్ల కొద్దిసైపు ఇరువైపులా వాహనాలుదారులు బారులు తీరాయి. తమకు ఈ కష్టాలు తప్పేది లేదని వాహనదారులు వాపోతున్నారు.

## రంగరాయపురంలో ఘనంగా పనసలమ్మ పండుగ



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని రంగరాయపురంలో గ్రామ దేవత పనలసమ్మ తల్లి పండుగను ఆదివారం గ్రామస్తులు సర్పంచ్ కరడ్ల రామలక్ష్మి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామంలోని అమ్మ వార్లకు పసుపుకుంకుమలు సమర్పించి మొక్కుల తీర్చుకున్నారు. పసలమ్మ పట్టు (పుట్ట) దగ్గరకు డప్పులు మేళతాళాలతో పూజారి సమేతంగా ఘటాల ఊరేగింపుతో తరలి వచ్చి తమ పశువులను తొలుకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమను తమ పశువులను కాపాడమని వేడుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో సంబరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరడ్ల ఈశ్వరరావు, ఎంపిటిసి కలవలపల్లి సత్యవతి, జగ్గన్న దొర, కరడ్ల రామ్మూర్తి, కరడ్ల సీతప్ప, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## బాధితులకు న్యాయం చేయండి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** అన్యాయం జరిగిందని తమ దగ్గరకు వచ్చిన బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులకు సూచించారు. చీపురుపల్లి నూతన డిఎస్పీగా బాద్యతలు చేపట్టిన రాఘవులు, అలాగే చీపురుపల్లి సబ్ రిజిస్టర్‌గా నతన బాధ్యతలు చేపిట్టన తవటినాయుడులు ఆదివారం కిమిడి కళావెంకట్రావు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజలు పూర్తిగా వ్యవసాయంపై ఆదార పడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు చిన్న చిన్న తగ్దాఆలు పడి పోలీస్టేషన్లు చుట్టూ తిరిగినప్పుడు వారికి నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్టపరంగా తగు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా భూములు అమ్మకాలు కొనుగోలు రిజిస్ట్రేషన్ సంలో లబ్దిదారులకు తగు న్యాయం జరిగే విధంగా సబ్ రిజిస్టర్ సేవలను అందజేయాలన్నారు.

## జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్



**విజయనగరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో త్వరలో స్పోర్ట్స్ స్కూల ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని శాప్ ఎండి గిరీశ పి.ఎస్ హామీ ఇచ్చారు. ఇక్కడ నుంచి తరలించిన స్పోర్ట్స్ స్కూల్‌ను జిల్లాలో గిరిగి ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. అలాగే ఖోఖో, కబడ్డీ అకాడమీను కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని డిఎస్డీఓను ఆయన ఆదేశించారు. రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఎండి గిరీశ ఆదివారం జిల్లాలో పర్యటించారు. విజ్జి స్టేడియంలో నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజుతో క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభానికి సిద్ధం చేయడానికి జిల్లా కలెక్టర్ డాక్టర బి.ఆర్.అంబేద్కర్ రూ. పది లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో ఈ స్టేడియంను అమ్మవారి పండుగ నాటికి ప్రారంభిచంఆలని, అక్టోబర్ 10 తేదీలోగా స్టేడియంను అప్పగించాలని శాప్ ఇంజనీర్లను ఎండి ఆదేశించారు. అలాగే స్టేడియంలోని బాక్సింగ్‌కు అవసరమైన పరికరాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు జడ్పీ అతిది గృహం వద్ద ఆయనను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాదవన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆర్డీవో దాట్ల కీర్తి కూడా ఉన్నారు. ఈ పర్యటనలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు, విశాఖ క్రీడాభివృద్ధి అధికారి జాన్ గాలియట్, సిపిడబ్యూల ఇంజనీర్ శ్రీనివాస్, శాప్ ఇంజనీర్లు, పలువురు కోచ్‌లు సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు మహిళా గర్జన



**విజయనగరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** సహనానికి మారుపేరుగా నిలిచే మహిళలపై జరుగుతున్న అన్యాయంపై పోరాడుదామని వాజీ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. 30వ తేదీ ఉదయం 9 గంటలకు కోట జంక్షన్ వద్ద మహిళ గర్జన పేరుతో ఒక ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతీ మహిళా సివంగిలా గర్జించాల్సిన సమయం అసన్నమైందన్నారు. ర్యాలీ కోట వద్ద ప్రారంభమై గంటస్తంభం, గురజాడ అప్పారావు స్వగృహం మీదుగా తిరగి కోట వద్దకు వచ్చిన తరువాత అక్కడ బహిరంగ సభ ఏరాపటు చేయనునానమని పేర్కొనానరు. ఈ సమావేశంలో మహిళా గర్జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

### - మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య విమర్శ



**గజపతినగరం, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని మాజీ ఎంఎలఎ బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. స్తానిక పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం విలేక ర్లతో మాట్లాడారు. ఈ నాలుగు నెలల కాలంలో ప్రభుత్వం అన్నింటా విఫలమయిందని, దానికి కప్పిపుచ్చుకునేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. నాలుగు నెలల్లో 50వేల కోట్ల రూపాయిలు అప్పుచేసి ప్రభుత్వం ఏం చేసందని ప్రశ్నించారు. సంక్షేమం, అభివృద్ధి జాడే లేదని అన్నారు. మరి అప్పు చేసిన డబ్బును ఎక్కడ ఖర్చుపెట్టారని ఆయన ప్రశ్నించారు. తమ హయాంలో అప్పు చేసిన డబ్బును ప్రజా సంక్షేమం కోసం ఖర్చుచేసినట్లు చెప్పారు. అనుభవజ్ఞుడైన చంద్రబాబునాయుడు సంపద సృష్టించడంలో పూర్తిగా వైఫలం చెందారని అన్నారు. మరో వైపు నియంత్రణలేని నిత్యావసర ధరలుతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలురాష్ట్రంలో ప్రభుత్వం అంటూ ఒకటి ఉందా? అనే సందేహం కలుగుతున్నదని అన్నారు. స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ పై ప్రతిపక్షంలో ఉన్నపుడు గగ్గోలు పెట్టిన కూటమి నేతలు అధికారంలోనికి రాగానే ఎందుకు ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట, ఉన్నపుడు మరో మాట చంద్రబాబుకే చెల్లిందని అన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. తమ హయాంలో తీసుకువచ్చిన సిబిఎస్‌సి చదువు లను పక్కన పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు,పిఎస్ఎన్ మూర్తి,కె.పైడిపునాయుడు, మండల సురేష్, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, గేదెల సురేష్, రేగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## కొండపేటలో ఉత్సవాల నిర్వహణ స్ఫూర్తిదాయకం

### - టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి



**నెల్లిమర్ల, సెప్టెంబరు 29 ప్రభాతావార్త :** నగర పంచాయితీ పరిధిలోని తూర్పు మహా రాజుపేట (కొండపేట)లో వినాయక చవితి ఉత్సవాలు గత 90 సంవత్సరాలుగా ప్రతిష్టా త్మకంగా నిర్వహించడం గొప్ప విషయమని, ఆదర్శమని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు.వినాయక ప్రతిమ నిమజ్జన ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన వనజాక్షి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు జాతీయ సమగ్రతకు దోహదపడతాయని అన్నారు. కొండపేటలో వినాయక ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేకత ఉందని అన్నారు. మత రహితంగా ఈ ఉత్స వాల్లో ఏటా అన్ని మతాల వారు పాల్గొనడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చని అన్నారు. ఉత్సవ నిర్వహణలో గ్రామస్తుల ఐక్యత, ఏకాభిప్రాయం మిగిలిన గ్రామాల వారిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. కొండపేట గ్రామస్తుల సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు గేదెల రాజారావు,లెంక అప్పలనాయుడు, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్లు మొయిద శ్రీనివాసరావు, పైల భారతి, జనసేన నాయకులు రవ్వా నాని, మజ్జి రాంబాబు,చంటి, ఉత్సవ నిర్వహణ కమిటి ప్రతినిధులు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావులతోపాటు టిడిపి జిల్లా మహిళా విభాగం కార్యదర్శి లెంక హైమావతి, విజయనగరానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ మంచు కుమారస్వామి, వివిధ పార్టీల ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జనసేన నేతలు



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎస్.కోట నియోజవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ ఆదివారం దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా అమ్మవారిని దర్శించుకున్నట్లు సమాచారం ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం







**శ్రీకాకుళం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆదివారం గజపతి జిల్లా పర్లాకిమిడి విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో యూనివర్శిటీ సిబ్బంది సమావేశం నిర్వహించగా తల్లిదండ్రులు వారి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిజిస్టార్ డాక్టర్ అనిత పాత్ర మాట్లాడుతూ స్కిల్ నైపుణ్యత కల్పించి పెద్దపెద్ద కంపెనీల్లో ఉద్యోగం కల్పిస్తున్నామని అన్నారు. ఇలా మరి ఎన్నెన్నో ఉద్యోగం, వ్యాపారం, శిక్షణ ఇస్తామని తెలిపారు. స్మార్ట్ వ్యవసాయం పశువైద్యం, ఫార్మశి, నర్సింగ్, ఇంజనీరింగ్‌తో పాటు కొన్ని విభాగాలకు చెందిన కోర్సులు మా యూనివర్శిటీలో ఉన్నాయని అన్నారు. విద్యార్థులు చక్కని కమ్యూనికేషన్ స్కిల్క్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అభివృద్ధి, పోటీ పరీక్షలకు తీర్చిదిద్దడం, క్రమశిక్షణతో పాటు ఇతరత్రా అంశాలల్లో తర్ఫీదులు ఇస్తామని రిజిస్టార్ మరియు జనరల్ మేనేజర్ అడిమిషన్ హైండి మాట్లాడుతూ ఈ యూనివర్శిటీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో 23 రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### - స్వచ్ఛత సాగర్‌ను నిర్వహించిన యువత




**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యత అని సంతబొమ్మాళి మండల తెలుగు యువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంతబొమ్మాళిలో నెహ్రూ యువ కేంద్రం వలంటీర్లుతో స్వచ్ఛతా సాగర్‌ని నిర్వహించారు. సంతబొమ్మాళిలో ప్రధాన రహదారి వంశధార కాలువ మధ్యలో ఉపాధి వేతనదారులు, యువత సహకారంతో శుభ్రం చేయించి స్వచ్ఛత సాగర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువత అధ్యక్షులు మాట్లాడుతూ మనం మన ఇంటిని శుభ్రపర్చుకునే బాధ్యత మన అందరిపైన ఉందని, స్వచ్ఛత భారత్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ కొయ్యాన మధు, రేవతిలతో పాటు గ్రామ యువకులు దాచెట్టి తిరుపతిరావు, పంగ షన్ముఖ్‌రావు, ముద్దాడ రాంబాబు, బాలక జోగారావు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీల్లో

## కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ







**కొత్తూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

మండలస్థాయి పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారని ఆదివారం కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. స్వర్ణాంధ్ర 2047 లో యువత పాత్ర అనే అంశంపై ప్రభుత్వం నిర్వ హించిన వక్తృత్వ మరియు వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరు విద్యార్థులు మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు ప్రకటనలో పేర్కొన్నారు. వక్తృత్వ పోటీల్లో మండలస్థాయి ప్రథమ బహుమతి కె.సౌమ్యశ్రీ (8వ తరగతి) సాధించగా, ద్వితీయ బహుమతి ఎ.గౌతమ్ 10వ తరగతి సాధించారు. వ్యాసరచన ద్వితీయ బహమతి డి.లిఖిత (10వ తరగతి) సాధించారు. మండల స్థాయిల్లో విజేతలుగా నిలిచిన సదరు ముగ్గురు విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం ఎ.గోవిందరావుతో సహా ఉపాధ్యాయ బృందం కూడా అభినందించారు.

## రోడ్డుపై గోతులు పూడ్చుతున్న గ్రామ యువకులు



**కంచిలి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన ఎన్‌హెచ్5 నుంచి కుంబరినౌగాం, అర్జు నాపురం మీదుగా వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డుపై ఏర్ప డిన గోతులను అర్జునాపురం గ్రామ యువకులు మోటార్ ఫీల్డ్ యూనియన్ సహకారంతో పూడ్చుతున్నారు.

## తూడికాడ కషాయంతో శతశాతం సుడిదోమ నివారణ



**కొత్తూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం మాకవరం గ్రామంలో ఏపీసి ఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు తన సొంత వ్యవసాయ క్షేత్రం ఓన్‌ఫీల్డ్ కాంప్యాక్ట్ బ్లాక్‌లో సుడిదోమను గమనించి నివారణ చర్యలకు గాను రైతులతో తూటికాడ కషాయం తయారు చేయించడం జరిగింది. తూటికాడ కషాయంతో సుడిదోమను శతశాతం నివారించవచ్చని యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవింద రావు రైతులకు సూచించారు. ఏ ఖర్చులు లేకుండా తూటికాడ ఆకులు ఆవు మూత్రం మంచినీళ్లతో కలిపి పిచికారి చేయడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు ఐసిఆర్‌పి ఆర్.ధనలక్ష్మి, వి.రమణమ్మలతో సహా పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా మందుగొండు సామాగ్రితో వ్యక్తి అరెస్టు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

మండలం కురుడు గ్రామానికి చెందిన పంచరెడ్డి రమణ నుంచి అక్రమంగా నిల్వ ఉంచిన మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకుని ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.సత్య నారాయణ తెలిపారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేయగా తన ఇంటిలో దాచి పెట్టిన సామాగ్రి లభించిందని దీని విలువ రూ.4వేలు ఉంటుందని ఆయన తెలిపారు. అయితే ఈ సామాగ్రి దీపావళికి తన సొంత వినియోగం కోసం తెచ్చుకున్నానని రమణ చెప్పారని అయితే అక్రమంగా విక్రయించేందుకే తెచ్చుకున్నారని సమాచారం అందిందని ఎస్సై తెలిపారు.

## బీఎంసీసీలో వాటాలు కొనుగోలు చేసిన కోరమాండల్ ఇంటర్నేషనల్

**గార, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త :**

కోరోమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ భారతదేశపు అగ్రి సొల్యూషన్స్ కంపెనీ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సెనెగల్‌లోని బావోబాబ్ మైనింగ్ అండ్ కెమికల్స్ కార్పొరేషన్ (బీఎంసీసీ)లో అదనపు ఈక్విటీ వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. కోరమండల్ బిఎంసిసిలో అదనంగా 8.82 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేస్తుంది, దాని మొత్తం వాటాను 53.8 శాతం కి తీసుకువెళుతుంది. రాక్ ఫాస్ఫేట్ అనేది ఫాస్పారిక్ యాసిడ్ తయారీకి కీలకమైన ముడి పదార్థం, ఇది ఫాస్ఫేటిక్ ఎరువుల ఉత్పత్తికి ఉపయోగించే ఇంటర్మీడియట్. బిఎంసిసి 2011లో స్థాపించబడింది, ఫాస్ఫేట్ ధాతువును ప్రాసెస్ చేయడానికి పునరుత్పాదక దోపిడీ అనుమతిని కలిగి ఉంది మరియు కోరమాండల్ సెప్టెంబర్ 2022లో 45 శాతం వాటాను కొనుగోలు చేసిందికంపెనీ మైనింగ్ కార్యకలాపాలను స్థిరీకరించింది మరియు ప్రస్తుతం రాక్ ఉత్పత్తిని ఆప్టిమైజ్ చేయడానికి స్థిర ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ప్రారంభించింది. పెట్టుబడిపై వ్యాఖ్యానిస్తూ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శంకరసుబ్రమణియన్ మాట్లాడుతూ "భారతదేశం తన రాక్ అవసరాలలో ఎక్కువ భాగం దిగుమతి చేసుకోవడంతో, ఫాస్ఫేట్ ఎరువుల ఉత్పత్తికి దీర్ఘకాలిక సరఫరా భద్రతను పొందేందుకు రాక్ ఫాస్ఫేట్ గనులలో పెట్టుబడి చాలా కీలకం. సెనెగల్ రాక్ ప్రస్తుతం కోరమాండల్ యొక్క విశాఖపట్నం యూనిట్‌లో ఇతర రాక్ వనరులతో మిళితం చేయబడుతోంది, తద్వారా మాకు కార్యాచరణ సౌలభ్యాన్ని అందిస్తుందని చెప్పారు.

భారత విమానయాన రంగ పురోగతిపై సమీక్షించడంతో పాటు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు సమావేశమయ్యారు.
ప్రభాతవార్త-శ్రీకాకుళం



## అలికాం-బత్తిలి ప్రధాన రహదారికి మరమ్మతులు

### - 'వార్త' కథనానికి స్పందించిన అధికారులు



**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

మండల కేంద్రం గుండా పోయే అలికాం-బత్తిలి ప్రధాన రమదారికి ఆదివారం మరమ్మతు పనులు ప్రారంభించారు. కూతవేటు దూరంలో గల హిందుస్థాన్ పెట్రోలియం బంకు సమీపంలో పూర్తిగా అధ్వాన్నంగా మారిన రహదారికి ఇటీవల వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు ఆదివారం మరమ్మతు పనులు ప్రారంభించారు. రహదారిపై వైట్‌మిక్స్‌తో గుంతలు పూడ్చి ప్రారంభించారు. రహదారిపై వైట్‌మిక్స్‌తో గుంతలు పూడ్చి రహదారికి మరమ్మతు పనులు చేపట్టడంతో అటు ప్రయాణీకులు ఇటు స్థానికులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత ప్రభుత్వ కాలం నుంచి ఈ రహదారి మరమ్మతుల పాలై పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడి ప్రయాణానికి అంతరాయంగా మారి వాహన చోదకులకు ఎన్నో ప్రమాదాలు జరిగినా ఎవరూ పట్టించుకునే నాథుడు లేక అవస్థల పాలయ్యారు. గత కొద్ది రోజులు నుంచి కురిసిన వర్షాల వల్ల పూర్తిగా అధ్వాన్నంగా మారిన రహదారికి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టడం స్థానికులకు అటు ప్రయాణీకులకు ఎంతో ఆనందదాయకంగా ఉందని, అలాగే చిరు వ్యాపారుల్లో క్రయ విక్రయాలు యధావిధిగా కొనసాగడానికి రహదారిపై ప్రయాణిం చుటకు ఎలాంటి ఆటంకంలు ఉండవని ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదింటికి వచ్చిన పెద్ద కష్టం

### - ఆర్థిక సాయం కోసం ఎదురు చూపు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

రెక్కాడితే గాని డొక్కాడని ఓ పేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. నాలుగు చక్రాల తోపుడు బండితో వ్యాపారం చేసు కుంటూ కుటుం బాన్ని నెట్టుకొస్తున్న ఓ సగటు మనిషికి రహ దారి ప్రమాదం రోడ్డున పడేసింది. వివరాల్లోకి వెళితే పర్లాఖి మిడికి చెందిన గంగధర్ అనే వృద్ధుడు తోపుడు బండిపై వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ కుటుంబంపై విధి పగ పట్టింది. ఆ కుటుంబానికి పెద్ద దిక్కైన గంగాధర్‌కు రోడ్డు ప్రమాదంలో ఆసుపత్రి పాలయ్యాడు. ప్రమాదంలో గంగాధర్‌కు పొట్టపై భాగంలో నాలుగు ఎముకలు విరిగి బలమైన గాయం కావడంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయులో చికిత్స పొందుతున్నారు. ఆపద కాలంలో ఆదుకుం టున్న ఆరోగ్యశ్రీ, ఎన్టీఆర్ వైద్య సేవ వంటి ప్రభుత్వ పథకం పరిమితి దాటిపోవడంతో వైద్యులు వైద్యం నిలిపివేసే పరిస్థితి చోటు చేసు కుంది. గంగాధర్‌ది అసలే పేదరికం. వారికి తోడు అమాయకులైన ఆడబిడ్డ, మగబిడ్డ ఉన్నారు. తన భర్త బతకాలన్న, అమాయకులైన పిల్లలకు రెండు పూటలా భోజనం పెట్టలేని దయనీయ స్థితిలో సాయం చేసే దాతల కోసం గంగాధర్ భార్య, కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. నిరుపేద కుటుంబం, భర్తను రక్షించుకునేందుకు డబ్బులు లేక బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యమవు తున్నారు. దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. దాతలు, యువకులు దయతలచి ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తేనే చికిత్సలు చేయించే పరిస్థితుల్లో ఉన్నామని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటు న్నారు. మానవతా దృక్పదంతో ఎవరికి చేతనైన సాయం చేసి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోగలరని ఆ కుటుంబం కోరుతుంది. ఆర్థిక సాయం చేయదలచిన వారు 918256 0333కు పంపాలని కోరుతున్నారు.

## తమ్మినేనిని సత్కరించిన మండల సర్పంచ్‌లు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

ఆమదాలవలస మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు అభినందనలు తెలియజేశారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులుగా నియమితులైన తమ్మినేని సీతారాంను తన నివాసం వద్ద ఆదివారం ఆమదాలవలసకు చెందిన నాయకులు, కార్యకర్తలు దుశ్శాలువతో సత్కరించి శుభాభివందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, గాజుల కొల్లివలస సర్పంచ్ ప్రతినిధి మొండేటి కూర్మారావు, జొన్నవలస సర్పంచ్ ప్రతినిధి గొంటి కృష్ణ, రొట్టవలస సర్పంచ్ ప్రతినిధి ఎం.రమణ, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్ర కొండను మింగేస్తున్నారు..!

### - చోద్యం చూస్తోన్న అధికారులు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

ఆమదాలవలస మండలంలోని కొండలు కరిగి పోతున్నాయి. అక్రమార్కుల దౌర్జన్యాలకు ధ్వంసం అవుతున్నాయి. అనుమతులు లేకపోయినా అధికార పార్టీ పేరు చెప్పుకుని కంకర, మట్టిని యధేచ్ఛగా దొరికిన కాడికి మట్టిని దోచుకు పోతున్నారు. ఇదేమిటి ఈ కొండను తవ్వుకుని ఎందుకు పోతున్నారనే అడిగే నాధుడే లేకుండా పోయారు. ఫలితంగా విలువైన ప్రకృతి సంపద దోపిడీకి గురవుతుంది. సైలాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183లో 230 ఎకరాలకు పైగా కొండ ఉంది. దీన్ని సంగమేశ్వరస్వామి కొండ అని పిలుస్తారు. సైలాడ, గాజుల కొల్లివలస, ఆర్‌ఆర్‌కాలనీ, చిట్టివలస ప్రాంతాల వరకు విస్తరించి ఉంది. కొండకు అవతల వైపు దివంగిపేట, కుమ్మరిపేట గ్రామాలున్నాయి. ఈ కొండకి ఒకపక్క ఎర్ర కొండ, మరోపక్క నల్లకొండగా పిలుస్తారు. ఇక్కడ తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవు. కాని కొంత మంది గుత్తేదారులు రకరకాల పనులకు మట్టిని తరలించుకుపోతున్నారు. గతంలో గాజుల కొల్లివలస జగనన్న కాలనీకి ఈ మట్టిని తరలించి సుమారు పది కిలోమీటర్ల దూరం నుంచి తెచ్చి ఫిల్లింగ్ చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసి సొమ్ములు స్వాహా చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే శ్రీకాకుళం రూరల్ మండలం పొన్నం గ్రామానికి చెందిన వ్యక్తులు ట్రాక్టర్లతో మట్టిని తరలించుకుపోతున్నారు. కొండకి కూతవేట దూరంలో సచివాలయం ఉన్నప్పటికీ వారికి అందవల్సిన మామూళ్లు అందడంతో నోరు మెదపడం లేదని విమర్శలు ఉన్నాయి. గుత్తే దారులు మాత్రం మేము ఎవరికి ఇవ్వవల్సింది వారికి ఇచ్చి మట్టిని తీసుకుని వెళ్తున్నామని బహిరంగంగా చెప్పుకుంటున్నారు. రానున్న రోజుల్లో ఇదే జరిగితే కొండ పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని పరిసర ప్రాంత ప్రజలు అంటున్నారు. కొందరు గుత్తేదారులు ఒక ట్రాక్టర్ 3వేలు రూపాయలు చొప్పున విక్రయించుకుంటునాన్రు. ఏమైనా ట్రాక్టర్ పట్టుబడితే అధికార పార్టీ నేతల పేర్లు చెప్పుకుని బహిరంగంగా కంకర, మట్టి, రాయిని తరలించుకుపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇక్కడ జరుగు తున్న మట్టి దందాలపై ఉక్కుపాదం మోపాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరతున్నారు.

## సెబీ వద్ద డిఆర్ హెచ్‌పిను దాఖలు చేసిన స్విగ్గీ

**ఎచెర్ల, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త :**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) వద్ద స్విగ్గి లిమిటెడ్ డిఆర్ హెచ్‌పిను దాఖలు చేసింది. పబ్లిక్ ఆఫర్‌లో రూ. వరకు తాజా ఇష్యూ యొక్క తాజా సంచిక ఉంటుంది. 3,750 కోట్లు, రూ.ముఖ విలువ కలిగిన 185, 286, 265 ఈక్విటీ షేర్ల వరకు అమ్మకానికి ఆఫర్ అందిస్తోంది. స్విగ్గి లిమిటెడ్ మెటీరియల్ సబ్సిడరీ, స్కూట్సీలో పెట్టుబడి కోసం, మెటీరియల్ సబ్సిడరీ, స్కూట్సీలో పెట్టుబడి, టెక్నాలజీ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడి, బ్రాండ్ అవగాహన ప్లాట్‌ఫారమ్ యొక్క దృశ్యమానతను మెరుగుపరచడానికి బ్రాండ్ మార్కెటింగ్ మరియు వ్యాపార ప్రమోషన్, గుర్తించబడని కొనుగోళ్లు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల ద్వారా అకర్బన వృద్ధికి నిధులు సమకూర్చడం వంటి వాటికి వినియోగించనుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, జె.పి. మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, జెఫరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, అవెండస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈదుపురం బాహుదా వంతెనపై ద్విచక్ర వాహనం ఢీకొని అదే గ్రామానికి చెందిన దేవ బెహరా (65) అనే స్వదేశీ మత్స్యకారుడు ఆదివారం జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. వేకువజామున చేపల వేటకు వెళ్తుండగా అటువైపు నుంచి వేగంగా బైక్ నడుపుతూ ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలైన వృద్ధుడిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బైక్‌పై ఉన్న ఇద్దరికి కూడా గాయాలు కాగా చికిత్స పొందుతున్నారు. కుమారుడు ఈశ్వర్ బెహరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాకుళం వార్త



## రేపటి నుంచి కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు

### - ఘనంగా జరిగే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు భారీ ఏర్పాట్లు

### - పల్లెల్లో పండగ వాతావరణం









**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**

భక్తుల పాలిట కల్పవల్లి, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ఉత్తరాంధ్రుల కోరి కొలిచే కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు అక్టోబర్ 1వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతర ఉత్సవాలు గురువారం నాటితో ముగియనున్నాయి. ప్రతి ఏటా ఈ ఉత్సవాలు మహాలయ అమావాస్య మరుచటి రోజు గురువారం నాడు అసలు సిసలైన పండుగ జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తారు. శ్రీమన్నారాయణుడు శ్రీకృష్ణావతారం ధరించే ముందు దేవకీ వసుదేవులకు అష్టమ గర్భమందు జన్మిన శ్రీకృష్ణ భగవానుని ప్రత్యామ్నాయంగా ఉంచిన యోగమాయే కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి లని ఇక్కడ ప్రజల నమ్మకం. కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి పేరు చెప్పగానే ఈ ప్రాంత ప్రజలే కాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మొక్కుబడులు తీర్చుకునేందుకు పెద్దసంఖ్యలో ఇక్కడకు వచ్చేస్తారు. చల్లని తల్లిగా, కోర్కెలు తీర్చే తల్లిగా భక్తుల పాలిట ఇలవేల్పుగా తమ శిరస్సులు వంచి పాదాభివందనాలు చేస్తారు. ఈ యేడాది ఈ ఉత్సవాలు రాష్ట్రస్థాయి ఉత్సవాలుగా ప్రభుత్వం ప్రకటించడంతో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు స్థానిక దేశం నేతలు తదితరుల పర్యవేక్షణలో గ్రామపెద్దలు సూచనలు, సహాయ సహకారాలతో ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ నిర్వహిస్తున్నారు.

**ఉత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు :** మూడు రోజుల పాటు నిర్వహించే కొత్తమ్మతల్లి ఉత్సవాలు రాష్ట్రస్థాయి ఉత్సవాలుగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఈ యేడాది భారీ ఏర్పాట్లు చేశారు. కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డులో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రెండు కిలోమీటర్లు పొడువునా కొత్తపేట వరకు విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. లైటింగ్‌తో కూడిన వెంకటేశ్వర ఆలయం, కొత్తమ్మతల్లి ఆలయం వంటి భారీ కటౌట్లు చూపర్లను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు. అలాగే దర్శనానికి విచ్చేసిన భక్తులకు దేవస్థానం వారు ఉచిత ప్రసాదాల పంపిణీకి ఏర్పాట్లు, దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు :** ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ప్రావీణ్యం పొందిన కబాడీ, సంగిడిరాళ్లు, ఈడ్పురాయి, ఉలవల బస్తాలు పోటీలు సోమ, మంగళ, బుధవారాల్లో జరుగుతాయి. అలాగే పగటి వేషాలు, కొయ్యి డాన్సులు, మూడు రాత్రులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక బస్సులు, వైద్యశిబిరాలు :** జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఈ మూడు రోజుల పాటు నడుపుతుంది. అలాగే వైద్యశాఖ వారు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.

**ఎగ్జిబిషన్ ఏర్పాటు :** ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెయింట్ వీల్, కొలంబో, బ్రేక్ డ్యాన్స్, టోరాటోరా, మోటార్ సైకిల్, కారు విన్యాసాలు వంటివి ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.

**పోలీస్ బందోబస్తు :** ఈ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న జాతర ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో సుమారు 450 మంది పోలీసులతో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఎవరైనా ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడినా 9440795835, 98942238633 నెంబర్లుకు ఫోన్ చేయాలని ఎస్సై సూచించారు.

## కుక్కల బాబోయ్ కుక్కలు..!

### - కుక్కల దాడిలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు




**వీరఘట్టం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలో కుక్కల గుంపు రోజురోజుకు పెరిగిపోయి పలువురుకి గాయాల పాలు చేస్తూ ప్రజలను తీవ్ర భయ బ్రాంతులకు గురి చేస్తున్నాయి. తాజాగా ఆది వారం ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్ నుంచి పెట్రోల్ బంక్ మధ్యలో జరిపిన కుక్కల దాడిలో కుంబిడి రమేష్ పెరుగు చంద్రమౌళిలు గాయాలపాలయ్యారు. సుమారు 30 కుక్కల గుంపు వరకు ఒకేదగ్గర ఉండడంతో అదే మార్గాన వెళ్తుండగా ఒక్కసారిగా వారిపై దాడి చేసి గాయాల పాలు చేశాయి. ఇదే విధంగా వీరఘట్టంలో ప్రతి వీధిలోనూ ప్రతి సందులోనూ కుక్కలు గుంపులు ఎక్కువ అవ్వడంతో ప్రజలు తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రావల్సిన పరిస్థితి దాపురించింది. ఇటీవల కాలంలో కుక్కల దాడిలో చాలా మందికి గాయాల పాలు కాగా మరికొందరు ప్రాణాలను కూడా విడిచిపెట్టే పరిస్థితి దాపురించిందంటే వీటి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే వీటిని నియంత్రించ వల్సిన పంచాయతీ పాలకవర్గం గాని, అధికారులు గాని ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగానే ఉంది మరి. ఇదే సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి ప్రజలు పలుమార్లు తీసుకు వెళ్లినప్పటికీ వారు కనీస చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కుక్కలు నివారణకు గట్టి చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వీరఘట్టం ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

### కుటుంబ సభ్యులు వివాదాల మధ్య పోలీసుల దర్యాప్తు



**పాతపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలం అంతరాభ గ్రామంలోని స్టూడెంట్స్ కాలనీ వీధిలో నివాసం ఉంటున్న కమ్మకట్ల రామయ్యకు ముగ్గురు కుమార్తెలు. పరపతి లక్ష్మి, ధర్మాన పద్మావతి, సుగ్గ పుష్పలతరెడ్డి సంతానం కలిగినట్లు ముగ్గురు కుమార్తెలకు వివాహాలు చేసినట్లు అతని భార్య చనిపోయినప్పటి నుంచి ముగ్గురు కుమార్తెలు తన యొక్క యోగక్షేమాలు చూసుకున్నట్లు గత కొంత కాలం నుంచి అతని మూడో కుమార్తె పుష్పలతరెడ్డి కుటుంబ సమేతంగా కన్నవారింటికి చేరి తండ్రికి సేవలు చేస్తున్నట్లు ఆమె తన తండ్రి ఆస్తి మొత్తం కాజేయాలని చూస్తున్నట్లు గ్రహించిన మిగిలిన ఇద్దరు కుమార్తెలు కేసులు వేసినట్లు ఇటీవల రామయ్యను ఆఖరి కుమార్తె తన అత్తవారి ఊరైన వంబరవెల్లి గ్రామానికి తీసుకు వెళ్లింది. 28వ తేదీన రామయ్యకు ఆరోగ్యం బాగోలేదని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా సాయంత్రం 3గంటలకు చనిపోయినట్లు పుష్పలత తన తండ్రి చనిపోయినట్లు మిగిలిన ఇద్దరు కుమార్తెలకు తెలియజేసినట్లు మృతదేహాన్ని పాతపట్నం తీసుకు రాగా విషయం బయట వారి ద్వారా తెలిసిన ఇద్దరు కుమార్తెలు తన తండ్రి ఎలా మరణించాడు తెలియదని అతని మరణం పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ధర్మాన పద్మావతి ఫిర్యాదు ఇవ్వగా ఆ మేరకు పాతపట్నం ఎస్సై టి.శ్రీనివాసరావు ఆదివారం పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

30 -9pg 9 cheli.qxd:30 -9pg 9 cheli.qxd 1/1/02 6:37 AM Page 1



# మెడ మెరిసేలా..



అతిగా స్క్రబ్ చేయడం వల్ల పల్చని మెడ చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంది.

ముఖం అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాల క్రీములు, ప్యాక్‌లు వాడతాం.కానీ మెడ భాగానికొచ్చేసరికి నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇరవైల్లో పెద్దగా తేడా తెలియకపోయినా.. వయసు పెరిగేకొద్దీ ఆ ప్రభావం మెడ మీద బాగా కనిపిస్తుంది. మెడ చుట్టూ నల్లటి వలయం, సన్నటి ముడతలు, చిన్న చిన్న పొక్కులతో క్రమంగా చర్మం కాంతి విహీనంగా తయారవుతుంది. ఇలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెడ సౌందర్యాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చు. అవేంటో తెలుసుకుందాం..

**ఇలా శుభ్రపరచుకోవాలి..** ముఖంపై ఉండే చర్మం కన్నా మెడ చర్మం చాలా పల్చగా, సున్నితంగా ఉంటుంది. అందుకని ఎక్కువ గాఢత కలిగిన సబ్బులను వాడకూడదు. వీలైనంత వరకు రసాయనాలు లేని సబ్బు/బాడీ వాష్‌లను వాడాలి. అంతేకాదు.. ముఖాన్ని శుభ్రం చేసుకునే ప్రతిసారీ మెడను కూడా శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**స్క్రబ్ వాడాలి ....** చెమట వల్ల మెడపై చాలా త్వరగా మురికి చేరుతుంది. అంటేకాదు నిత్యం మనం ధరించే చెయిన్ల వల్ల కూడా మెడ పైన మురికి పేరుకునే అవకాశం ఉంది. సబ్బుతో పైపై మురికి పోయినా, చర్మ రంధ్రాల్లో



పేరుకున్న మలినాలు పోవాలంటే స్క్రబ్బర్ తప్పని సరి. ఆ జరగకుండా ఉండాలంటే మనం వేసుకునే చెయిన్లను శుభ్రంగా ఉంచుకోవాలి. వారానికి నాలుగుసారునఉల స్క్రబ్బర్ వాడాలి.

◆ బాదం పలుకులని బరకగా పొడి చేసి, కొద్దిగా పాలుకలిపి పేస్ట్‌లా చేసి మెడకు పట్టించాలి. భుజాల నుంచి ముఖం వైపుగా ఐదు నిమిషాల పాటు స్క్రబ్ చేసి, చల్లటి నీటితో కడగేయాలి. ఐదు నిమిషాలకు మించి స్క్రబ్ చేయకూడదు. ఎందుకంటే


**నెక్ ప్యాక్ !..** ఫేస్ ప్యాక్ వాడుతున్న ప్రతిసారీ మెడకి కూడా ప్యాక్ వేసుకోవడం తప్పనిసరి. బాగా పండిన అరటి పండు లేదా గుమ్మడి పండు, బొప్పాయి గుజ్జుతో ప్యాక్ వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. వారానికోసారి ఫ్రూట్ ప్యాక్‌లను వాడటం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది.



◆ పాలమీగడలో పావు చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలిపి మెడకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే మెడ చుట్టూ పేరుకున్న నలుపు క్రమంగా తగ్గుతుంది.

**టోనింగ్...** ముఖంపై చర్మానికి టోనర్ వాడేప్పుడు మెడకు కూడా టోనర్ అప్లై చేయడం అలవాటు చేసుకోవాలి. కానీ మెడకి టోనర్ రాసుకునేప్పుడు నేరుగా చేతి వేళ్లతో కాకుండా దూదిని వాడాలి. ▫

# చెరువులను బతికించమంటూ పోరాటం



**బ్యాంకులో మేనేజర్ హోదా.. విదేశీ విశ్వవిద్యాయలం నుంచి పిహెచ్‌డి.. ఐఐఎం నుంచి పొలిటికల్ లీడర్‌షిప్‌లో పట్టా.. ఇన్ని చేసినావిడ ప్రముఖ సంస్థలో ఎంత పెద్ద హోదాలో ఉండాలి? కానీ లుబ్నా సార్వత్.. చెరువులను బతికించమంటూ పోరాడుతున్నారు. ఆమె ప్రయాణం అటువైపు ఎందుకు మళ్లిందో ఆవిడా మాటల్లో తెలుసుకుందాం.**

హుస్సేన్‌సాగర్.. దానిచుట్టూ 700 రకాల పక్షులు.. చూడటానికి ఎంత బాగుంటుందో ఊహించుకోండి. మరి ఇప్పుడు ఆ దృశ్యం కనిపిస్తోందా? హైదరాబాద్ పరిధిలో 3 వేలకుపైగా చెరువులుండాలి. రిజర్వాయర్లు అదనం. అయినా నీటికోసం ఎందుకు కష్టాలు పడుతున్నాం? ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ తరాల పరిస్థితేంటి? అందుకే నా పోరాటం. పుట్టిపెరిగిందంతా భాగ్యనగరంలోనే! బికాం పూర్తవ్వగానే బ్యాంకు ఉద్యోగం సాధించా. మేనేజీరియల్ హోదాకు చేరుకున్నా, నా దగ్గరికి చిరువ్యాపారులు, రైతులు లోన్లకోసం వచ్చేవారు. వాటికి వేసే వడ్డీ లెక్కలతో వారిపై భారం మోపుతున్నట్లే అనిపించేది. అది నచ్చకే రాజీనామా చేశా. కొన్నాళ్లు ఎంఎన్‌సిలో చేస్తూ ఎంబిఎ పూర్తిచేశా. ఎకానమీ గురించి లోతుగా తెలుసుకోవాలనిపించి ఇండోనేసియాలోని త్రిశక్తి యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్‌తో పిహెచ్‌డి చేశా. ఆ పరిశోధనలోనే ఎకానమీపై పర్యావరణ ప్రభావం ఉంటుందని తెలిసింది. కానీ పాలసీల్లో ప్రాధాన్యం ఇవ్వక.. పర్యావరణం, ఎకానమీ రెండూ దెబ్బతింటున్నాయని గ్రహించి దీనిపై లోతుగా పరిశోధన ప్రారంభించా.

**14 పిల్స్..** అప్పుడే చెరువులు క్రమంగా కనుమరుగవడం గ్రహించా. అప్పటికే వీటిపై చేస్తున్నవారితో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. ఐఐఎం బెంగళూరు నుంచి విమెన్ పొలిటికల్ లీడర్‌షిప్ కోర్సునీ చేశా. ఇంతలో ప్రభుత్వం హుస్సేన్ సాగర్ ప్రక్షాళన అంటూ నీళ్లన్నీ తోడి, మంచి నీటితో నింపుతానంది. కానీ మేం హైకోర్టు నుంచి స్టే తెప్పించి ఆపేశాం. వీళ్లు తోడేస్తారు. ఖాళీగా కనిపిస్తోంది కదాని ఆక్రమణదారులు కబ్జాచేస్తారు. అందరూ గుర్తించేసరికి హుస్సేన్‌సాగర్ కాస్తా మాయం అవుతుంది. అందుకే ఆపేయించాం. ఇలా కేవలం హైకోర్టులోనే చెరువులపై 14 పిల్స్ వేశా. మల్లకం, రామంతపూర్, కాప్రా.. ఇలా ఏ చెరువైనా 2017 వరకూ తాజా చేపలు దొరికేవి. కానీ నీటిలోకి కాలుష్యం చేరుతోందని అక్కడి అసోసియేషన్లకు లైసెన్స్ ఇవ్వడం ఆపేశారు. నిజానికి గతంలో నీటిని శుభ్రపరిచి చేపలు పట్టుకోనిచ్చేవారు లైసెన్స్ ఆపేయడంతో వారి ఉపాధి పోయింది. దేశంలో 90శాతం చిన్న, మధ్య తరహా వ్యాపారాలే. ఎవరిమీదా ఆధారపడకుండా స్వయం ఉపాధితో బతుకుతుంటారు. కాబట్టే, ఎంతపెద్ద ఆర్థికమాంద్యం వచ్చినా మనపై పెద్దగా ప్రభావం చూపలేదు. అలాంటిది కార్పొరేట్ వాళ్లకోసం ఈ వృత్తుల వాళ్లను వెళ్లగొట్టడం ఎంతవరకూ న్యాయం? ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థనీ ప్రభావితం చేస్తుంది. ఇప్పటికీ కొన్ని ప్రాంతాలవారికి తాగునీరే కరవు. ట్యాంకర్లతో పంపి, లీటర్ల చొప్పున కొలిచి ఇస్తుంటారు. వాటితో పరిశుభ్రంగా ఎలా బతకగలుగుతారు.

**వాటితో పనేముంది?** సాధారణంగా చెరువు నిండగానే నాలా ద్వారా మరో చెరువులోకినీరు చేరుతుంది. కానీ వాటిని ఆక్రమిస్తూ వెళ్తున్నారు. కాబట్టే.. కాస్త వర్షాలకే రోడ్లు నిండుతున్నాయి. ఇళ్లు మునుగుతున్నాయి. మనది కాని దానిమీద కన్నేయడం వల్లే కదా..ఇదంతా! నిజానికి చెరువులను కాపాడుకుంటే గోదావరి, కృష్ణా జలాల మీద పెద్దగా ఆధారపడాల్సి అవసరం ఉండదు. అందుకే చెరువులు ముఖ్యమంటూ తిరుగుతున్నా. రోజూ కనీసం 4-5 ఫిర్యాదులొస్తాయి. వాటి గురించి కనుక్కొని లేఖలు పెట్టడం, ఫిర్యాదు చేయడం చేస్తుంటా. ప్రభుత్వానికీ, సంబంధిత డిపార్ట్‌మెంట్లకీ చెరువుల్లో అక్రమ కట్టడాలు కనుమరుగైన, అవుతున్న తటాకాలపై ఎన్ని లేఖలు రాసుంటానో! ప్రస్తుతం హైడ్రాకీ, ముఖ్య మంత్రికీ రాస్తున్నా. వాటిని చూసి సన్నిహితులు.. ప్రభుత్వానికి ప్రేమలేఖలు రాస్తున్నావా అంటుంటారు. ఈ క్రమంలో బెదిరింపులూ వచ్చాయి. అయినా వెనక్కి తగ్గలేదు. హైకోర్టు, నేషనల్ ట్రిబ్యునల్, లోక్‌అదాలత్.. ఇలా అన్నిచోట్లా నేనే వాదించుకుంటున్నా కదా అని ఎల్ఎల్‌బి కూడా చేశా. ఎవరూ తాగునీటి కోసం ఇబ్బందిపడొద్దు. వరదల్లో చనిపోవద్దు.. ఇదే నా ఆశ. ▫

# పంచదారను పరిచయం చేసింది..



బూరెలు, బొబ్బట్లు, జిలేబి, జాంగ్రి, పాయసం, ఖీర్, రసమలై, గులాబ్ జామూన్..ఇలా మనదేశంలో ప్రసిద్ధమైన స్వీట్లు 200వరకు ఉన్నాయి. వాటిల్లో కొన్ని మాత్రమే బెల్లంతో చేసేవి కాగా, తక్కినవన్నీ పంచదారతో తయారయ్యేవే. హాని చేసే ఈ పంచదారను మనకు పరిచయం చేసింది పోర్చుగీసు వాళ్లు. అంతకుముందు మనవాళ్లు మిఠాయిలన్నిటినీ పండ్లగుజ్జు, తేనెతోనే చేసేవారు. ▫

# నిమ్స్‌లో చీరల నుంచి సూట్‌లకు..

కాలం మారుతోన్న కొద్దీ కట్టుబాట్లూ మారాలి. అప్పుడే సమాజంతోపాటు ముందుకువెళ్లగలం. ఈ స్ఫూర్తితోనే తాజాగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి కూడా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. 60ఏళ్ల నిమ్స్ చరిత్రలో తొలిసారి మహిళా నర్సుల యూనిఫామ్‌లో మార్పులు తీసుకొచ్చింది. ఒకప్పుడు నర్సులంటే తెల్లని చీర, ఫ్రాక్, తలపై టోపీ.. ఇలానే కనిపించేవారు. అయితే, కాలక్రమంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ డ్రెస్‌కోడ్ మారినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం కొనసాగుతోంది. అయితే, ఈ పద్ధతిలో మార్పు తెస్తూ.. ఇకపై నర్సులందరూ షర్ట్‌ప్యాంట్ సెట్( స్క్రబ్ సూట్లు), సల్వార్లను వేసుకోవచ్చని సూచించింది నిమ్స్. అంతేకాదు, అనాదిగా వస్తోన్న టోపీ ధరించే నియమాన్నీ సడలించింది. ఇందులో భాగంగా స్టాఫ్ నర్సులకు టర్కోయిస్ బ్లూ స్క్రబ్ సూట్ లేదా హాఫ్ స్లీవ్స్‌తో ఉన్న చుడీదార్, హెడ్ నర్స్‌లకైతే బర్గండీ స్క్రబ్ సూట్ లేదా త్రీఫోర్త్ స్లీవ్స్ ఉన్న చుడీదార్, నర్సింగ్ సూపరింటెండెంట్‌లకు పీచ్ కలర్ స్క్రబ్ సూట్ లేదా చుడీదార్‌లు వేసుకునే అవకాశం ఇచ్చింది. ఒకప్పటి డ్రెస్ కోడ్ పనిచేయడానికి సౌకర్యంగా లేదంటూ మహిళా నర్సులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వార్డుల్లో, ఎమర్జెన్సీ వింగ్స్‌లో పనిచేస్తున్నప్పుడు తరచూ ఈ తెల్లటి దుస్తులపై రసాయనాలు, మందుల్లాంటివి చిందడం, రక్తపు మరకలు అంటుతుండడం వల్ల శుభ్రం చేసుకోవడానికి కష్టమవుతోంది .ప్రతిసారీ కొత్తవి కొనాలంటే అదనపు భారం. పైగా నెలసరి సమయంలో ఈ తెల్లటి దుస్తులతో పనిచేయడం మరో సవాలు. ఈ సమస్యలనినంటినీ వాళ్లు ఇంటర్నల్ కమిటీకి వివరించడంతో వాళ్లే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌ను సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు, ప్రస్తుతం మిగతా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మహిళా నర్సులు కూడా ఈ డ్రెస్‌కోడ్‌ను తమకూ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏదిఏమైనా నిమ్స్ తీసుకున్న ఈ నూతన నిర్ణయం ప్రగతిశీల ఆలోచనా విధానాన్ని తెలియజేస్తోంది కదూ! ▫



# ఊసులు చెబుతున్న ఉల్లి కాడలు !











ఉల్లి కాడల్లో శనగపప్పు వేసి కూర చేస్తే సూపర్. అంతేనా.. సూప్, సలాడ్, పాన్‌కేక్, నూడుల్స్, ఫ్రిట్టర్స్, ఇలా ఏ వంటలో వేసినా అదుదర్స్! ఈ అందాల స్ప్రింగ్ ఆనియన్స్‌తో చేసిన సొగసరి చిత్రాలు చూడండి. ఊసులాడుతున్నట్టే ఉన్నాయి కదూ!













# ఉల్లి పాయ కదలదిక..



చాపింగ్ బోర్డు మీద చాకుతో ఉల్లిపాయలు, కూరగాయలు కొస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డవాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంట ఇబ్బందులేవీ లేకుండా చేస్తుందీ హోల్డర్. దీన్ని ఉల్లిపాయలకు గట్టిగా గుచ్చి పట్టుకోవడంతో ఎటూ కదలకుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరాలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా. ▫

# దేవుడికి దగ్గరైతే..

వ్యర్థ వాగ్వాదాలు ఎన్నో వినిపిస్తాయి. దేవుడికి దగ్గరైతే ఆ పరమాత్మ లీలలు స్పష్టంగా తెలుస్తాయి అని ఒక సందర్భంలో వివరించారు రామకృష్ణ పరమహంస. ఇలాంటిదే మరొక ఉపమానాన్ని ఆయన చెప్పారు. అన్నసమారాధనకు అతిథులు చాలామంది చేరినప్పుడు పెద్ద కోలాహలం చెలరేగుతుంది. తీరా వారు భోజనానికి కూర్చొని వడ్డన మొదలై ఒక్కో పదార్థం వస్తున్న కొద్దీ ఆ శబ్దం కనుమరుగు అవుతుంది. అలాగే భగవంతుడికీ మరింతగా దగ్గరయ్యే కొద్దీ ఆయనకు సంబంధించిన వాదవివాదాలన్నీ అంతరిస్తాయి. మనిషి సమాధి స్థితికి చేరి నిర్మలానందాన్ని అనుభవిస్తాడు అని వివరించారు పరమహంస. అలాగే తన

ఒక చోట పెద్ద సంత జరుగుతోంది. దానికి దూరంగా ఉన్నప్పుడు మనిషికి భారీ శబ్దం మాత్రమే వినిపిస్తుంది. అంతా గోలగోలగా ఉంటుంది. తీరా సంతలోకి వెళ్తే అంతకు ముందులాగా హోరు శబ్దం వినిపించదు. కేవలం అక్కడి బేరసారాలు మాత్రమే చెవిన పడతాయి. అలాగే భగవంతుడికి దూరంగా ఉన్న వారికి పాండిత్యం, ఐశ్వర్యం చూసి గర్వంతో మిడిసిపడే వారికి దివ్యజ్ఞానం లభించదని హెచ్చరించారు. ▫





ఆధ్యాత్మికం

# ఇంటికొచ్చినా ఆఫీసు గొడవేనా?

ఆయనకి ఆఫీసు కాల్ వచ్చింది.. పనులు నెమ్మదిగా చేస్తాం, పిల్లల్ని పక్కకి తీసుకెళతాం. తన పనికి ఆటంకం కలిగించొద్దని! మరి మన విషయానికొచ్చేసరికి.. ఇంట్లోనూ ఆఫీసు పని అంటూ చిరాకులు, పరాకులు, ఇలా అంటున్నారని కాకపోయినా రెంటికీ మధ్య హద్దు తప్పదు. లేంటే మనకే ఒత్తిడి. కాబట్ట.. వేళలు పక్కాకగా.. ఆఫీసు ఏద్దైనా పక్కా పనివేళలు ఉంటాయిగా! ఆ సమయంలోనే పని పూర్తవ్వాలి. రిమైండర్లే పెట్టుకుంటారో, టైమ్ టేబులే వేసుకుంటారో.. ఆ సమయం దాటాక బ్యాగు సర్దుకోవాల్సిందే అలాగని అర్జెంటు పనులున్నా వదిలేయమని కాదు. అత్యవసరాల్లో అయితే ఎవరైనా అర్థం చేసుకుంటారు. రోజూ ఇదే పరిస్థితి అయితేనే సమస్య. కాబట్టి, వివరంగా మెయిల్ పెట్టేయండి. అలాగే ఇంట్లో ఉన్నప్పుడు అత్య వసరమైతే తప్ప కాంటాక్ట్ అవ్వొద్దనీ చెబితే.. ఇల్లు ఆఫీసు సమన్వయం ఇబ్బంది అవదు.

నో చెప్పాలి... పని నేర్చుకోవాలి, గుర్తింపు తెచ్చుకోవాలి అనికొత్తల్లో చెప్పిన పనల్లా చేసేస్తాం. మరి తరవాత? ఏమనుకుంటారో అని కొనసాగిస్తాం.కొన్నిసార్లు మొహమాటమూ అడ్డొస్తుంది. పూర్తవక ఇంటిదాకా తెచ్చేస్తుంటాం. పని తప్పించుకోమని ఎవరూ చెప్పరు.కానీ భారమవుతోంటే మృదువుగానైనా కష్టమవుతుంది, చేయలను అని చెప్పేయండి. చెప్పక పోతే ఎలా?.. పనిపై ఎప్పుడు విరక్తి కలుగుతుందో తెలుసా? భారమైనా చేయాల్సి వచ్చినప్పుడే!



శారీరంగా ఆరోగ్యంగా ఉన్నా.. మానసికంగా కొన్నిసార్లు అలసిపోతుంటాం. ఆ సమయంలో విరామం కావాలని పిస్తుంది. కానీ మొహ మాటం కొద్దీ పూర్తి చేస్తూ వస్తుంటాం. అదేమో విరక్తికి కారణమవు తుంది. దీన్నే 'బర్నవుట్'గా చెబుతున్నారు. అంతవరకూ రావొద్దంటే పైవాళ్లకి విరామం కావాలని చెప్పండి, తీసుకోండి. సెలవులు దాచు కోవడం మనకి అలవాటు భవిష్యత్తులో అవసరమవు తుంది అన్న బెంగ. తీరా సెలవు సమయానికి వేరెవరికో అవసరం రావొచ్చు. దీంతో అసంతృప్తి. కాబట్టి, భవిష్యత్తు సంగతి తరవాత. అప్పటికి తీసుకోండి. ఒత్తిడి ఇంటిదాకా చేరదు. ▫

# నూనె మరకలు మాయమైపోతాయి !

తాలింపు వేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నా చుట్టూ నూనె చిందుతుంది. గారెలు,, బూరెల్లాంటి పిండివంటల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిందే లేదు. ఇలా తరచూ చిందే నూనె మీద దుమ్ము చేరితే ఒకపట్టాన వదలదు. శుభ్రం చేయాలంటే మహా కష్టం. ఈ సమస్యకి పరిష్కారంగా వచ్చిందే 'గ్రీజ్ స్ప్లాటర్ గార్డ్' లేదా 'స్టవ్ షీల్డ్' ఇది నాణ్యమైన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైనందున తుప్పు పట్టదు. మన్నిక ఎక్కువ. శుభ్రపరచడమూ తేలికే. ఇది అరలుగా ఉండి.. అవసరమైనట్లు అమర్చడానికి వీలుగా ఉంటుంది.





నాన్‌స్టిక్ కోటింగ్ వల్ల నూనె అతుక్కోదు కనుక తేలిగ్గా కడిగేయొచ్చు. గాలికి మంట ఆరిపోకుండానూ ఆపుతుందీ సాధనం.

# గ్రాండ్‌గా ఐఫా - 2024 అవార్డులు



## ఉత్తమ నటుడు నాని, ఉత్తమ చిత్రం దసరా, ఉత్తమ దర్శకుడు అనిల్ రావిపూడి


**నేచురల్ స్టార్** నాని ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అరుదైన ఘనతను సాధించారు. ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'దసర్గా'లో తన అద్భుతమైన నటనకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు (తెలుగు), సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) అందుకున్న నాని ఇప్పుడు ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డు(ఐఐఎఫ్ఎ) ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డుని అందుకున్నారు. ఐఫాలో దసరా సినిమాకిగానూ ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సుధాకర్ చెరుకూరి అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'దసర్గా అద్భుతమైన కథాంశం, పెర్ఫార్మెన్స్‌లతో ప్రశంసలు అందుకుంది. ధరణి పాత్రలో నాని ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌తో విమర్శలు, ప్రేక్షకులని ప్రశంసలని పొందారు. అవార్డ్ అందుకున్న సందర్భంగా నాని మాట్లాడుతూ.. 'దసరాకు లభించిన ప్రేమ, గౌరవం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ అవార్డులు మొత్తం నటీనటులు, టీం కృషి,అంకిత భావానికి నిదర్శనం. అందరికీ కృతజ్ఞతల్లు తెలిపారు.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'భగవంత్ కేసర్గి సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) 2023లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది. ఇప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎఐఎఫ్ఎలో భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నాడు. ఎంటర్‌టైన్మెంట్, యాక్షన్ సినిమాలు చేసే అనిల్ రావిపూడి 'భగవంత్ కేసర్గిలో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కాన్సెప్ట్‌తో బిగ్ హిట్ కొట్టారు. గొప్ప కథాంశంతో విమర్శకులు, ప్రేక్షకులు ప్రశంసలు అందుకొని ఇప్పుడు ఐఐఎఫ్ఎలో ఉత్తమ దర్శకుడు అవార్డ్‌ని అందుకున్నారు. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన భగవంత్ కేసరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లోని యూనిక్ ఎలిమెంట్స్‌తో సీరియస్ సబ్జెక్ట్‌ను బ్లెండ్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎబిలిటీ నిదర్శనంగా నిలిచింది. ప్రతిష్టాత్మక ఐఫా (ఐఐఎఫ్ఎ-2024) అవార్డుల ఉత్సవం అబుదాబి వేదికగా ఘనంగా జరిగింది. హీరో తేజ సజ్జా, రానా హోస్ట్ చేసిన ఈ వేడుక కన్నుల పండుగగా సాగింది. ఈ వేడుకలో తేజ సజ్జా ఎనర్జిటిక్ హోస్టింగ్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.

# 'జిగ్రా' మూవీని తెలుగులో విడుదల చేస్తున్న రానా దగ్గుబాటి..

సినిమాకు భాషతో, హద్దులతో సంబంధం లేదు. అందుకు ఉదాహరణగా నిలుస్తోంది 'జిగ్రా' మూవీ. ఆలియా భట్, వేదంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై బాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ అంచనాలు దక్షిణాదికి వ్యాపించనున్నాయి. మంచి సినిమాలకు తనవంతు ఆదరణను ఎప్పుడూ తెలియజేసే హీరో రానా దగ్గుబాటి. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా.. ధర్మ ప్రొడక్షన్స్ సి.ఇ.ఒ అపూర్వ మెహతా మాట్లాడుతూ 'ప్రతిష్టాత్మక చిత్రమైన బాహుబలి, ఘాజి ఎటాక్ వంటి సినిమాలతో ధర్మ ప్రొడక్షన్స్‌తో రానా దగ్గుబాటికి మంచి అనుబంధం ఏర్పడింది. ఇప్పుడు 'జిగ్రా' తెలుగులో విడుదల కోసం రానాతో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థతో చేతులు కలపటం గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులకు మంచి సినిమాలు అందించాలనే మా అంకితభావం మరోసారి దీంతో స్పష్టమవుతోంది. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండంగా విడుదల చేయడానికి సమాయత్తమవుతున్నాం. ఇండియన్ సినిమాలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకోవటానికి మరో ముందడుగుగా మేం భావిస్తున్నాం' అన్నారు.

రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'జిగ్రా' కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇది కనెక్ట్ అవుతుంది. ఇలాంటి వైవిధ్యమైన కథతో రూపొందిన ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించాలని భావించాం. అందుకనే ధర్మ ప్రొడక్షన్స్‌తో కలిసి నేను, ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నామని గర్వంగా తెలియ జేస్తున్నాం. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం భాష, సరిహద్దులతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందనటంలో సందేహం లేద్ను అన్నారు. ఆలియా భట్‌ను ఇప్పటి వరకు ఎన్నడూ చూడనటువంటి ఓ సరికొత్త యాక్షన్ ప్యాక్ట్ రోల్‌లో చూడబోతున్నాం అన్నారు. ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో విడుదలైన బాహుబలి ఫ్రాంచైజీ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ను సాధించిన సంగతి తెలిసిందే. అదే జోరుని ఘాజీ ఎటాక్‌తోనూ ఈ సంస్థ కొనసాగించింది. తాజాగా ఎన్టీఆర్, జాన్వీకపూర్ జంటగా నటించిన దేవర పార్ట్1ను కూడా హిందీలో విడుదల చేసిందీ సంస్థ. వయాకామ్ 18 స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, ఎటర్నల్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సమర్పణలో కరణ్‌జోహార్, అపూర్వమెహతా, ఆలియాభట్, షాహీన్ భట్, సోమెన్ మిశ్రా నిర్మాతలుగా రూపొందిన 'జిగ్రా' చిత్రం అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలవుతుంది.



## కర్ణాటక ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్‌లోకి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ



**పీపుల్స్ మీడియా** ఫ్యాక్టరీ అంటే కచ్చితత్వానికి, ఓ క్వాలిటీ ప్రొడక్ట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ తన విజన్‌తో నిర్మిస్తున్న చిత్రాలు, ముందుకు వెళ్తున్న తీరుతో టాలీవుడ్‌లో ఓ బ్రాండ్ ఏర్పడింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఓ స్థాయిలో ఉంటున్నాయి. భారీబడ్జెట్ చిత్రాలకు టీజీ విశ్వప్రసాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. ఓవర్సీస్‌లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఉన్న పట్టు గురించి అందరికీ తెలిసిందే.ఇప్పటి వరకు టాలీవుడ్‌లో సత్తా చాటిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇకపై శాండిల్ వుడ్ ఏలేందుకు సిద్ధమైంది. కన్నడ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి టీజీ విశ్వప్రసాద్ అడుగు పెట్టబోతున్నారు. కేఆర్‌జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్స్ మీడియాఫ్యాక్టరీ ఇకపై అక్కడ సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేయనుంది.

# 'స్వాగ్'లో మహారాణి రుక్మిణీదేవిగా రీతువర్మ



**అందం, ప్రతిభగల** అతితక్కువ మంది తెలుగు హీరోయిన్స్‌లో ఒకరు రీతువర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులు దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీతు వర్మ, పిలిం మేకర్స్‌లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్‌గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలో పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ 'స్వాగ్'తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది.

స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణి దేవి పాత్రలో రీతూ వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్‌లో రీతువర్మ క్యారెక్టర్ హైలెట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ. మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది.

## దేవరలో అందంతో ఆకట్టుకున్న లత విశ్వనాథ్




**మన తెలుగు అమ్మాయి** లత విశ్వనాథ్ దేవర సినిమాలో కనిపించినంతసేపు తన అపూర్వమైన నటన శైలితో, అందం అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది మంచి ఫాలోయింగ్ కూడా ఉంది. రెగ్యులర్‌గా అప్డేట్స్‌తో పాటు గ్లామర్ ఫొటో షూట్‌లు కూడా షేర్ చేస్తుంది.

## హీరోయిన్ హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు




**నిన్నా చానాళ్ళ** సినివారాతో వీరాలోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డి నేడు గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు - బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫొటో జౌనిక్ ఉవశీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేసారు, గ్లామన్ డైరెక్టర్ మన్‌దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌కి తిరిగి వచ్చిన తర్వాత గచ్చిబౌలిలోని డెక్కన్ సరై గ్రాండ్‌లో గ్రాండ్ సెలబ్రేషన్స్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ హేమలతా రెడ్డి మాట్లాడుతూ, నేను ఎప్పటి నుండో ఇండస్ట్రీలో ఉన్నాను. జెమిని టీవీలో ఒక యాంకర్ గా మొదలు పెట్టి సీరియల్స్ చేశాను. ఆ తరువాత ప్రొడక్షన్ మీద ఇంట్రెస్ట్‌తో ప్రొడ్యూసర్ కావాలి అనుకుని ఒక సినిమా తీశాను. ఆ తర్వాత కోవిడ్ టైంలో ఫ్యాషన్ సైడ్ ట్రై చేశాను. సెలెక్ట్ అయ్యి రౌండ్స్ అన్ని వర్చువల్స్ కంప్లీట్ చేశాను. ఫైనల్ సెలక్షన్స్‌కి మలేషియా వెళ్లాను. దక్షిణాది నుండి నేను మాత్రమే వెళ్లగలిగాను. చివరిగా గెలిచాను. మన మాతృభాష తెలుగులోనే నేను అక్కడ ప్రశ్నలకు ఏ సమాధానాలు ఇచ్చాను. అక్కడ నార్త్ అండ్ సౌత్ అనే పార్షియాలిటీ లేదు.అటు నటన, అలాగే ఇటు గ్లామర్ రెండు కష్టమైన పనులే.నేను ప్రొడ్యూసర్‌గా హీరోయిన్‌గా చేసిన సినిమా నిన్ను చూస్తూ ఆ సినిమాలో సుహాసిని, సుమన్, సయాజి షిండే లాంటి సీనియర్ నటులతో నటించాను. వాళ్ల దగ్గర నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా సుహాసిని ఎన్నో మంచి టిప్స్ ఇచ్చారు.అలాగే నా కుటుంబం నుండి మంచి సపోర్ట్, ముఖ్యంగా మా నాన్నా నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారని అన్నారు.గ్లామన్ డైరెక్టర్ మన్ దువా మట్లాడుతూ, గ్లామన్ మిస్ అండ్ మిస్సెస్ ఇండియా పోటీని నిర్వహించడం చాలా ఆనందంగా వుంది. హేమలతా రెడ్డి గెలిచారు అన్నారు.




# 30న 'గేమ్ చేంజర్' నుంచి 'రా మచ్చా మచ్చా'.. సాంగ్ రిలీజ్



**గ్లోబల్ స్టార్** రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్,ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా మూవీ నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా'.. సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు, తమిళంతో పాటు 'రా మచ్చా మచ్చా'.. అంటూ సాగే ఈ పాట హిందీలో 'ధమ్ తు దికాజా'.. సాగుతున్న ఈ పాటను ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బి ఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారని ప్రోమో చూస్తుంటే అర్థమవుతుంది. ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్ రామ్‌చరణ్ ఆకట్టుకుంటున్నారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈస్టెప్ నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్ అవుతుందనటంలో సందేహం లేదు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు రామ్‌చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు ఇందులో భాగమవటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు. ఏపీలో గుసాడి, కొమ్ము, కోయ, తప్పెట గూళ్లు వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిన గుమ్రా, రానప్ప, పైకా దరువ వంటి వాటితోపాటు కర్ణాటకకు చెందిన హాలారి, ఒక్కలిగ, గొరవర, కుణిత వంటి నృత్యరీతులను కూడా భాగం చేశారు. గ్రాండియర్ లుక్, డిఫరెంట్ సౌండింగ్‌తో పాటు పల్లవి వింటుంటేనే డాన్స్ వేయాలనేంత ఎనర్జిటిక్‌గా వుంది. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాట రూపుదిద్దుకుంది. తెలుగు, తమిళం, హిందీలో నకాష్ అజీజ్ పాడిన ఈ పాటను తెలుగులో అనంత్ శ్రీరామ్ రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ రాశారు. ప్రోమోతో ఇక పూర్తి పాట వినాలనే ఆతృత అందరిలోనూ మరింతగా పెరిగింది.

అంటూ అలరించనుంది. రామ్‌చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాట సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. కాగా శనివారం ప్రోమో విడుదలైంది. రా మచ్చా మచ్చారా.. అంటూ సెప్టెంబరు 30న పూర్తి విడుదల కానుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించ డానికిరెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడి సిల్వర్ స్క్రీన్ చూడాలనే ఉత్సాహం అందరి లోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గేమ్ ఛేంజర్ రెడీ అంటోంది. లార్జర్ దెన్ లైఫ్ చిత్రాలను అబ్బుర పరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తుండగా తిరుణావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'మా నాన్నసూపర్ హీరో' వేడుకలో సాంగ్ రిలీజ్

**నవదళపతి** సుధీర్ బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లో ఎమోషనల్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ 'మా నాన్న సాంగ్' చార్ట్ బస్టర్ హిట్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేసిన మేకర్స్ ఈ రోజు సెకెండ్ సింగిల్ వేడుకలో సాంగ్ రిలీజ్ చేశారు. జై క్రిష్ ఈ పాటని పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెలబ్రేషన్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. సేనాపతి భరద్వాజ్ పాత్రుడు రాసిన బ్యూటీఫుల్ మీనింగ్ ఫుల్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఐశ్వర్య దరూరి, బృందా, చైతు సత్సంగి, అఖిల్ చంద్ర తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు.

ఈ సాంగ్‌లో సుధీర్ బాబు కూల్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎలిగెన్స్ డ్యాన్స్ మూమెంట్స్ అదరగొట్టారు. సుధీర్‌బాబు, సాయిచంద్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. వేడుకలో ఇన్సంట్ చార్ట్ బస్టర్ సెలబ్రేషన్స్ సాంగ్‌గా నిలిచింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయిచంద్,రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్ కాగా, అనిల్‌కుమార్ ఎడిటర్ ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్‌రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఎమ్ విఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్ రెడ్డి కంకర ఈ చిత్రానికి కో రైటర్స్. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.



30-9pg10.qxd:30-9pg10.qxd 1/1/02 6:31 AM Page 1






## భారత్-బంగ్లా టెస్ట్ మూడో రోజు ఔట్

### బంతి పడకుండానే రద్దయిన మ్యాచ్

**ఢిల్లీ:** వర్షంతో పాటు, స్టేడియంలో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ వరుసగా రద్దవుతున్నాయి. తాజాగా మూడోరోజు ఆదివారం ఆటకూడా క్యాన్సిల్ అయింది. వెట్ ఔట్ ఫీల్డ్ కారణంగా ఒక్క బంతి కూడా పడలేదు. ఆదివారం ఉదయం నుండి వర్షం పడనప్పటికీ నిర్వహకులు కాన్పూర్ గ్రౌండ్‌ను సిద్ధం చేయలేకపోయారు. మ్యాచ్ పూర్తిగా రద్దు కావడం వరుసగా ఇది రెండో రోజు. ఈ మ్యాచ్ మరో రెండురోజుల ఆట మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా ఈ 2రోజుల ఆటకూడా సజావుగా సాగే అవకాశాలు కనిపించడం లేదు. కాగా తొలి రోజు ఆటలో కేవలం 35 ఓవర్లు మాత్రమే సాధ్యం కాగా, ఆ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. వర్షం కురువడంతో మ్యాచ్ ఆలస్యంగా మొదలైంది. బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. అయితే ఇక వర్షం జోరు కావడంతో తొలి రోజు ఆటను అర్థంతరంగా నిలిపేశారు. ఇక రెండో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. ఇప్పుడు మూడో రోజు కూడా వర్షం లేనప్పటికీ ఆడేందుకు గ్రౌండ్ అందుబాటులో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను కూడా రద్దు చేశారు.

## యోగిబో ఛాలెంజ్ కప్ టోర్నీలో.. గుల్‌వీర్‌కు స్వర్ణం




**ఢిల్లీ:** యోగిబో అథ్లెటిక్స్ ఛాలెంజ్ కప్ టోర్నీలో భారత్ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఈ ఛాలెంజ్ కప్ టోర్నమెంట్ భారత్ అథ్లెట్ గుల్‌వీర్ సింగ్ 5000 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం నెగ్గడంతో పాటు, కొత్త జాతీయ రికార్డును సైతం నెలకొల్పాడు. ఈరేసులో 26 ఏళ్ల గుల్‌వీర్ 5000 మీటర్ల దూరాన్ని 13 నిముషాల 11.82 సెకన్లలో పూర్తి చేశాడు. తద్వారా 13 నిముషాల 18.92 సెకన్లతో తన పేరిట ఉన్న జాతీయ రికార్డును గుల్‌వీర్ బద్దలు కొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో పోర్ట్‌లాండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో గుల్‌వీర్ ఈ సమయాన్ని నమోదు చేశాడు.

## బెంగళూరు ఫుట్‌బాల్ టీమ్ హ్యాట్రిక్



**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ నమోదు చేసింది. మోహన్ బగాన్ సపర్ జెయింట్ క్లబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగుళూరు ఫుట్‌బాట్ క్లబ్ 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. బెంగుళూరు తరపున ఎడ్గర్ మెండెజ్ 9వ నిముషంలో, సురేశ్ సింగ్ 20వ నిముషంలో, భారత్ మాజీ కెప్టెన్ సునీల్ ఛైత్రి 51వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఇండియన్ సూపర్ లీగ్ చరిత్రలోనే సునీల్ ఛైత్రికిది 64వ గోల్ కావడం విశేషం. దీంతో ఈ గోల్‌తో ఇండియన్ సూపర్ లీగ్‌లో అత్యదిక గోల్స్ చేసిన ప్లేయర్‌గా సునీల్ అవతరించాడు. 63 గోల్స్‌తో నైజీరియా (హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్)కు చెందిన బార్ట్ ఒగ్బెచె పేరిట ఉన్న రికార్డును సునీల్ అధిగమించాడు. ఇక మరో మ్యాచ్‌లో ఒడిశా ఫుట్‌బాల్ క్లబ్ 2-1తోఓ జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ కల్బ్ జట్టును ఓడించింది.

# ఆరుగురు ఆటగాళ్లు రిటైన్

### పర్స్ వాల్యూ రూ.120 కోట్లకు పెంపు

### ఆర్టీఎం కార్డు మళ్లీ అమలు

### ఐపిఎల్ మెగా వేలం నిబంధనలు ఖరారు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 టోర్నీ నిమిత్తం రెండు నెలల్లో జరగాల్సిన ఆటగాళ్ల వేలానికి సంబంధించిన నిబంధనలు ఖరారయ్యాయి. ఇందులో రిటైన్, పర్స్ వాల్యూ, ఆర్టీఎం కార్డు తదితర అంశాలల్లో ఫ్రాంచైజీలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఈ నిబంధనలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తాజగా జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై ప్రాంచైజీలు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతినిచ్చింది. ఇప్పటి వరకూ నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు (జట్టులో అట్టిపెట్టుకోవడం) అవకాశం ఉండగా, తాజాగా దాన్ని ఆరుగురుకు పెంచింది. అతేకాకుండా ప్రతీ ప్రాంచైజీ పర్స్ వాల్యూను 120 కోట్ల రూపాయలకు పెంచారు. గతంలో ఈపర్స్ విలువ90 కోట్ల రూపాయలుగా ఉండేది. దానికి అదనంగా మరో 30 కోట్ల రూపాయలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక అట్టిపెట్టుకున్న ఆరుగురు కోసం పర్స్ విలువ నుండి ఒక్కో ఫ్రాంచైజీ 75 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) ఆప్షన్ ఉంది. అలాగే ఆర్టీఎం కార్డును ఈ సీజను నుండి తిరిగి తెరవాలని మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త రూల్స్ ప్రకారం అంటిపెట్టుకునే ఆరుగురు ఆటగాళ్లలో ఒకరు కచ్చితంగా అన్ క్యాప్డ్ ప్లేయర్ ఉండాలి. అన్ క్యాప్డ్ ప్లేయర్లు ఇద్దరైనా ఫర్వాలేని నిబంధనల్లో పేర్కొంది. ఇత తమ జట్టులో అట్టిపెట్టుకున్న మొదటి ఆటగాడికి 18 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు చొప్పున ఫ్రాంచైజీ చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రెండు రిటెన్షలకు వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను వెచ్చించాలి. అదేవిధంగా నాలుగు, ఐదో ప్లేయర్‌ను రిటైన చేసుకోవడానికి వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను ఇవ్వాల్సి ఉంటుంది. దీతో ఫ్రాచంఐజీ ఐదుగురు ఆటగాళ్లపై 75 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అవుతుంది. అంటే ఆయా ఫ్రాంచైజీల పర్స్‌లో ఇంకా 45 కోట్ల రూపాయలు మిగిలి ఉంటాయి. ఆ మొత్తాన్ని మెగా వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఉపయోగించుకోవచ్చు. మరోపక్క ఇకపై ఐపీఎల్‌లో ఆడే క్రికెటర్లపై కాసుల వర్షం కురవనుంది. ఐపీఎల్-2025 నుండి క్రికెటర్లకు మ్యాచ్ ఫీజు కింద 7.50 లక్షల రూపాయలను అందిచేయాలని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్ణయించారు. గతంలో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజు 3 లక్షల రూపాయల నుండి 4 కోట్ల రూపాయల వరకూ ఉండేది. అలాగే గత ఏడాది తీసుకువచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన కూడా 2027 ఐపీఎల్ సీజను వరకూ కొనసాగనుంది.



### ఓపెన్ సూపర్ టోర్నీలో..

## గాయత్రి, త్రిసా జోడీకి కాంస్యం

**ఢిల్లీ:** మకావు ఓపెన్ సూపర్-300 టోర్నీలో భారతన యువ ద్వయం గాయత్రి గోపీచంద్, త్రిసాజాలీకి కాంస్య పతకం దక్కింది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లోగాయత్రి-త్రిసా జోడీ 17-21, 21-16, 10-21తో చైనీస్ తైపీ జంట హు పీ షాన్, హంగ్ ఎన్‌జు చేతిలో పోరాడి ఓడింది. మూడో సీడ్‌గా బరిలోకి దిగినగాయత్రి, త్రిసా చైనీస్ జోడీకి ధీటైన పోటీనివ్వడంలో విఫలయ్యారు. తొలి గేమ్‌లో ఒకింత ప్రతిఘటన కనబరిచినా వీరు రెండోగేమ్ గెలిచి పోటీలోకి వచ్చారు. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థి నుండి ఊహించని పరాజయం ఎదురైంది. వీరి నిష్క్రమణతో మకావు ఓపెన్‌లో భారత్ పోరాటం కాంస్య పతకంతో ముగిసింది.

# టెస్టు సిరీస్ లంక కైవసం

### న్యూజిలాండ్‌పై 2-0తో ఘన విజయం




**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో శ్రీలంకక ఘన విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో లంక క్లీన్ స్వీప్ చేసింది. 514 పరుగుల భారీ వెనకంజతో ఫాలో ఆన్ ఆడిన కివీస్ రెండో ఇన్నింగ్స్‌లో 360 పరుగులకు ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక అరంగేట్ర పేసర్ నిషాన్ పీరిస్ అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు పీరిస్ 6 వికెట్లతో సత్తా చాటాడు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కాన్వే 61 పరుగులు, టామ్ బ్లండెల్ 60 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 78 పరుగులు, మిచెల్ శాంట్నర్ 67 పరుగులతో హాఫ్ సెంచరీలు చేశారు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కాస్త పోరాట పటిమ చూపిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో మాత్రం దారుణంగా ప్రదర్శన కనపరచింది.. కేవలం 88 పరుగులకే ఆలౌట్ అయి ఘోర అప్రతిష్టను మూటగట్టుకుంది.

లంక బౌలర్లు ధాటికి న్యూజిలాండ్ బ్యాటర్లు విలవిల్లాడారు. న్యూజిలాండ్ బ్యాటర్లలో మిచెల్ శాంట్నర్ 51 బంతుల్లో 29 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సుతో టాప్ స్కోరర్ కాగా, రచిన రవీంద్ర 10 పరుగులు, డారిల్ మిషెల్ 13 పరుగులు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. టామ్ లాథమ్ 2 పరుగులు, డ్వేన్ కాన్వే 9 పరుగులు, కేన్ విలియమ్సన్ 77 పరుగులు, ఎజాజ్ పటేల్ 8 పరుగులు, టామ్ బ్లండెల్ ఒక పరుగు, గ్లెన్ ఫిలిప్స్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 6 వికెట్లు, నిషాన్ 3 వికెట్లు పడగొట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల భారీ స్కోర్ చేసింది. కమిందు మెండిస్ 182 పరుగులు, చండీమాల్ 116 పరుగులు, కుశాల్ మెండిస్ 106 పరుగులతో అద్భుతమైన సెంచరీలతో మెరిశారు. అనంతరం బ్లాక్ క్యాప్స్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 88 పరుగులకే ఆలౌట్ కావడంతో, శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 514 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఫాలో ఆన్ ఆడిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# అక్టోబరు 1 నుంచి మారనున్న రూల్స్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రతి నెలలో మాదిరిగానే వచ్చే నెలలో కూడా ఇన్వెస్ట్‌మెంట్స్, సేవింగ్స్ వంటి వాటికి సంబంధించిన చాలా నిబంధనలను మారతాయి. ఈ కథనంలో వచ్చే నెలలో ఏ రూల్స్ మారుతాయనే విషయం తెలుసుకుందాం. 2024 అక్టోబర్ 1 నుంచి స్మాల్ సేవింగ్




రూల్స్ మారనున్నాయి. ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) ఖాతాల వంటి పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు ఖాతాలు కొత్త సర్దుబాట్లకు లోబడి ఉంటాయి. రెగ్యులర్ కానీ నేషనల్ స్మాల్ సేవింగ్ (ఎన్ఎస్ఎస్) ఖాతాలపై కూడా కొంత ప్రభావం ఉంటుంది. కొన్ని అకౌంట్స్ క్రమబద్ధీకరించాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, 2024 అక్టోబర్ 1 నుంచి మీరు రూ.10వేలు ఖర్చు చేయడం ద్వారా రెండు కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందవచ్చు. మునుపటి కేలండర్ త్రైమాసికంలో చేసిన ఖర్చులు తర్వాత కేలండర్ త్రైమాసికానికి యాక్సెస్‌ను అన్‌లాక్ చేస్తాయి.

వచ్చే నెల ప్రారంభం నుంచే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డులో కొన్ని మార్పులు జరగనున్నాయి. స్మార్ట్ బై ప్లాట్‌ఫామ్‌లో, ఆపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే, అందులో వచ్చే రివార్డ్ పాయింట్స్ కేవలం ప్రొడక్ట్‌కు మాత్రమే వర్తిస్తాయి. ఇప్పుడు 1వ తేదీ నుంచి స్మార్ట్‌బై పోర్టల్ ప్రతి క్యాలెండర్ త్రైమాసికానికి 50వేల రివార్డ్ పాయింట్‌ల చొప్పున తనిష్క్ వోచర్‌ల కోసం రివార్డ్ పాయింట్‌ల రిడీమ్‌ను పరిమితం చేస్తుంది. ఈ మార్పులు ఇప్పినియా, ఇన్ఫినియా మెటల్ కార్డులకు మాత్రమే వర్తిస్తాయి. కేంద్ర బడ్జెట్ సమయంలో సెక్షన్ 194డిఎ-జీవిత బీమా పాలసీకి సంబంధించి చెల్లింపును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. ఇది అక్టోబర్ 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. సెక్షన్ 194జి లాటరీ టిక్కెట్ల విక్రయంపై కమీషన్ తదితరాలను కూడా 5 నుంచి 2 శాతానికి తగ్గించాలని పేర్కొన్నారు. ఇది కూడా 1వతేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది. కమిషన్ లేదా బ్రోకరేజీ చెల్లింపులు, హెచ్‌యుఎఫ్‌లు చేసే అద్దె చెల్లింపులు వంటి వాటికి అక్టోబర్ 1 నుంచి టిడిఎస్ రేట్లు తగ్గుతున్నట్లు తెలిసింది.

## ఈక్విటీల్లోకి రికార్డుస్థాయిలో ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:** భారత ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాల కంటే వేగంగా వృద్ధిచెందుతున్న తరుణంలో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ ఈక్విటీ మార్కెట్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. తాజాగా డిపాజిటరీల డేటా చూపించిన దాని ప్రకారం, విదేశీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 27 నాటికి భారతీయ ఈక్విటీల్లోకి రూ.57,359 కోట్లను ఇన్వెస్ట్ చేశారు. ఇది గత తొమ్మిది నెలలతో పోలిస్తే, రికార్డు స్థాయిగా నిలిచింది. రూ.66,135 కోట్ల పెట్టుబడులు పెట్టిన డిసెంబర్ 2023 తర్వాత ఇదే అత్యధిక నికర ఇన్‌ఫ్లో. ప్రస్తుత డేటాను చూసినట్లయితే, ఈక్విటీలలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు 2024లో రూ.లక్ష కోట్ల మార్కును అధిగమించాయి. ప్రపంచ వడ్డీ రేటు సడలింపు, బలమైన ఫండమెంటల్స్‌తో భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో రాబోయే రోజుల్లో ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు బలంగా ఉండే అవకాశం ఉంది. అయితే ముఖ్యంగా ద్రవ్యోల్బణం నిర్వహణ, లిక్విడిటీకి సంబంధించి ఆర్‌బిఐ నిర్ణయాలు ఈ ఊపును కొనసాగించడంలో కీలకం అవుతాయని స్మాల్‌కేస్ మేనేజర్, రీసెర్చ్ అనలిస్ట్ సంస్థ గోల్ఫ్ఐ వ్యవస్థాపకుడు అండ్ సిఇఒ రాబిన్ ఆర్య అన్నారు. సెప్టెంబర్ 18న అమెరికా ఫెడ్ 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీరేటును తగ్గించడంతో భారతీయ మార్కెట్లో లిక్విడిటీ పెరుగుతుంది.




సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు భారీ పెట్టుబడులు పెట్టడానికి ప్రధాన కారణం అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన వడ్డీరేట్లను తగ్గించడంతో తమ డబ్బులను భారత ఈక్విటీ మార్కెట్లోకి తరలించారు. మొత్తంగా

## వాణిజ్యం

## బ్లాక్ టికెట్ల వ్యవహారంపై బుక్‌మై షో వివరణ

**ముంబై, సెప్టెంబరు 29:** బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి బ్లాక్ టికెట్లు విక్రయించినట్లు ఆరోపణలు రావడంతో బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజానికి ముంబై పోలీసులు శనివారం సమన్లు జారీచేశారు. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనిపై తాజాగా బుక్‌మై షో స్పందించింది. అనధికారంగా టికెట్లు విక్రయించిన వారితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై బుక్‌మై షో అధికారిక ప్రతినిధి మాట్లాడుతూ, కోల్డ్ ప్లే కన్సర్ట్ కోసం సెప్టెంబర్ 22న బుక్‌మై షోలో టికెట్ విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆ రోజు ఏకంగా 1.2 మిలియన్ల మంది టిక్కెట్ బుకింగ్ కోసం లాగిన్ అయ్యారు. ప్రతి అభిమానికి టిక్కెట్లు అందాలనే ఉద్దేశంతో ఒక్కో వినియోగదారుడు 4 టిక్కెట్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు పరిమితి విధించాం అని ఆయన అన్నారు. అభిమానుల కోరిక మేరకు మూడో షోను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌ల్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టికెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అమిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌పై టికెట్ ధర వాస్తవానికి రూ.2,500 ఉందని, కానీ థర్డ్ పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. దీంతో ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ బుక్‌మై షో కంపెనీ సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపిన విషయం విదితమే.




## ట్రాఫిక్ జరిమానాలతో బీమా పాలసీల లింక్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఇటీవలికాలంలో మృతుల సంఖ్య బాగా పెరిగింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా భారతీయ రోడ్లు, వాహనాలను సురక్షితంగా మార్చాలని చెబు తున్నారు. ఈ నేపథ్యంలో వాహన బీమా ప్రీమియం లను ట్రాఫిక్ జరిమానాల సంఖ్యతో లింక్ చేయడం వల్ల ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే అలవాటు ఉన్న వారిని కట్టడి చేయవచ్చని చెబుతున్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2022లో 4.57 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దీనివల్ల 1.55 లక్షల మంది మరణించారు. ఉల్లంఘనల్లో, అతి వేగం ప్రమాదాలకు మొదటి కారణం కాగా, ట్రాఫిక్ సిగ్నల్ ఉల్లంఘనల తర్వాతి స్థానంలో ఉంది. మెరుగైన రోడ్లు, సురక్షితమైన వాహనాలు, ట్రాఫిక్ నిబంధనల నుంచి అవగాహన వంటి అంశాల్లో కచ్చితంగా వాహనదారులు అవగాహనతో ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చేయాలంటే కచ్చితంగా బీమా ప్రీమియంను లింక్‌చేయడమే మార్గమని కొంత మంది నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యవస్థను అమలు చేయడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి బీమ నియంత్రణ, ఐఆర్‌డిఎఐతో చర్చలను ప్రారంభించేందుకు జోక్యం చేసుకోవాలని సక్సేనా కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.



## 280% పెరిగిన క్విక్ కామర్స్ పరిశ్రమ

**ముంబై, సెప్టెంబర్ 29:** కూరగాయలు, కిరాణా సరుకులు మొదలగు నిత్యావసరాలను విక్రయించే క్విక్ కామర్స్ పరిశ్రమ ద్వారా అమ్మకాలు గత రెండేళ్లలో 280శాతం పెరిగినట్లు ఆర్థిక సేవల సంస్థ క్రిసియం నివేదిక వివరించింది. ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను 15 నిమిషాల్లో గుమ్మంలోకి చేరుస్తూ వేగంగా దూసుకుపోతున్న క్విక్ కామర్స్ పరిశ్రమ వాణిజ్య విలువ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో 500 మిలియన్ డాలర్లతో పోలిస్తే దాదాపు 280 శాతం పెరుగుదలను నమోదు చేసిందని నివేదిక పేర్కొంది. తక్కువ సమయంలోనే చిన్న ఆర్డర్‌లను వేగంగా డెలివరీ చేయడం, సంస్థలు ఉత్పత్తులపై ఆఫర్లు ప్రకటించడం వంటి కారణాల వల్ల క్విక్ కామర్స్ పరిశ్రమ సాంప్రదాయ ఇ-కామర్స్ పరిశ్రమ కంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది. నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో క్విక్ కామర్స్ పరిశ్రమ వార్షికంగా 73శాతం వృద్ధి చెందింది. అలాగే ఇ-కామర్స్ విభాగం వార్షికంగా 14శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2024లో క్విక్ కామర్స్ పరిశ్రమ విలువ 3.34 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 2029 నాటికి 9.95 బిలియన్లకు చేరుతుందని అంచనా. మార్కెట్లో ఉన్న పోటీ కారణంగా ఖర్చులను తగ్గించుకుని, వినియోగదారులకు మరింత తక్కువకు ఉత్పత్తులను అందించడానికి చాలా కంపెనీలు ప్రాముఖ్యతను ఇస్తున్నాయని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.